


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1



సంపుటి :14 | సంచిక : 51 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 19-02-2026 | పేజీలు :12 | వెల :03/-


## మంత్రి నారా లోకేశ్‌పై ఉండవల్లి అరుణ్ కుమార్ ప్రశంసలు

రాజమండ్రి, ఫిబ్రవరి 18



ఏపీ మంత్రి నారా లోకేశ్‌పై మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ ప్రశంసలు కురిపించారు. కర్నూలు కోవాబన్ వలీకి మంత్రి నారా లోకేశ్ అండగా నిలవడం అభినందనీయమని కొనియాడారు. బీజేపీ అలయన్స్‌లో ఉండి ముస్లింకి లోకేశ్ అండగా నిలవడంపై అభినందించాలని పేర్కొన్నారు. రాజమండ్రిలో ఇవాళ(బుధవారం) మీడియాతో ఉండవల్లి మాట్లాడారు. రాష్ట్ర విభజన తర్వాత ఏపీకి రావాల్సిన రూ.80 వేల కోట్ల కోసం సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని సూచించారు. రాష్ట్ర విభజన జరిగి 12 ఏళ్లు గడిచినా కూడా విభజన హామీలు ఇంకా అమలు కాలేదని పేర్కొన్నారు.తిరుపతి లడ్డూ అంశాన్ని రాజకీయం చేయొద్దు.. విభజన వల్ల ఏపీకి జరిగిన అన్యాయంపై పోరాడటానికి సుప్రీంకోర్టులో ఓ అడ్వొకేట్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని ఉండవల్లి అరుణ్ కుమార్ కోరారు. తిరుపతి లడ్డూ అంశాన్ని రాజకీయం చేయటం మంచిది కాదన్నారు. లడ్డూ కల్తీ చేసిన వారిపై సిట్ నివేదిక ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్

**-ఇదే మన విధానం**



**పెట్టుబడుల సాకారంపై నిరంతరం దృష్టి. ఇకపై ప్రతీ నెలా ప్రాజెక్టుల పురోగతిపై సమీక్ష. రూ.29,021 కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం. గూగుల్, ఆర్సెల్లార్ మిట్టల్, బీపీసీఎల్ మెగా ప్రాజెక్టులు. ఆలస్యం చేస్తే భూముల వెనక్కి స్వాధీనం విశాఖలో ఐకానిక్ 'భారత్ మండపం' పర్యాటక రంగాన్ని మూడు రీజియన్లుగా అభివృద్ధి. సెమీ కండక్టర్ ప్రాజెక్టులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు. నైపుణ్యం పోర్టల్‌తో ఉద్యోగాల రియల్ టైమ్ అప్డేట్. రాష్ట్రంలో 9 లక్షల కోట్ల పెట్టుబడులు 8.58 లక్షల ఉద్యోగాలు. 15వ ఎస్ఐపీబీ సమావేశంలో సీఎం చంద్రబాబు.స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానమే పారిశ్రామిక ప్రాజెక్టులకు సంబంధించిన అన్ని అంశాల్లోనూ ప్రాతిపదిక కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు స్పష్టం చేశారు. ప్రభుత్వం ఆమోదించిన ప్రాజెక్టులు త్వరితగతిన కార్యరూపం దాల్చాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రభుత్వంతో ఇప్పటి వరకు ఒప్పందాలు కుదుర్చుకున్న సంస్థల యాజమాన్యాలతో అధికారులు నిరంతరం సంప్రదింపులు జరిపి ప్రాజెక్టుల పనులు సకాలంలో పూర్తి చేసేలా చూడాలన్నారు.బుధవారం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 15వ రాష్ట్ర స్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం వివిధ పెట్టుబడుల ప్రతిపాదనలకు ఆమోదం తెలియచేసింది.**

## నేను భారత్‌కి తిరిగి రాలేను -విజయ్ మాల్యా



నేను భారత్‌కి తిరిగి రాలేనని పరారీలో ఉన్న వ్యాపారవేత్త విజరు మాల్యా ముంబయి హైకోర్టుకు తెలిపారు. యుకెలోని కోర్టులు జారీ చేసిన చట్టపరమైన ఆదేశాలు తనను ఇంగ్లాండ్‌ను వదిలి వెళ్లడానికి నిషేధించాయి అని తన తరపు న్యాయవాది ద్వారా బంబే హైకోర్టుకు మాల్యా తెలియజేశారు. తనపై ఉన్న అంతర్జాతీయ ప్రయాణ ఆంక్షల వల్లే తాను భారత్‌కి తిరిగి రాలేనని చెప్పారు. మాల్యా భౌతికంగా కోర్టు ముందు హాజరుకాకపోయినా తన మీద నమోదైన రెండు పిటిషన్లను విడివిడిగా విచారించాలని తన తరపు సీనియర్ న్యాయవాది అమిత్ దేశారు కోర్టును కోరారు. కాగా, బాంబే హైకోర్టు చీఫ్ జస్టిస్ చంద్రశేఖర్, జస్టిస్ గౌతమ్ అనఖాద్‌లతో కూడిన ధర్మాసనం.. గతవారం విజరుమాల్యా పిటిషన్‌పై విచారణకు నిరాకరించింది.

## ఇమ్రాన్ ఖాన్‌కు దిగ్గజ క్రికెటర్ల మద్దతు



జైలులో ఉన్న పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కి దిగ్గజ క్రికెటర్లు మద్దతు తెలిపారు. ఇమ్రాన్ ఖాన్‌కి మెరునగైన చికిత్స, వైద్య సంరక్షణ అందించాలని పాకిస్తాన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. హుందాతనం, జీవించే హక్కును కాలరాయవద్దని కోరారు. ఈ మేరకు మంగళవారం ఒక బహిరంగ లేఖను విడుదల చేశారు. టెస్టు క్రికెట్ ఆడే ఐదు దేశాల నుండి 14 మంది మాజీ కెప్టెన్లు ఈ లేఖపై సంతకం చేశారు. ప్రపంచ క్రీడా రంగానికి సముచిత గౌరవాన్ని తెచ్చిన ఇమ్రాన్ ఖాన్..జైలులో మెరుగైన చికిత్సకు అర్హుడిగా విశ్వసిస్తున్నాం' అని లేఖలో క్రికెటర్లు తెలిపారు. ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకుని ఇమ్రాన్‌కు చికిత్సనందించాలని పాక్ ప్రభుత్వాన్ని కోరారు.

## అమెరికా-ఇరాన్ అణు చర్చలు ప్రారంభం

**-జెనీవా ఒమానీ మ్యూజియంలో భేటీ**



జెనీవా : అమెరికా, ఇరాన్ మధ్య స్విట్జర్లాండ్ రాజధాని జెనీవాలో రెండో విడత అణు చర్చలు మంగళవారం ప్రారంభమయ్యాయి. నగరంలోని ఒమానీ మ్యూజియంలో ఈ చర్చలు జరుగుతున్నాయి. ఇరాన్ అణు కార్యక్రమంపై నెలకొన్న వివాదాన్ని పరిష్కరించే దిశగా చర్చలు సాగుతున్నాయి. ఇరాన్ ఒప్పందాన్ని కోరుకుంటోందని ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విలేకరులకు చెప్పారు. తమ అణు కార్యక్రమంపై అమెరికా వైఖరి వాస్తవాలకు దగ్గరగా ఉన్నదని ఇరాన్ విదేశాంగ శాఖ వ్యాఖ్యానించింది. ఒమన్ మధ్యవర్తిత్వంతో జరుగుతున్న ఈ చర్చలు తమ అణు కార్యక్రమం పైన, అమెరికా విధించిన ఆంక్షల ఎత్తివేత పైన దృష్టి సారిస్తాయని తెలిపింది. ఇరాన్ క్షిపణి అభివృద్ధి కార్యక్రమంపై కూడా చర్చించాల్సి ఉన్నదని అమెరికా గతంలో తెలిపింది.

## చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అరెస్ట్



మంచిర్యాల జిల్లా క్యాతన్‌పల్లి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా చోటు చేసుకున్న అల్లర్ల కేసులో మంచిర్యాల జిల్లా చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. బుధవారం మధ్యాహ్నం క్యాతనపల్లిలోని సుమన్ ఇంటికి చేరుకున్న పోలీసులను బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అడ్డుకున్నారు. చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అరెస్ట్. బాల్కసుమన్ అరెస్టును అడ్డుకుంటున్న కార్యకర్తలు. ఉద్రిక్తంగా మారిన ఆర్‌కేపీ బంద్ పిలుపు.మంచిర్యాల జిల్లా క్యాతన్‌పల్లి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా చోటు చేసుకున్న అల్లర్ల కేసులో మంచిర్యాల జిల్లా చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. అక్కడ కొంత సేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఆందోళనకారులను నిలువరిస్తూనే సుమన్ నివాసంలోకి వెళ్లిన పోలీసులు అయనను అరెస్ట్ చేసి వైద్య పరీక్షల నిమిత్తం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఆస్పత్రికి తరలించారు. వస్తున్న మంత్రి వివేక్, ఎంపీ వంశీ కాన్వాయ్‌పై బీఆర్ఎస్ నాయకులతో పాటు బాల్క సుమన్ దాడికి పాల్పడ్డారు.

## ట్రంప్ యంత్రాంగానికి ఎదురుదెబ్బ



వాషింగ్టన్ : ట్రంప్ యంత్రాంగానికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. పాలస్తీనా గ్రాడ్యుయేట్ విద్యార్థి మొహ్సెన్ మహదావిపై ట్రంప్ యంత్రాంగం విధించిన బహిష్కరణను ఇమ్మిగ్రేషన్ జడ్జి నిలిపివేశారు. గాజాపై ఇజ్రాయిల్ యుద్ధానికి వ్యతిరేకంగా మొహ్సెన్ కొలంబియా యూనివర్శిటీలో ఆందోళనలు చేపట్టిన సంగతి తెలిసిందే. జడ్జి నినాఫ్రోస్ మంగళవారం ఈ ఉత్తర్వులు జారీ చేశారు. న్యాయవాదులు సాక్ష్యంగా సమర్పించాలనుకున్న అధికారిక పత్రాన్ని నిర్ధారించడంలో విఫలమయ్యారని, విధానపరమైన తప్పు కారణంగా కేసును ముగించినట్లు పేర్కొన్నారు.

## సూపర్-8 షెడ్యూల్ ఇదే

**-21 నుంచి సూపర్-8 మ్యాచ్‌లు**



ఐసిసి టి20 ప్రపంచకప్ లీగ్ మ్యాచ్‌లు ముగిసేందుకు మరో రెండ్రోజులు సమయం ఉన్నా.. సూపర్-8కు చేరే జట్లేవో తేలిపోయాయి. గ్రూప్ దశలో మూడు మ్యాచ్‌లు ముగిసేసరికే దాదాపుగా అన్ని సూపర్-8 బెర్తులు ఖరారు కాగా.. బుధవారం జరిగిన లీగ్ మ్యాచ్‌లో పాకిస్తాన్ జట్టు నమీబియాను ఓడించి సూపర్-8కు చేరిన చివరి జట్టుగా నిలిచింది. 20 జట్లతో ప్రారంభమైన ఈ మెగా టోర్నమెంట్ దాదాపు 12జట్లు లీగ్ దశలోనే నిష్క్రమించగా.. సూపర్ 8 దశకు 8జట్లు చేరాయి. ఈ ఎనిమిది జట్లను గ్రూప్-1, గ్రూప్-2గా విభజించగా.. ప్రతి గ్రూప్‌లో టాప్-2లో నిలిచిన జట్లు సెమీఫైనల్స్‌లో తలపడతాయి. 21 నుంచి మార్చి 1 వరకు భారత్, శ్రీలంక వేదికలుగా ఈ కీలక మ్యాచ్‌లు జరగనున్నాయి. డిఫెండింగ్ ఛాంపియన్‌గా భారత్ ఈ దశలోకి అడుగుపెడుతుండగాడ వెస్టిండీస్, ఇంగ్లండ్, పాకిస్థాన్, శ్రీలంక జట్లకు కూడా టైటిల్ గెలిచిన అనుభవం ఉంది. దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్ జట్లు నిలకడగా రాణిస్తూ ఎప్పటిలాగే బలమైన పోటీదారులుగా ఉన్నాయి.

# నంద్యాల టౌన్ లో హెచ్ఎం జ్యూవెలర్స్ షాపులో వెండి పట్టీలు దొంగతనం చేసిన ఇద్దరు మహిళలు అరెస్ట్



**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**

నంద్యాల జిల్లా జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు, నంద్యాల ఎస్ డి పి ఓ ఎం.జావళి ఐపీఎస్ సూచనలతో నంద్యాల జిల్లా, నంద్యాల 1 టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి మరియు వారి సిబ్బంది కలిసి, బంగారు షాపులలో దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు ఆడవాళ్ళను అరెస్టు చేసి, వారి నుండి సుమారు 17 తులాల వెండి పట్టీలను స్వాధీనము చేసుకోడమయినది. కేసు వివరాలు నంద్యాల 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 12.02.2026 వ తేదీ మధ్యాహ్నం సుమారు 12.30 గంటల సమయంలో, బంగారు అంగళ్ళ వీధిలో ఉన్న హెచ్ ఎం జ్యూవెల్లర్స్ షాపులోకి ఇద్దరు ఆడవాళ్ళు వెండి పట్టీలు కొనుగోలు చేయడానికి వచ్చినట్లు నటించి, షాపులో సుమారు 17 తులాలు గల వెండి పట్టీలను దొంగిలించినారని, ఈ ఘటనపై బాధితుడు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేయడం జరిగింది. దర్యాప్తు సమయంలో లభించిన సి సి ఫుటేజ్ ఆధారంగా ఈ రోజు అనగా 18.02.2026 వ తేదీ ఉదయం 11.30 గంటలకు, నంద్యాల టౌన్, ఆర్టీసీ బస్ స్టాండ్ ఔట్ గేట్ సమీపములో 1.వేముల జ్యోతి, వయస్సు 36 సంవత్సరాలు, భర్త నరేష్, మరియు 2.వేముల నరసమ్మ, వయస్సు 35 సంవత్సరాలు, భర్త తిమ్మయ్య, ఇద్దరిదీ కులం;వేముల, ఆర్/ఒ బోయపల్లి గ్రామము, చింతలవారిపల్లె పోస్ట్, వాయిల్ పాడు మండలం, మదనపల్లి జిల్లా. అను వారిని అరెస్టు చేసి, వారి వద్ద నుండి దొంగిలించబడిన సుమారు 17 తులాలు గల వెండి పట్టీలను స్వాధీనం చేసుకోవడమైనది. స్వాధీనం చేసుకున్న వెండి వస్తువులు. 1.సుమారు 17 తులాలు గల రెండు జతల వెండి పట్టీలు.. వీరిపై గతంలో నెల్లూరు, మరియు తిరుపతి ప్రాంతాలలో కూడా కేసులు వున్నాయి. ఈ కేసు నమోదు అయిన వారం రోజుల్లో ఛేదించిన నంద్యాల 1 టౌన్ ఇన్స్పెక్టర్ జి. సుధాకర్ రెడ్డిని, వారి సిబ్బందిని నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలకు సూచన విలువైన వస్తువులను సురక్షితంగా ఉంచుకోవాలి. షాప్ లు బిజినెస్ ఎస్టాబ్లిష్మెంట్స్ లలో మంచి రిజల్యూషన్ గల సి సి కెమరాలు పెట్టుకోవాలి. వాణి మెయింటనెన్స్ కూడా చూసుకోవాలి అనుమానాస్పద వ్యక్తుల సమాచారాన్ని వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.

# రైతులు ప్రభుత్వ పథకాలు పొందాలంటేవిశిష్ట గుర్తింపు సంఖ్య తప్పనిసరి


**దొర్నిపాడు ఫిబ్రవరి 18 పల్లె వెలుగు న్యూస్**



మండలంలోని ప్రతి రైతు ప్రభుత్వ పథకాలు పొందాలంటే విశిష్ట గుర్తింపు సంఖ్యతప్పనిసరి అనిదొర్నిపాడు మండల వ్యవసాయ అధికారినిప్రమీల అన్నారు, బుధవారంవ్యవసాయ కార్యాలయం నందు ఆమెమాట్లాడుతూ దొర్నిపాడు మండలం లోని 4645 మంది రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్య రైతు సేవ కేంద్రాల ద్వారా పొందారని తెలిపారు.రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య ఉంటేనే జూఎ ఎఅయిఅ లబ్ధి పొందుటకు అర్హులు అవుతారని తెలిపారు.ఇంకను ఎవరైనా రైతు విశిష్ట సంఖ్యను పొందక పోతే తమ రైతు సేవ కేంద్రాల లోని అధికారులను సంప్రదించి ఈ నెల 25 వ తేదీ లోగా పొందగలరని సూచించారు.అలాగే పంట నమోదుకు ఈ నెల 20 వ తేదీ తో గడువు ముగుస్తున్నందున పంట నమోదు కూడా చేయించుకోవాలని తెలిపారు.అలాగే రైతులు ద్వారా డ్రోన్ సేవలు ఉపయోగించుకోగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థిని దాతృత్వం

**నంద్యాల బ్యూరో. ఫిబ్రవరి 18 (పల్లె వెలుగు ):**



మోడల్ ప్రైమరీ స్కూల్, నంద్యాల రాయమాల్పురం పాఠశాలకు పూర్వ విద్యార్థిని నంద్యాల జయమ్మ 5000/- విలువచేసే రెండు ఎస్ టైప్ చైర్స్ లను ప్రాధానోపాధ్యాయుడు లక్ష్మణ్ నాయిక్ కు అందజేశారు. మరియు విద్యాభిమానులు షేక్ తూర్పునాటి హుస్సేన్ భాష పాఠశాల అభివృద్ధి కోసం 1000/- విరాళం అందజేశారు..కార్యక్రమంలో నంద్యాల రమేష్,టైలర్ అజీమ్, లక్ష్మీదేవి, సిద్దమ్మ మరియు ఉపాధ్యాయులు ఓబయ్య, సత్యవతమ్మ, విద్యార్థులు హాజరైనారు.

# జర్నలిజం సమాజానికి ప్రతిబింబం: డాక్టర్ శంకర్ శర్మ

**-కర్నూలులో జర్నలిస్టులకు ప్రమాద బీమా అవగాహన సదస్సు**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

ప్రజాస్వామ్య మనుగడకు పత్రికా స్వేచ్ఛ ఊపిరి వంటిదని, సమాజంలోని స్థితిగతులను నిష్పక్షపాతంగా చూపే అద్దంలా మీడియా పని చేస్తోందని ప్రముఖ విద్యావేత్త, సామాజికవేత్త డాక్టర్ శంకర్ శర్మ కొనియాడారు. బుధవారం కర్నూలులోని సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయ ప్రాంగణంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన 'ప్రమాద బీమా అవగాహన సదస్సు'కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభం. ఈ సందర్భంగా డాక్టర్ శర్మ మాట్లాడుతూ.. "కార్యనిర్వాహక, శాసన, న్యాయ వ్యవస్థలతో సమానంగా 'ఫోర్త్ ఎస్టేట్'గా పిలవబడే పత్రికా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఉంది. ప్రపంచ దేశాల్లో ఎక్కడైతే పత్రికా స్వేచ్ఛ ఉంటుందో, అక్కడ నిజమైన ప్రజాస్వామ్యం



వర్ధిల్లుతుంది. వార్తా సేకరణలో జర్నలిస్టుల కృషి వెలకట్టలేనిది" అని పేర్కొన్నారు. మారుతున్న కాలం – జర్నలిజం ముందున్న సవాళ్లు ప్రస్తుత పరిస్థితుల్లో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సవాళ్లను ఆయన ఈ సందర్భంగా విశ్లేషించారు: సోషల్ మీడియా ముప్పు: సమాచారం వేగంగా అందుతున్నప్పటికీ, సోషల్ మీడియాలో వచ్చే కొన్ని అవాస్తవాలు వ్యక్తుల జీవితాలను ఒక్కరోజులోనే తలకిందులు చేస్తున్నాయని, దీనిపై నియంత్రణ అవసరమని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రాణాలకు తెగించి విధి నిర్వహణ: ఎండనక, వాననక, సరైన సమయానికి ఆహారం, నీరు కూడా లేకుండా జర్నలిస్టులు సమాజం కోసం శ్రమిస్తున్నారని, వారి భద్రతను విస్మరించలేమని అన్నారు. నిష్పక్షపాతమే పరమావధి: రాజకీయాల కారణంగా మీడియాలో విభజన పెరిగిందని, జర్నలిస్టులు తమ విచక్షణతో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని ఆయన హితవు పలికారు. బీమాతో జర్నలిస్టుల కుటుంబాలకు భరోసా. విధి నిర్వహణలో అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు జర్నలిస్టుల కుటుంబాలు వీధిన పడకుండా ఉండాలనే ఉద్దేశంతో ప్రమాద బీమా పథకాన్ని ప్రారంభించడం అభినందనీయమన్నారు. స్వయంగా ప్రీమియం చెల్లించి జర్నలిస్టులకు అండగా నిలవడం గొప్ప విషయమని వక్తలు కొనియాడారు. కర్నూలు జిల్లా జర్నలిస్టుల మధ్య ఉన్న ఐక్యతను, స్నేహపూర్వక వాతావరణాన్ని వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ యూనియన్ నాయకులు, వివిధ దినపత్రికల ప్రతినిధులు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు మరియు సమాచార శాఖ ఉన్నతాధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నెల రోజుల పాటు ఎముకలు,కీళ్ళ ఉచిత ఓ.పి. వైద్య సేవలు

**రంజాన్ మాసం పురస్కరించుకుని ఉచిత వైద్య సేవలు ప్రశంసనీయం. మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్. ప్రజలందరూ సద్వినియోగం చేసుకోండి: డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ మధుసూదన రెడ్డి.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకుని ఈనెల 18వ తేదీ నుండి వచ్చే నెల రంజాన్ పండుగ వరకు స్థానిక పద్మావతి నగర్ లో ఉన్న జి ఎస్ ఆర్ ఆసుపత్రిలో ప్రముఖ ఎముకలు కీళ్ల వైద్య నిపుణులు డాక్టర్ మహమ్మద్ రఫీ ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ప్రజలందరికీ ఉచిత ఓపి వైద్య సేవలు అందిస్తారు.ఈ ఉచిత వైద్య సేవల పోస్టర్స్ ను సోమవారం రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉచిత వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ మహమ్మద్



రఫీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐఎంఏ మాజీ అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ, తెలుగుదేశం పార్టీ జిల్లా వైద్య విభాగం అధ్యక్షులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి, ప్రముఖ మానసిక వ్యాధి నిపుణురాలు డాక్టర్ ఆరీఫా బాను పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకుని డాక్టర్ మహమ్మద్ రఫీ ఉచిత వైద్య సేవలు నెలరోజులపాటు అందించడం ప్రశంసనీయమన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవల్సిందిగా



కోరారు.నంద్యాల వైద్యులు సేవా దృక్పథంతో పలువురు వైద్య శిబిరాలు, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అభినందించారు. డాక్టర్ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఎముకలు, కీళ్ళ జబ్బులకు ఉచిత ఓపి చికిత్సలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఫరూక్ తో పాటు డాక్టర్ మహమ్మద్ రఫీ, డాక్టర్ అరిఫా బాను, డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ మధుసూదన రెడ్డి పాల్గొన్నారు.

# ముర్తుజావలి దర్గాలో ఎంపీ శబరి ప్రత్యేక ప్రార్థనలు

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 18:**

రికులాలు మతాల కంటే మానవత్వమే మిన్న అని,అందరినీ సమానంగా గౌరవించడమే నిజమైన ప్రజాస్వామ్యమని నంద్యాల పార్లమెంటు సభ్యురాలు లోక్ సభ టిడిపి ఫ్లోర్ లీడర్స్ డాక్టర్ బైరెడ్డి శబరి మరోసారి చాటి చెప్పారని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యురాలు శ్రీశైలం బిజెపి అసెంబ్లీ ఇన్చార్జి మోమిన్ షబానా అన్నారు. బుధవారం ఆత్మకూరు బిజెపి అసెంబ్లీ కార్యాలయంలో షబానా మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఎంపీ డాక్టర్ శబరి శ్రీశైలం పుణ్యక్షేత్రానికి నల్లమల్ల అరణ్యంలో కాలినడకని వెళు న్న సందర్భంగా బిజెపి నాయకులు కార్యకర్తలు ఎంపీ పాదయాత్రకు సంఘీభావం తెలపడం జరిగిందని అన్నారు. ఆత్మకూరు మండలంలో ప్రసిద్ధిగాంచిన బైర్లూటి ముర్తుజావలి దర్గాను ఎంపీ



శబరి ప్రతి ఏటా కాలినడకన అరణ్యం గుండా వెళ్తూ దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి అత్యంత భక్తిశ్రద్ధలతో చాదర్ సమర్పించడం జరిగిందని అన్నారు. శ్రీశైలం నియోజకవర్గం ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని షబానా ఆకాంక్షించారు. హిందువుల పండుగ అయిన శివరాత్రి వేళ శ్రీశైల మల్లికార్జునుడి దర్శనానికి వెళ్తూ మార్గమధ్యంలో ఉన్న దర్గాను సందర్శించడం శబరి విశాల హృదయానికి నిదర్శనమని అన్నారు. శబరి కేవలం ఒక వర్గానికి,ఒక కులానికో పరిమితమైన నాయకురాలు కాదని, హిందూ, ముస్లిం, క్రైస్తవు లందరిని తన కుటుంబ సభ్యులుగా భావించే గొప్ప సంస్కారం ఆమెదని రాజకీయాలకు అతీతంగా మతాల మధ్య దూరాన్ని తగ్గించి అందరిని ఏకం చేయడమే లక్ష్యంగా ఎంపీ శబరి సాగిస్తున్న ఈ పర్యటన నియోజకవర్గంలో ఐక్యతకు కొత్త అర్థాన్నిస్తుందని, ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ ప్రతి దైవ ప్రార్థనలోనూ ప్రజాక్షేమాన్ని కోరుకునే ఎంపీ శబరి మతసామ రస్యానికి నిలువుటద్దంలా నిలుస్తున్నారని అన్నారు. నల్లమల్ల అరణ్య వాసంలో శివనామ స్మరణ యాత్ర చేస్తూనే, మరోవైపు దర్గా ప్రాంతాల్లో నిర్వహించిన ఎంపీ శబరి తీరుపై స్థానిక ముస్లిం పెద్దలు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని షబానా పేర్కొన్నారు.

# అపోలో ఫార్మసిలను అధికారులు సీజ్ చేయాలి-సిపిఐ

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

అపోలో ఫార్మసీలో పురుగులున్న 'కంప్లాన్' అమ్ముతూ చిన్నపిల్లలప్రజల ఆరోగ్యాలతో చలగాటమాడుతున్న జిల్లావ్యాప్తంగా అపోలో ఫార్మసీ షాపులపై ఫుడ్ కమిషన్ చైర్మన్ దాడులు చేసి వాటిలో ఉన్న నాణ్యతలేని సరుకులను స్వాధీనం చేసుకొని షాపులను సీజ్ చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు డిమాండ్ చేశారు.నందికొట్కూరు పట్టణంలోని అపోలో ఫార్మసీలో నాణ్యత లేని, పురుగులు పట్టిన ఆహార పదార్థాలను విక్రయించి ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారని, పట్టణానికి చెందిన ఒక వినియోగదారుడు అపోలో ఫార్మసీలో కొనుగోలు చేసిన 'కంప్లాన్' పౌడర్ ప్యాకెట్లో పురుగులు ఉండటాన్ని గమనించి, సిబ్బందికి చూపించారని అయితే, సిబ్బంది తమ తప్పును సరిదిద్దుకోకుండా, "దీనిని ఇష్యూ చేయవద్దు, రీప్లేస్ చేస్తామని అంటూ అత్యంత నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడం దుర్మార్గమని అన్నారు. "అపోలో వంటి అంతర్జాతీయ సంస్థలు ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి వ్యాపారం చేయడం అమానుషమని చిన్న పిల్లలు తాగే పానీయాల్లో పురుగులు రావడం యాజమాన్య వైఫల్యానికి నిదర్శనమని దీనిపై ప్రశ్నించిన వినియోగదారునిపై నిర్లక్ష్యంగా వ్యవహరించడం సహించరాని చర్య అని మండిపడ్డారు. జిల్లా వ్యాప్తంగా ఆహార భద్రతా అధికారులు (ఎఫ్ ఎస్ ఓ) అపోలో ఫార్మసీ ల పై దాడులను నిర్వహించి నకిలీ సరుకులు ఉన్న, స్టాక్ మొత్తాన్ని తనిఖీ చేయాలని.అలాంటి ఉత్పత్తి దారుల పై,నిబంధనలు ఉల్లంఘించిన అపోలో ఫార్మసీ లైసెన్స్ను రద్దు చేసి



బాధ్యతారాహిత్యంగా మాట్లాడిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని,తక్షణమే అధికారులు స్పందించి సదరు సంస్థపై చర్యలు తీసుకోకపోతే, సిపిఐ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగాఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# మాతృ-శిశు మరణాల నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకోండి

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.
జిల్లాలో మాతృ మరియు శిశు మరణాలను గణనీయంగా తగ్గించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వైద్యాధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి మాతృ-శిశు మరణాల నివారణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల టంగుటూరు, డబ్ల్యు.కొతపల్లి, యుపిహెచ్‌సి జగజ్జనని నగర్, యుపిహెచ్‌సి అహోబిలం రోడ్ (ఆళ్లగడ్డ), ఎన్.జి.ఓ కాలనీ ప్రాథమిక మరియు పట్టణ ఆరోగ్య కేంద్రాలలో నమోదైన ఐదు శిశు మరణాలపై కలెక్టర్ సమగ్ర సమీక్ష నిర్వహించారు. ప్రతి కేసును విడివిడిగా పరిశీలించి, కారణాలను విశ్లేషించి, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టంగా సూచించారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, వైద్య ఆరోగ్య శాఖ, స్త్రీ–శిశు సంక్షేమ శాఖలు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేసి ప్రమాద గర్భిణీలను ముందుగానే గుర్తించి, అవసరమైన పరీక్షలు, పోషకాహారం, వైద్య సేవలను సమయానికి






అందించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. మాతృ-శిశు మరణాలు అత్యంత విషాదకరమైనవే కాకుండా వ్యవస్థలో ఉన్న లోపాలను స్పష్టంగా చూపిస్తున్నాయని, ఇకపై నిర్లక్ష్యం ఏ స్థాయిలోనూ సహించేది లేదన్నారు. ప్రతి గర్భిణీ, ప్రతి శిశువు భద్రత ప్రభుత్వానికి ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. గర్భిణీలను ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవం జరిగేలా సమగ్ర పర్యవేక్షణ చేయాలని సూచించారు. బాల్య వివాహాలు, టీనేజ్ గర్భధారణలు మాతృ-శిశు మరణాలకు ప్రధాన కారణాలని పేర్కొంటూ, వాటిని పూర్తిగా అరికట్టేందుకు గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ కార్యకర్తలు గర్భిణీలను తొలిదశలోనే నమోదు చేసి, హైరిస్క్ కేసులను గుర్తించి పైస్థాయికి నివేదించాలని కలెక్టర్ ఆదేశించారు. పుట్టిన ప్రతి శిశువు ఆరోగ్యంగా ఉండేలా క్షేత్రస్థాయి సిబ్బంది క్రమశిక్షణతో పనిచేయాలన్నారు. సేవలందించడంలో ఏ విధమైన నిర్లక్ష్యం జరిగితే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవు అని కలెక్టర్ స్పష్టం చేసారు. ఈ సమావేశంలో అడిషనల్ డీఎంహెచ్వో డా. శారదాబాయి, ఎంసిహెచ్ నోడల్ అధికారి డా. ప్రసన్నలక్ష్మి, ప్రోగ్రాం అధికారి డా. ఎస్.ఎస్. శ్రీజ, నంద్యాల సర్వజన ఆసుపత్రి గైనకాలజీ విభాగం డా. పి. పద్మజ, శిశువిభాగం డా. రవీంద్రనాథ్ రెడ్డి, ఐసీడీఎస్ పీడీ లీలావతి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పార్నపల్లెలో ఎంపీడీవో



బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 18:
బండి ఆత్మకూరు మండలం పరిధిలో ఉన్న పార్నపల్లె గ్రామాన్ని ఎంపీడీవో గాయత్రి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బందికి సంబంధించిన అటెండెన్స్ను పరిశీలించారు. యూనిఫైడ్ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని, పెండింగ్ సర్వేలన్నీ కూడా పూర్తిచేయాలని సూచించారు. గ్రామంలో జరుగుతున్న ప్రత్యేక ఆధార్ క్యాంపును కూడా ఎంపీడీవో పరిశీలించారు. అనంతరం లింగాపురం బండి ఆత్మకూరు గ్రామాలను సందర్శించి యూనిఫైడ్ సర్వే నిర్వహిస్తున్న తీరును ఆమె పరిశీలించారు. ఎంపీడీవో వెంట డిప్యూటీ ఎంపీడీవో చంద్రమౌళి కూడా ఉన్నారు.

# శాంతిరాం ఇంజనీరింగ్ కాలేజ్‌లో ఏఐ హ్యూమనాయిడ్ రోబోట్ డిజైన్ శిక్షణ




నంద్యాల బ్యూరో. ఫిబ్రవరి 18 (పల్లె వెలుగు ):
నంద్యాలలోని శాంతిరాం ఇంజనీరింగ్ కాలేజ్లో సిడిసి మరియు ఈసిఈ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ఏఐ హ్యూమనాయిడ్ రోబోట్ డిజైన్" అనే రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ఫిబ్రవరి 18 నుంచి 19, 2026 వరకు నిర్వహించడుచున్నది. ఈ కార్యక్రమానికి రోబోటిక్స్ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ శిక్షకులు కే. సందీప్ ముఖ్య వనరుల వ్యక్తిగా పాల్గొని,



హ్యూమనాయిడ్ రోబోట్ రూపకల్పన, ఏఐ వినియోగం మరియు రోబోటిక్స్ అవసరంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. భవిష్యత్ సాంకేతిక అభివృద్ధిలో రోబోటిక్స్ కీలక పాత్రను పోషిస్తుందని ఆయన వివరించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం.వి. సుబ్రహ్మణ్యం హాజరై, విద్యార్థులు రోబోటిక్స్ రంగంలో నైపుణ్యాలను పెంపొందించుకుని ఆవిష్కరణల దిశగా ముందుకు సాగాలని ప్రోత్సహించారు. కార్యక్రమంలో విభాగాధిపతి డా. వై. మల్లికార్జున రావు, డీన్ డా. జె. డేవిడ్ సుకీర్తి కుమార్, కార్యక్రమ సమన్వయకర్త కె. వినోద్ కుమార్, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా విద్యార్థులు ఏఐ మరియు రోబోటిక్స్ రంగాల్లో ప్రాయోగిక అవగాహనను పొందారని నిర్వాహకులు తెలిపారు.

# నంద్యాల శ్రీ కాళికాంబ చంద్రశేఖర దేవస్థానం నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారం







పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.
ముఖ్యఅతిథిగా హాజరైన టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్. నంద్యాల పట్టణంలోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రమైన శ్రీ కాళికాంబ చంద్రశేఖర దేవస్థానం నూతన పాలకమండలి ప్రమాణ స్వీకార కార్యక్రమం బుధవారం అత్యంత వైభవంగా జరిగింది. రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ఆదేశాల మేరకు, దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ హరిశ్చంద్రా రెడ్డి ఆధ్వర్యంలో ఈ ప్రక్రియ నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం చేసిన కమిటీ సభ్యులు: శ్రీ కాళికాంబ చంద్రశేఖర దేవస్థానం చైర్మన్ గా బింగుమళ్ల సుబ్బలక్ష్మయ్య. సభ్యులు: వసుంధర దేవి, లక్ష్మణ్ సింగ్, రాజ్ పురోహిత్ బాబు సింగ్, పురోహితులు సుబ్రమణ్య శాస్త్రి, లక్ష్మీ బాయి, వరలక్ష్మి, విజయభాస్కర్, భారతి, సుబ్రమణ్యం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమమంతటినీ దేవస్థానం ఈఓ లక్ష్మీనారాయణ స్వయంగా పర్యవేక్షించారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం చైర్మన్ సుబ్బలక్ష్మయ్య మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఈ అవకాశం కల్పించిన మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ కి, యువ నాయకులు ఫయాజ్ మరియు ఫిరోజ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రెండేళ్ల పదవీ కాలంలో దాతల సహకారంతో ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని, చిరస్థాయిగా నిలిచిపోయేలా అభివృద్ధి పనులు చేపట్టి మంత్రి ఫరూక్ కి మంచి పేరు తీసుకువస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ నంద్యాల పట్టణంలోని శ్రీ కాళికాంబ చంద్రశేఖర దేవస్థానం అభివృద్ధికి నూతన పాలకమండలి అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర మంత్రివర్యులు ఫరూక్ మార్గదర్శకత్వంలో, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ సౌకర్యాలను మెరుగుపరచాలని సూచించారు. రాజకీయాలకు అతీతంగా, సేవా దృక్పథంతో ఆలయ ప్రతిష్టను పెంచేలా పాలకమండలి సభ్యులు సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. దేవస్థాన అభివృద్ధి పనులకు తమ కుటుంబం మరియు ప్రభుత్వం తరపున పూర్తి సహకారం ఉంటుందని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చైర్మన్ బింగుమళ్ల సుబ్బలక్ష్మయ్య కి, సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కండె శ్యాంసుందర్ లాల్, ప్రథమనంది దేవస్థానం చైర్మన్ చలంబాబు, నంద్యాల జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి మరియు ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు బింగుమళ్ల శ్యామ్ సుందర్ గుప్త, డైరెక్టర్ ఉప్పరి సురేష్, ప్రింట్ మీడియా అధ్యక్షుడు మధు, జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి కాల్వ విజయ శేఖర్, అశోక్, వినయ్, నెరవాటి రవి, మాజీ కౌన్సిలర్ శివశంకర్ యాదవ్, మండి మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు పాలూరు కృష్ణాంజనేయులు , ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వాక వరప్రసాద్, కండె ఆనంద్, ఆర్ వి సుబ్బయ్య, దేవస్థానం మాజీ అధ్యక్షుడు అరవేటి వాసు, విజయ్, 4వ వార్డు ఇంచార్జి మజీద్ మరియు పెద్ద సంఖ్యలో బంధుమిత్రులు, సన్నిహితులు హాజరయ్యారు.

# హోరాహోరీగా ఎడ్ల బల ప్రదర్శన పోటీలు



మహానంది, పల్లె వెలుగు
మహానంది పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రాష్ట్రస్థాయి ఒంగోలు జాతి ఎడ్లబల ప్రదర్శన పోటీలు కొనసాగుతున్నాయి. బుధవారం రైతు కమిటీ సభ్యులు ఆరుపల్ల విభాగానికి పోటీలు నిర్వహించగా.. 23 ఎడ్ల జతలు పాల్గొన్నాయి. ఈ ఎడ్ల బల ప్రదర్శన పోటీలను తిలకించేందకు వేలాది మంది రైతులు, నాయకులు, ప్రజలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కోర్టు ఆర్గనైజర్ కె. శివనాగిరెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కంచర్ల శివయ్య, మండల క్లస్టర్ ఇంచార్జి నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి, గోపవరం సొసైటీ చైర్మన్ గంగవరపు ఉమామహేశ్వర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు ఉల్లి మధు, భాష్యం రాముడు గౌడ్,హరి ప్రసాద్ రెడ్డి, తెదేపా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మస్థైర్యంతో ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలి



టెన్త్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ

ఎస్సై దిలీప్ కుమార్

హోళగుంద పల్లె వెలుగు ఫిబ్రవరి 18
పదో తరగతి చదువుతున్న 315 మంది విద్యార్థులకు బుధవారం హోళగుంద ఎస్సై దిలీప్ కుమార్ పరీక్ష అట్టలు, పెన్నులు, పెన్సిలు పంపిణీ చేశారు. స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ లో నిర్వహించిన పదవ తరగతి విద్యార్థుల సరస్వతి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సై దిలీప్ కుమార్ హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థుల జీవితానికి మూలస్తంభం లాంటిదని పట్టుదల క్రమశిక్షణ అలవర్చుకొని శ్రద్ధగా చదువుకొని పదవ తరగతిలో మంచి ఉన్నత స్థాయిలో ఉత్తీర్ణత సాధించి తమ తల్లిదండ్రులకు, పాఠశాలకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ఒత్తిడి



లేకుండా పరీక్షలు రాయాలని, మంచి మార్కులతో విజయాలను అందుకోవాలని అన్నారు. విద్యతోనే బంగారు భవిష్యత్తు సాధ్యమవుతుందని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కబీర్, ఉపాధ్యాయులు, ఏఎస్సై నాగరాజు, పోలీస్ సిబ్బంది షేక్షవలి, సంజీవ రాజు తదితరులు పాల్గొన్నారు.

# బిసిల సంక్షేమానికి పెద్దపీట

## -కూటమి బడ్జెట్‌పై హర్షం

**కర్నూలు ప్రెస్ క్లబ్‌లో బెస్త సాధికార కమిటీ జిల్లా అధ్యక్షులు పిజి. వెంకటేష్ వెల్లడి**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

రాష్ట్ర బడ్జెట్‌లో వెనుకబడిన తరగతులకు (బిసిలకు) ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సముచిత స్థానం కల్పించిందని తెలుగుదేశం పార్టీ బెస్త సాధికార కమిటీ జిల్లా అధ్యక్షులు పిజి. వెంకటేష్ కొనియాడారు. బుధవారం కర్నూలు ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ బడ్జెట్ అన్ని వర్గాల ప్రజల మెప్పు పొందేలా ఉందన్న ఆయన, బిసిల సంక్షేమం కోసం ఏకంగా రూ. 51,021 కోట్లు కేటాయించడం చారిత్రాత్మకమని పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని గురుకులాలు, హాస్టళ్లలో విద్యా ప్రమాణాల మెరుగుదల కోసం రూ. 300 కోట్లు, మౌలిక సదుపాయాల కోసం రూ. 1,128 కోట్లు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.(బడ్జెట్ ముఖ్యాంశాలు మరియు కేటాయింపులు: వెంకటేష్ గారు బడ్జెట్లోని కీలక కేటాయింపులను ఈ సందర్భంగా ప్రస్తావించారు: విద్యారంగం: విద్యా వ్యాప్తికి ప్రాధాన్యతనిస్తూ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో పాఠశాలల అభివృద్ధికి రూ. 32,308 కోట్లు. గ్రామీణ అభివృద్ధి: పంచాయతీరాజ్ శాఖ ద్వారా రోడ్లు, మౌలిక వసతుల కల్పనకు రూ. 22,942 కోట్లు. విద్యుత్ రంగం: నిరంతర విద్యుత్ సరఫరా కోసం రూ. 13,934 కోట్లు. మహిళా సంక్షేమం: స్త్రీ, శిశు సంక్షేమ శాఖకు రూ. 4,582 కోట్లు. పరిశ్రమలు: ఆర్థికాభివృద్ధిని పరుగులు పెట్టించేలా పరిశ్రమల రంగానికి రూ. 3,162 కోట్లు. బిసిల ఆత్మగౌరవాన్ని కాపాడుతూ, వారి ఆర్థిక ఎదుగుదలకు బాటలు వేసిన ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్లకు ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కూటమి ప్రభుత్వ పాలనలో అన్ని సామాజిక వర్గాలకు న్యాయం జరుగుతుందన్న నమ్మకం కలిగిందని వెంకటేష్ ధీమా వ్యక్తం చేశారు.

# పారా బ్యాడ్మింటన్ జిల్లా జట్టు ఎంపిక పోటీలు




పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

ఆంధ్రప్రదేశ్ పారా(దివ్యాంగ) స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరగనున్న రాష్ట్రస్థాయి పారా బ్యాడ్మింటన్ పోటీలలో పాల్గొనే నంద్యాల జిల్లా దివ్యాంగుల బ్యాడ్మింటన్ జట్టు ఎంపిక పోటీలు ఆదివారం నంద్యాలలో నిర్వహించబడతాయి. రాష్ట్రస్థాయి పోటీలలో విజేతలుగా నిలిచిన వారు హైదరాబాదులో జరగనున్న ఏడవ జాతీయ పారా బ్యాడ్మింటన్ పోటీలలో పాల్గొనే అవకాశం ఉంటుంది. నంద్యాల జిల్లా జట్టు ఎంపిక పోటీలలో పాల్గొనడానికి ఆసక్తి ఉన్నవారు శనివారం సాయంత్రం లోపు తమ పేర్లను నంద్యాల బాలాజీ కాంప్లెక్స్ లో ఉన్న నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో నమోదు చేసుకోవలసి ఉంటుంది. ఇతర వివరాలకు జిల్లా పారా స్పోర్ట్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎంపీ వి రమణయ్య ఫోన్ నెంబర్ 9849346206 ద్వారా తెలుసుకోవచ్చు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవల్సిందిగా నంద్యాల జిల్లా పారా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ రవి కృష్ణ, ఎం.పీ.వి.రమణయ్య, ఉపాధ్యక్షులు బాబా ఫక్రుద్దీన్, కార్యవర్గ సభ్యులు వెంకటరావు దివ్యాంగ క్రీడాకారులను కోరారు.

# పంటల రక్షణకు స్ప్రింక్లర్లు ఏర్పాటు

రైతు వినూత్న ఆలోచన. నూతన జా తీయ రహదారి (365బిబి) విస్తరణ పనుల్లో భాగంగా రహదారి గుండా దుమ్ము బీభత్సంగా వెలువడుతుంది.బర్రింకలపాడు గ్రామానికి చెందిన రైతు నాగేశ్వరరావు తన పంటలను కాపాడుకునేందుకు మోటార్ నుంచి ఒక పైపులైన్ ఏర్పాటు చేసి దానికి స్ప్రింక్లర్లు ఏర్పాటు చేసుకున్నాడు. స్ప్రింక్లర్ల ప్రభావంతో రహదారికి ఇరువైపుల దుమ్ము రేగకుండా ఉండటంతో ఆ కొంతదూరం వాహనదారులు దుమ్ము బారిన పడకుండా వెళ్తూ పంటల మీద అతను చూపించే శ్రద్ధను మెచ్చుకుంటున్నారు.

# ఘనంగా శ్రీ దేవమ్మ దేవి గంగి పూజ






**గ్రామ ప్రజలను ప్రకృతి విపత్తులు కరువు కాటకాల నుండి రక్షిస్తూ**
**అంటువ్యాదుల నుండి కాపాడుతూ.. పాడి పంటలను వృద్ధి చేస్తూ**
**భూత ప్రేతాలను పారద్రోలుతూ.. గ్రామలో వెలిసి దేవే దేవమ్మ దేవి**

హోళగుంద పల్లె వెలుగు ఫిబ్రవరి 18

పూదించి పూజించే గ్రామదేవతలు గ్రామాలకు ఒక కాపలా ! వీరు గ్రామాలను గ్రామ ప్రజలను ప్రకృతి విపత్తులు కరువు కాటకాల నుండి రక్షిస్తూ.. అంటువ్యాదుల నుండి కాపాడుతూ.. పాడి పంటలను వృద్ధి చేస్తూ, భూత ప్రేతాలను పారద్రోలుతూ.. గ్రామ పొలిమేర్లలో వెలుస్తారు అనేది ఒక నమ్మకం. మండల పరిధిలోని గజ్జహల్లి గ్రామంలో గ్రామదేవత శ్రీ దేవమ్మ దేవి నూతన ఆలయం విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా బుధవారం శ్రీ గురు గణపతి పూజ, దేవి నంది, పుణ్యవచనం, వాస్తు, సుదర్శన, నవగ్రహ, హోమ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గణపతి పరమేశ్వర అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి మహా మంగళహారతి ఇచ్చి చలవ బిందె ఊరేగింపుగా డోలులతో, కళాశాలతో దేవాలయానికి చేర్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.గురువారం శ్రీ గణపతి పూజ, దుగ్గ హోమం, శ్రీ దేవమ్మ దేవి విగ్రహ ఊరేగింపు, పసుపు, కుంకుమ ఉడినింపు కార్యక్రమం, మరియు జలధివాస, క్షీరాధివాస, ధ్యానాదివాస, సయ్యదివాస శ్రీ సయ్యదివాస, శ్రీదేవి దీపోత్సవం, హోమాలు. శుక్రవారం మధ్యాహ్నం 12-10 గంటలకు వృషభలగ్న విగ్రహానికి పంచామృతాభిషేకం నిర్వహించి శ్రీ దేవమ్మ దేవి విగ్రహాన్ని ప్రతిష్టించి మహా మంగళహారతి ఇవ్వనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమాలతో పాటు ఆలయ దర్శనానికి విచ్చేసిన భక్తులకు మూడు రోజులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# శ్రీ ఆంజనేయస్వామి ధ్వజస్తంభ పునః ప్రతిష్ఠలో మొదటి పూజ






హోళగుంద పల్లె వెలుగు ఫిబ్రవరి 18

ముగిసిన ధ్వజారోహణ, గోపూజ, గంగాపూజ, గణపతి పూజ, కలశ స్థాపన, పుణ్యహావాచన బ్రాహ్మణ పూజ, శుక్రవారం ధ్వజస్తంభ ప్రతిష్ఠావన. ఆలయ నిర్మాణ దాత హనుమంతు రెడ్డి మండల పరిధిలోని గజ్జహల్లి గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం ధ్వజస్తంభ పునః ప్రతిష్ఠ మహోత్సవం లో భాగంగా బుధవారం వేద మంత్రాల నడుమ ఉదయం 9-00 గంటకలు ధ్వజారోహణ, గోపూజ, గంగాపూజ, గణపతి పూజ, కలశ స్థాపన, పుణ్యహావాచన బ్రాహ్మణ పూజ, అంకుర్పాణ పూజ మహానైవేద్యం, మహా మంగళహారతి, శ్రీరామకోటి ప్రతిష్టాపన,సాయంకాలం గణపతి, వాస్తు రాక్షమ్మ హోమం జలాధివాసం స్వస్తి మహా మంగళహారతి కార్యక్రమాలు జరిగాయి. ఆలయ నిర్మాణ దాత హనుమంత రెడ్డి, జెడ్పిటిసి తిమ్మారెడ్డి వారి కుటుంబ సభ్యులు,తదితరులు ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అదేవిధంగా గురువారం ఉదయం 9-00 గంటలకు విష్ణు సహస్రనామ మన్యు సూక్తహోమం నవగ్రహ పూజ, నీరదేవతాహోమం మహామంగళహారతి, సాయంకాలం క్షేత్ర పాలకహోమం ధాన్యాదివాస హోమం మహామంగళహారతి, శుక్రవారం శుక్రవారము ఉదయం దర్పణ దృష్టి దేవతలకు కుంభాభిషేకం ప్రాణప్రతిష్ట ధ్వజస్తంభ ప్రతిష్ఠావన ముహూర్తం సమయం 11-21 నివలకు తదనంతరం కుష్మాండబలి. మహానైవేద్యము, మహా మంగళహారతి ఇత్యాతి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. పూజలో భాగంగా మూడు రోజులు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శ్రీ ఆంజనేయస్వామి ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తెలిపారు.

# గుడి కన్నా బడి పవిత్రమైనది



మాట్లాడుతున్న డీఈఓ జనార్ధన్రెడ్డి





పల్లె వెలుగు ఫిబ్రవరి 18

గుడికి వెళితే దేవుడు వరాలు ఇస్తాడో లేదో తెలియదు కానీ బడికి వెళితే దైవంతో సమానులైన ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆశిస్తారు గుడిలో దేవుని కటాక్ష పొందుతారో లేదో కానీ బడిలో మాత్రంగురువుల ద్వారా విద్యార్థులు ఉన్నత శిఖరాలు చేరుకుంటారుఅని నంద్యాల జిల్లా విద్యాధికారి జనార్దన్ రెడ్డి అన్నారు ,బుధవారం మండల కేంద్రమైన దొర్నిపాడు జడ్పీ పాఠశాలలో రెండు లక్షల దాతల సహకారంతో ఏర్పాటుచేసిన వేదిక, ఫ్లాట్ ఫారం ను ఆయన ప్రారంభించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఎంతో మంది విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసి విద్యాబుద్ధులు నేర్పిన బడి ఎంతో పవిత్రమైనది అని అన్నారు. ప్రస్తుతం స్కూలును చూడగానే బృందావనం అనిపించేలా ఉందన్నారు. దీంతో విద్యార్థులు చదువుకోవడానికి ఆసక్తి చూపుతారన్నారు. జీవితాలను ఉన్నతస్థానాల్లో నిలబెడుతుందన్నారు. ఈ పాఠశాలను చూస్తుంటే నా చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుకు వస్తున్నట్లు చెప్పారు. పాఠశాల ప్రహరీ నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. అలాగే గ్రామస్తులు, స్థిరపడిన పాఠశాల పూర్వపు విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి ముందుకు రావాలన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులను గౌరవించాలని ఎప్పుడైన మందలించి ఉంటే మన కోసమే అని గ్రహించాలన్నారు. వివిధ క్రీడల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. బాలబాలికల సాంస్కృతిక పోటీలు అలరించాయి. మాజీ సర్పంచ్ సిద్దినారాయణ పదవ తరగతి ఫలితాల్లో స్కూల్ టాపర్కు ప్రోత్సహక బహుమతి అందజేస్తాన్నారు. దొర్నిపాడు జడ్పీ పాఠశాల ఉపాధ్యాయ బృందం డిఇఓ జనార్దన్ రెడ్డిని శాలువాతో సన్మానించారు, అనంతరం క్రిష్టిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను డీఈఓ తనిఖీ చేశారు. విద్యార్థుల చదువుపై ఉపాధ్యాయులతో ఆరా తీశారు. కార్యక్రమంలో ఎంఈఓలు మనోహర్రెడ్డి, రామచంద్రయ్య, హెచ్ఎంలు చెన్నకేశ్వరి. శ్రీనివాసరావు, ఎస్ఎఐ శ్రీకాంత్, పీఎంసీ చైర్మన్ సుధాకర్, పీడీ దేవేంద్ర, ఉపాధ్యాయులు . తదితరులు పాల్గొన్నారు.

# మహానందిలో ఘనంగా త్రిశూల స్నానం







**మహానంది, పల్లె వెలుగు**

మహానంది పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ముగింపును పురస్కరించుకొని రుద్రగుండం పుష్కరిణీలో త్రిశూల, చండీశ్వర స్నానం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. బుధవారం వేదపండితులు రవిశంకర అవధాని సారథ్యంలో జరిగిన వసంతోత్సవ వేడుకల సంబరం అంబరాన్నంటింది. సందర్భంగా ఐదురోజులపాటు ప్రత్యేకంగా పూజలు చేసిన కలశ మంత్ర జలాలను ఊరేగింపుగా తీసుకెళ్లి కామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామి వార్ల మూలమూర్తులకు సమర్పణ చేశారు. అనంతరం పవిత్ర రుద్రగుండంలో వసంతం చల్లుకున్నారు. తర్వాత కోనేటిలోని పంచలింగాల మండపంలో త్రిశూలం, చండీశ్వర స్వామివార్లకు గంధం, క్షీర, జలాభిషేకాలు చేశారు. ఈ క్రమంలోనే మహాపూర్ణాహుతి, దీక్షాహోమం, రుద్రహోమం, అగ్నికార్యం, నందితీర్థంలో మహాస్నపన, అవభృథోత్సవం, ధ్వజ అవరోహణం, కలశ ఉద్వాసన వంటి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఈవో ఎన్ శ్రీనివాసరెడ్డి, పర్యవేక్షకులు అంబటి శశిధరరెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య, పలు ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

# ఫ్యాక్టరీలలో భద్రతా ప్రమాణాలు కచ్చితంగా అమలు చేయాలి

**అత్యవసర ఎగ్జిట్లు, మాక్ డ్రిల్స్ తప్పనిసరి.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**






**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

జిల్లాలోని ఫ్యాక్టరీలు, కర్మాగారాలలో సంభవించే అగ్ని ప్రమాదాలు మరియు ఇతర పారిశ్రామిక విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ప్రతి యూనిట్‌లో అత్యవసర సిద్ధత (జుఎవతీస్త్రవఅఎఎ ాతీవజ్ఞుతీవసఅవం) తప్పనిసరిగా ఉండాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా విపత్తుల నిర్వహణ సమితి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి, నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ఫ్యాక్టరీలు, కర్మాగారాలలో క్రమం తప్పకుండా అత్యవసర మాక్ డ్రిల్స్ నిర్వహించాలని ఆదేశించారు. కార్మికులకు ఫస్ట్ ఎయిడ్ శిక్షణ అందించడంతో పాటు, ప్రమాద సూచికల బోర్డులు స్పష్టంగా ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి యూనిట్‌లో భద్రతా ప్రమాణాలను పరిశీలించే బాధ్యత గల సిబ్బందిని నియమించి, కార్మికులకు తగిన శిక్షణ ఇవ్వాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లే మార్గాలైన ఎమర్జెన్సీ ఎగ్జిట్స్ ఎక్కడ ఉన్నాయో ప్రతి కార్మికునికి స్పష్టంగా తెలిసేలా ఉండాలన్నారు. ఎగ్జిట్ గేట్లు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చూడాలని, తాళాలు వేసి ఉంచడం వల్ల ప్రాణ నష్టం సంభవించే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రతి యూనిట్‌లో కనీసం రెండు కంటే ఎక్కువ ఎమర్జెన్సీ ఎగ్జిట్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రమాద సమయంలో కార్మికులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ముందస్తు ఎవాక్యుయేషన్ ప్లాన్ సిద్ధంగా ఉండాలని, తాళాలు ఎవరి వద్ద ఉండాలి, ఎవరెవరు బాధ్యత వహించాలి అనే అంశాలపై స్పష్టత ఉండాలని కలెక్టర్ సూచించారు. దుగ్గిరాలలోని టర్మరిక్ కోల్డ్ స్టోరేజ్ యూనిట్‌లో జరిగిన అగ్నిప్రమాదాన్ని అదుపులోకి తేవడానికి సుమారు 25 రోజులు పట్టిన విషయాన్ని ప్రస్తావిస్తూ, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే, పరిశ్రమల్లో అమ్మోనియా లీకేజీ వంటి ప్రమాదాలు చోటుచేసుకున్నప్పుడు సాంకేతిక నిపుణులు అందుబాటులో లేక ఆలస్యం జరుగుతున్న పరిస్థితులు ఉన్నాయని పేర్కొన్నారు. ఫ్యాక్టరీ యాజమాన్యాలు అత్యవసర సమయాల్లో నిపుణులు వెంటనే అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పని చేసే కార్మికులకు తగిన రక్షణ పరికరాలు తప్పనిసరిగా ఇవ్వాలని, ప్రమాద పరిస్థితులను ఎదుర్కొనే శిక్షణ కల్పించాలని తెలిపారు. అమ్మోనియా లేదా క్లోరిన్ వంటి వాయువులు లీక్ అయితే అవి ఎంత మేర వ్యాపిస్తాయి, ఎంతమందిని ఖాళీ చేయించాలి అనే వివరాలతో జిల్లా స్థాయిలో ముందస్తు ప్రణాళిక సిద్ధంగా ఉండాలని సూచించారు. డోన్ మండలం ఉడుములపాడు గ్రామ సమీపంలోని అగ్రి సోల్ ప్రైవేట్ లిమిటెడ్, నంద్యాల మండలం ఉడుమాల్పురం ప్రాంతంలోని ఎస్పీ ఆగ్రో ఇండస్ట్రీస్ లిమిటెడ్ పరిశ్రమల నుంచి వచ్చే దుర్వాసన కారణంగా అక్కడ నివాసాలు నిర్మించుకోవడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రజలు ఫిర్యాదు చేస్తున్నారని పేర్కొన్నారు. పరిశ్రమలు కాలుష్య నియంత్రణ ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. జిల్లాలోని అన్ని పరిశ్రమలు భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేసి, కార్మికుల ప్రాణ భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. అంతకుముందు డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి పరిశ్రమల్లో సంభవించే ప్రమాదాల రకాలు, వాటి నివారణ చర్యలు, ప్రమాదం సంభవించినప్పుడు వివిధ శాఖలు తీసుకోవాల్సిన అత్యవసర చర్యలు మరియు విధి విధానాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కమిటీకి వివరించారు.

# శర వేగంగా స్మశాన వాటిక పనులు



పనులు పరిశీలిసస్తున్న మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, ఎం ఈ గుర్రప్ప, వార్డు టీడీపీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు.





**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

నంద్యాల టౌన్ 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ నందు గత కొన్ని సంవత్సరాలుగా స్మశాన వాటిక లేక హిదువులు,ముస్లింలు, క్రైస్తవులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సదరు విషయాన్ని స్థానిక వార్డు టీడీపీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు మంత్రి ఫరూక్ వారి కుమారులు ఫిరోజ్,ఫయాజ్ దృష్టికి తీసుకెళ్లగా వారు వెంటనే స్పందించి ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం అధికారం వచ్చిన దాదాపు రెండు సంవత్సరాల్లోనే స్మశాన వాటిక అభివృద్ధి కొరకు ప్రత్యక నిధులు కేటాయించి ఈరోజు పని ప్రారంభిండం జరిగింది. ఈ పనిని మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, ఎం ఈ గుర్రప్ప వార్డు టీడీపీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు దగ్గర ఉండి పనులను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సచివాలయ సిబ్బంది మరియు మున్సిపల్ అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# డ్రగ్స్‌ను అరికట్టేందుకు కమిషన్ ఏర్పాటు చేయాలి



పార్లమెంటు మాజీ సభ్యులు మధు డిమాండ్..అన్నమయ్య జిల్లా మదనపల్లెలో చిన్నారిపై అత్యాచారం చేసి, హత్య చేసిన ఘటనలో నిందితుడు డ్రగ్స్ స్వీకరించి ఉన్నారన్న వార్త తీవ్ర ఆందోళన కలిగిస్తోందని సిపిఎం రాజ్యసభ మాజీ సభ్యులు పెనుమల్లి మధు అన్నారు. సిపిఎం తిరుపతి కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూడ రాష్ట్రంలో గంజాయి, మాదకద్రవ్యాల కారణంగా హత్యలు, అత్యాచారాలు, దాడులు అధికమయ్యాయని ఆరోపించారు. డ్రగ్స్ మాఫియా తీవ్రతను అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణం పున్నయ్య కమిషన్ తరహాలో రిటైర్డ్ జడ్జితో కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కమిషన్ పర్యటించి మాదక ద్రవ్యాల తీవ్రతకు నిర్దిష్ట సూచనలు చేయడం ద్వారా ప్రభుత్వం చర్యలు తీసుకోవచ్చని చెప్పారు. తాజాగా అనకాపల్లి పట్టణంలో వెయ్యి కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థమవుతుందన్నారు. మాదకద్రవ్యాల నిందితులతో విశాఖ జైలు నిండిపోయిందని స్వయంగా జైలు సూపరిండెంట్ ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సిపిఎం తిరుపతి జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, నేతలు కందారపు మురళి, టి.సుబ్రమణ్యం పాల్గొన్నారు.

# జనవాసాల్లో పందుల పెంపకం నిషేధం

**యుఎల్‌బి మానిటరింగ్ కమిటీలో కమిషనర్ పి.విశ్వనాథ్**

**శివారు ప్రాంతాలకు తరలింపు తప్పనిసరి**

**ప్రత్యామ్నాయ స్థలాల కేటాయింపునకు చర్యలు**



**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

కర్నూలు నగర పరిధిలో జనవాసాల్లో పందుల పెంపకానికి ఏమాత్రం అనుమతి లేదని, ప్రజా ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా పందులను తప్పనిసరిగా శివారు ప్రాంతాలకు తరలించాల్సిందేనని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ స్పష్టం చేశారు. పందుల పెంపకానికి ప్రత్యామ్నాయంగా శివారు ప్రాంతాల్లో స్థలాలను కేటాయించే చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. వెంకటరమణ కాలనీలోని నగరపాలక కార్యాలయంలో యుఎల్‌బి స్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఉన్నత న్యాయస్థానాల మార్గదర్శకాలు, ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జనవాసాల్లో పందుల పెంపకానికి అవకాశం లేదని తెలిపారు. పందుల పెంపకానికి బస్తాపాడు గ్రామంలో నాలుగు ఎకరాల భూమిని కేటాయించే అంశాన్ని ప్రతిపాదించగా, పెంపకదారులు మరో రెండు ప్రాంతాల్లో స్థలాలు ఇవ్వాలని కోరిన విషయాన్ని పరిశీలించి సాధ్యాసాధ్యాలను నివేదికగా సమర్పించాలని రెవెన్యూ శాఖ అధికారులను ఆదేశించారు. శివారు ప్రాంతాల్లో చూపిన ప్రదేశాలకు పందులను తరలించడం తప్పనిసరిగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో తహసీల్దార్ డి.రవికుమార్, 2వ పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ నాగరాజు రావు, పశుసంవర్ధక శాఖ ఏడి బి.మల్లన్న, డిప్యూటీ డైరెక్టర్ జి.మాధవ్, డిప్యూటీ తహశీల్దార్ ఆర్.విష్ణు ప్రసాద్, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు ఘన సన్మానం




**మహానంది, పల్లె వెలుగు**

మహానంది క్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా పారిశుద్ధ్య పనులను మెరుగుగా నిర్వహించిన కార్మికులను జనసేన మండల నాయకులు మురళి,చందు, చక్రపాణి, మహేష్ లు ఘనంగా సన్మానించారు. బుధవారం మహానందిలోని సచివాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో 70 మంది కార్మికులకు గౌరవ వందనం చేశారు.డి ఎల్ పి ఓ రాంబాబు మాట్లాడుతూ..క్షేత్ర పరిసరాల్లో పారిశుద్ధ్యం లోపించకుండా వేగవంతంగా విధులు నిర్వహించిన వారి సేవలను కొనియాడారు. పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి అన్నారు.జనసేన నాయకులు మాట్లాడుతూ..భక్తుల రద్దీ సమయంలోనూ అంకితభావంతో పనిచేసినందుకు ఈ సత్కారం చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు భాస్కర్, నాగ సంజీవరావు, జాతీయ ఉత్తమ సేవా రత్న అవార్డు,జాతీయ అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత గద్వాల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.?

# పాఠశాలకు మినీ రిఫ్రిజిరేటర్ అందజేసిన పూర్వ విద్యార్థులు

**కేసముద్రం, ఫిబ్రవరి 18**



బుధవారం ఇంటికన్నె గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2008-09 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు తమతోటి మిత్రుడు మల్లూరి కుమారస్వామి జ్ఞాపకార్థంగా పాఠశాలకు మినీ రిఫ్రిజిరేటర్ ను బహుకరించారు. ఎండాకాలంలో పిల్లలకు దాహం వేస్తే చల్లని నీరు అందజేయాలనే ఉద్దేశ్యంతో అందజేసినట్లు వారు తెలిపారు. విద్యార్థుల సౌకర్యార్థం రిఫ్రిజిరేటర్ అందజేసిన పూర్వ విద్యార్థులు ఎండీ.షరీఫ్, ఎన్.వెంకన్న, శ్రీకాంత్, సిహెచ్.సునీల్, ఏ.సంపత్, బి.కుమార్, ఏ.ప్రవీణ్, భూమేష్, పి.ప్రవీణ్, ఎన్.వినోద్, రాజు, ఎం.కిషోర్, సిహెచ్.వెంకటేష్, సిహెచ్.కిషన్ లకు పాఠశాల పిల్లలు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఏపీడబ్ల్యూజేఎఫ్ డైరీ ఆవిష్కరణ



పాణ్యం ఫిబ్రవరి 18 పల్లె వెలుగు :
ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ 2026 నూతన సంవత్సర డైరీని బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయంలలో మండల అధికారులతో డైరీ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలోని అధికారులు మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ నూతన సంవత్సర 2026 డైరీ అన్ని వర్గాల ప్రజలకు,అధికారులు, ప్రజా ప్రతినిధులకు ఉపయోగకరంగా ఉందన్నారు.ప్రజాస్వామ్యంలో మీడియా నాలుగవ స్తంభం అని కొనియాడారు.జర్నలిస్టులు దృఢంగా ఉంటే ప్రజాస్వామ్యం సమర్ధవంతంగా ఉంటుందన్నారు. వ్యవస్థలో లోపాలను చూపించే బాధ్యత మీడియాపై ఉందని గుర్తు చేశారు.జర్నలిస్టులందరూ నిబద్ధతతో పనిచేయాలని ఆకాంక్షించారు.జర్నలిస్టులు బాధ్యతగా వ్యవహరించి సహకరించాలన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు అవగాహన కల్పించడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని తెలిపారు. తమ తరపున జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏపీడ బ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు రమేష్,ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు,మండల ప్రధాన కార్యదర్శి ఇప్పా సుధాకర్,మండల ఉపాధ్యక్షుడు అప్సర్ భాష,కోశాధికారి రవి ఇతర విలేకరులు పాల్గొన్నారు.

## కూటమి విజయంపై 'అబ్సర్వర్' విశ్లేషణ: ఆత్మకూరులో బూత్ స్థాయి సమీక్ష

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో



శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం బుధవారం రాజకీయ సమీక్షలతో సందడిగా మారింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్, పార్టీ అబ్జర్వర్ కమ్మరి పార్వతమ్మ ఆధ్వర్యంలో బూత్ స్థాయి విశ్లేషణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గెలుపు గుర్రాల సమీక్ష మెజారిటీపై ఆరా ముఖ్యంగా 95 మరియు 96వ బూత్‌లకు సంబంధించి గత 2024 సాధారణ ఎన్నికల ఫలితాలపై ఆమె లోతైన విశ్లేషణ చేశారు. ఆయా బూత్‌లలో తెలుగుదేశం పార్టీకి భారీ మెజారిటీ రావడానికి దారితీసిన ప్రధాన కారణాలను క్లస్టర్ ఇంచార్జ్ దినకర్, యూనిట్ ఇంచార్జ్ శరత్ మరియు బూత్ ఇంచార్జీలను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో కార్యకర్తలు పడిన శ్రమను అభినందిస్తూనే, భవిష్యత్తు కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లండి ఈ సందర్భంగా కమ్మరి పార్వతమ్మ మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడంలో కార్యకర్తలు సఫలీకృతం అయ్యారని పేర్కొన్నారు. "ప్రస్తుత టీడీపీ కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ చేరవేయాలి. ప్రజలతో నిరంతరం మమేకమై పార్టీని మరింత బలోపేతం చేయాలి" అని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం బూత్ విశ్లేషణ ఫారంలో పలు కీలక అంశాలను పొందుపరిచారు. పాల్గొన్న ముఖ్య నేతలు: ఈ సమీక్షా కార్యక్రమంలో 94వ బూత్ కో-కన్వీనర్ స్వాములు, వార్డు సభ్యులు శేషన్న, ఓబులేసు, నాగేంద్రరావు, శివ శంకర్ శర్మ తదితరులు పాల్గొన్నారు. పార్టీ కేడర్‌లో ఈ సమావేశం కొత్త ఉత్సాహాన్ని నింపింది.

## నగర పంచాయతీ పరిధిలో గల మున్సిపల్ షాపు బాడుగలు చెల్లించాలి

నగర పంచాయతీ కమిషనర్ హరిప్రసాద్.

బేతంచెర్ల పల్లె వెలుగు ప్రతినిధి (ఫిబ్రవరి 18):--



బేతంచెర్ల నగర పంచాయతీ పరిధిలోగల బకాయిపడిన మున్సిపల్ షాపురూముల అద్దెకు వుంటున్న షాప్ యాజమునులను రూముల బకాయిలు సకాలంలో కట్టవలెనని హెచ్చరిచారు ఈ సందర్భంలో బకాయి దారులు ఒక వారం రోజుల సమయాన్ని కోరి ఉన్నారు. అద్దెకు ఉంటున్న షాప్ యజమానులు కమిషనర్ ను మున్సిపల్ షాపులకు కొళాయి కనెక్షన్ అడుగగా కమిషనర్ హరిప్రసాద్ స్పందించి తక్షణమే కొల్లాయి కనెక్షన్ వేయించడం జరిగినది.బకాయిదారుల అభిప్రాయాల మేరకు గడువులోగా బకాయిలు చెల్లించవలెనని లేనియెడల మీయొక్క షాపు రూమును సీజ్ చేసి మీపై మునిసిపల్ చట్టం ప్రకారము చర్యలు తీసుకొని సదరు రూమును మరలా వేలం వేయగలవారమని కమిషనర్ హరిప్రసాద్ హెచ్చరించారు ఇందులో నగర పంచాయతీ మేనేజర్ సువర్ణ లక్ష్మి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మోహన్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నంద్యాలలో సి & డి ప్లాంట్ నిర్మాణం వేగవంతం చేయాలి

జూన్ 5లోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశం.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.
నంద్యాల పట్టణంలో నిర్మాణ & ధ్వంస వ్యర్థాల (సి & డి వేస్ట్) నిర్మాణ పనులను 2026 జూన్ 5వ తేదీ నాటికి తప్పనిసరిగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో నిర్మాణ & ధ్వంస వ్యర్థాల సమర్థ నిర్వహణ కోసం ప్రతిపాదించిన సి & డి ప్లాంట్ స్థాపన, ప్రారంభం మరియు ప్లాంటేషన్ కార్యక్రమాల పురోగతిపై జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో పర్యావరణ ఇంజనీర్ పి.వి. కిషోర్ రెడ్డి, నంద్యాల ఆర్డీఓ సి. విశ్వనాథ్, మున్సిపల్ కమిషనర్ బి. శేషన్న, ఏ పి ఐ ఐ సి జోనల్ మేనేజర్ వై. మధుసూదన్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్



జి. రాజకుమారి మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో సి & డి ప్లాంట్ నిర్మాణ పనులను 2026 జూన్ 5వ తేదీ నాటికి తప్పనిసరిగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. పర్యావరణ పరిరక్షణకు అనుగుణంగా, పట్టణ అభివృద్ధిని సమన్వయం చేస్తూ ఈ ప్లాంట్‌ను సమయానికి పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. సి & డి వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ ద్వారా పట్టణంలో స్వచ్ఛత, పర్యావరణ సమతుల్యత మెరుగుపడుతుందని తెలిపారు. పనుల పురోగతిని నిరంతరం



పర్యవేక్షిస్తూ, ఎలాంటి ఆలస్యం లేకుండా వేగవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. ప్లాంట్‌కు సంబంధించిన డీటైల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డి పి ఆర్) ను సిద్ధం చేయాలని ఎ పి ఐ ఐ సి జోనల్ మేనేజర్ ను కలెక్టర్ ఆదేశించారు. ప్రాజెక్ట్‌లో అవసరమైన సాంకేతిక అంశాలు, వ్యయ అంచనాలు, పర్యావరణ అనుమతులు తదితర అంశాలు స్పష్టంగా ప్రతిబింబించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

## మున్సిపల్ సమరానికి బీజేపీ సన్నద్ధం: 'జనతా వారధి'తో ప్రజల్లోకి కమలదళం

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో
రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కర్నూలు జిల్లా భారతీయ జనతా పార్టీ వ్యూహరచన చేస్తోంది. బీజేపీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు అక్కమ్మతోట రామకృష్ణ సూచనలతో బుధవారం కర్నూలు నగర బీజేపీ కార్యాలయంలో కార్పొరేషన్ ముఖ్య నాయకుల కీలక సమావేశం జరిగింది. ఎన్నికల విధివిధానాలపై మేధోమథనం ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు కర్నూలు అసెంబ్లీ ఇంచార్జ్ నారాయణ నాగేశ్వరరావు, మున్సిపల్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై దిశానిర్దేశం చేశారు. వార్డుల వారీగా పార్టీ బలోపేతం, అభ్యర్థుల ఎంపిక, మరియు ప్రజల్లోకి పార్టీ సిద్ధాంతాలను తీసుకెళ్లే విధివిధానాలపై నాయకుల నుండి సలహాలు,



సూచనలు స్వీకరించారు. సమస్యల పరిష్కారానికి 'జనతా వారధి' ప్రజల పక్షాన నిలబడటమే బీజేపీ లక్ష్యమని ఈ సందర్భంగా నేతలు స్పష్టం చేశారు. వార్డు పర్యటనలు: ఇకపై ప్రతిరోజూ నాయకులు, కార్యకర్తలు వార్డుల్లో పర్యటించి స్థానిక సమస్యలను తెలుసుకుంటారు. అధికారుల దృష్టికి: ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజీ, తాగునీరు, రోడ్ల వంటి సమస్యలను 'బీజేపీ జనతా వారధి' ద్వారా సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా ఒత్తిడి తెస్తారు. "మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేయడమే మా సంకల్పం. క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యల పరిష్కారానికి అహర్నిశలు శ్రమిస్తాం. 'జనతా వారధి' ద్వారా సామాన్యుడి గొంతుకగా మారుతాం" అని నారాయణ నాగేశ్వరరావు ధీమా వ్యక్తం చేశారు. పాల్గొన్న నాయకులు: ఈ కార్యక్రమంలో కర్నూలు కార్పొరేషన్ పరిధిలోని బీజేపీ ముఖ్య నాయకులు, వివిధ విభాగాల ప్రతినిధులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జిల్లా న్యాయ సేవా అధికార సంస్థలో ఉద్యోగాల భర్తీ: వ్రాత పరీక్ష ఫలితాలు విడుదల

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో
జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, కర్నూలులో ఖాళీగా ఉన్న రికార్డు అసిస్టెంట్ మరియు ఫ్రంట్ ఆఫీస్ కోఆర్డినేటర్ పోస్టుల భర్తీ ప్రక్రియ వేగవంతమైంది. నోటిఫికేషన్ నంబర్ 1/2026, 3/2026 ప్రకారం బుధవారం నిర్వహించిన వ్రాత పరీక్షా ఫలితాలను అధికారులు అదే రోజు సాయంత్రం విడుదల చేశారు. వెబ్‌సైట్‌లో ఫలితాల లభ్యత ఉదయం జరిగిన వ్రాత పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థుల జాబితాను బుధవారం మధ్యాహ్నం 4:00 గంటలకే జిల్లా కోర్టు అధికారిక వెబ్‌సైట్లలో అందుబాటులో ఉంచారు. అభ్యర్థులు తమ ఫలితాలను ఈ క్రింది వెబ్‌సైట్లలో చూసుకోవచ్చు: 20న మౌఖిక పరీక్షలు (ఇంటర్వ్యూలు) వ్రాత పరీక్షలో ప్రతిభ కనబరిచి, తదుపరి దశకు ఎంపికైన అభ్యర్థులకు ఈ నెల 20వ తేదీ (శుక్రవారం) మధ్యాహ్నం 3:00 గంటలకు జిల్లా న్యాయ సేవా సదన్, కర్నూలు నందు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు. అర్హత సాధించిన అభ్యర్థులు నిర్ణీత సమయానికి హాజరు కావాలని అధికారులు సూచించారు. పకడ్బందీగా పరీక్షల నిర్వహణ. జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు ఋూూూ చైర్మన్ శ్రీ జి. కబర్ధి, కార్యదర్శి శ్రీ బి. లీలా వెంకట శేషాద్రి ఆధ్వర్యంలో ఈ పరీక్షలు అత్యంత పారదర్శకంగా జరిగాయి. ప్రసన్న లా కాలేజీ ప్రిన్సిపాల్ శివాజీ రావు, టూ టౌన్ సీఐ నాగరాజా రావుల సహకారంతో పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు



జరగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. ఎలాంటి జాప్యం లేకుండా పరీక్ష జరిగిన రోజే ఫలితాలు వెల్లడించడంపై అభ్యర్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## తహాశీల్దార్ లేక ప్రజలు, విద్యార్థులు అవస్థలు తెలకపల్లిలో ఆందోళన

నాగర్ కర్నూలు, ప్రతినిధి/ శ్రీనివాస్

ఫిబ్రవరి 18 (పల్లె వెలుగు):
తెలకపల్లి మండల తహాశీల్దార్ కార్యాలయంలో అధికారి లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జనవరి 31న తహాశీల్దార్ జాకీర్ అలీ ఉద్యోగ విరమణ పొందగా, 18 రోజులుగా కొత్త తహాశీల్దార్ నియామకం జరగలేదు. క్యాస్ట్, ఇన్‌కమ్, క్రిమిలేయర్ సర్టిఫికెట్ల కోసం విద్యార్థులు కార్యాలయం చుట్టూ తిరగాల్సిన పరిస్థితి. పదో తరగతి, డిగ్రీ పూర్తి చేసిన నిరుద్యోగులకు సర్టిఫికెట్లు అత్యవసరం అయినా పనులు నిలిచిపోయాయి. రైతుల భూముల రిజిస్ట్రేషన్ పనులు కూడా నిలిచిపోవడంతో ఇబ్బందులు పెరిగాయి.ఎమ్మార్వో కార్యాలయం వద్ద ప్రజలు పడిగాపులు కాయాల్సిన పరిస్థితి నెలకొంది.వెంటనే స్పందించి నూతన తహాశీల్దార్ నియమించాలని కలెక్టర్‌ను స్థానిక ప్రజలు, విద్యార్థులు కోరుతున్నారు.



# యాగంటిలో భక్తిప్రపత్తుల మధ్య కాటసాని 'మాల విరమణ'





పాతపాడు నుంచి క్షేత్రం వరకు కాలినడకన పాదయాత్ర

అన్నదాన సేవలో పాల్గొన్న కాటసాని కుటుంబ సభ్యులు

తరలివచ్చిన శిల్పా చక్రపాణి రెడ్డి, కాటసాని రామిరెడ్డి.. రాజకీయ శ్రేణులతో యాగంటి క్షేత్రం కిక్కిరింత

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

దక్షిణ కాశీగా పేరుగాంచిన యాగంటి క్షేత్రం బుధవారం శివనామస్మరణతో మారుమోగింది. నంద్యాల జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి అత్యంత భక్తిశ్రద్ధలతో శ్రీ ఉమామహేశ్వర స్వామి సన్నిధిలో 'మాల విరమణ' చేశారు. కాలినడకన కైలాసనాథుని చెంతకు.. తన ఇష్టదైవానికి మొక్కుకున్న విధంగా, కాటసాని రామభూపాల్ రెడ్డి పాతపాడు గ్రామం నుండి యాగంటి క్షేత్రం వరకు కాలినడకన పాదయాత్ర చేపట్టారు. ఎండను సైతం లెక్కచేయకుండా శివనామ స్మరణ చేస్తూ సాగిన ఈ యాత్రలో వందలాది మంది అభిమానులు, కార్యకర్తలు ఆయన వెన్నంటి నడిచారు. క్షేత్రానికి చేరుకున్న ఆయనకు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి సన్నిధిలో ప్రత్యేక హోమం నిర్వహించి, శాస్త్రోక్తంగా దీక్షను విరమించారు. సేవా గుణం.. అన్నదాన సంకల్పం. ఆధ్యాత్మికతతో పాటు సేవా దృక్పథాన్ని చాటుకుంటూ, యాగంటి నిత్యాన్నదాన సంస్థ ద్వారా వేలాది మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. "ప్రాంతీయ భేదాలు లేకుండా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, పాణ్యం నియోజకవర్గ ప్రజలపై ఈశ్వరుని కృపాకటాక్షాలు మెండుగా ఉండాలని కోరుకున్నాను" అని ఈ సందర్భంగా కాటసాని రామభూపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో కాటసాని సతీమణి ఉమామహేశ్వరమ్మ, యువనేత శివ నరసింహారెడ్డి, మరియు రూపశ్రీ స్వయంగా భక్తులకు వడ్డన చేసి తమ సేవా గుణాన్ని చాటుకున్నారు. రాజకీయ దిగ్గజాల కలయిక ఈ కార్యక్రమం ఒక ఆధ్యాత్మిక వేడుకలాగే కాకుండా, వైఎస్సార్‌సీపీ బలప్రదర్శనను తలపించింది. శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి, బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి హాజరై రామభూపాల్ రెడ్డికి అభినందనలు తెలిపారు. పాణ్యం నియోజకవర్గంలోని కల్లూరు, ఓర్వకల్లు, గడివేముల, పాణ్యం మండలాల నుంచి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివ రావడంతో యాగంటి పరిసరాలు జనసందోహంగా మారాయి.

# ఎద్దుల బండ పోటీలు -బహుమతులు అందజేసిన టిడిపి నాయకులు







**నందవరం పల్లె వెలుగు ఫిబ్రవరి 18**

నందవరం మండలంలో గురజాల గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల భాగంగా ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఒంగోలు ఎద్దుల బండ్ల పరుగు పోటీలను నిర్వహించారు.ఈ పోటీలకు ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర రెడ్డి మొదటి బహుమతి రూ.50,016,రెండవ బహుమతి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మాధవరావు దేశాయ్,టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు ముగతి ఈరన్న గౌడ్, రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ నారాయణరెడ్డి దాతలు రెండవ బహుమతి రూ.40,016,జీనియస్ గ్లోబల్ విద్యాసంస్థల అధినేత గురుజాల జి గంగాధర్ రెడ్డి, గార్లదిన్నె శీలన్న నాలుగవ బహుమతి రూ. 20,016 దాత మూడవ బహుమతి రూ.30,016, బండకు ఇచ్చిన దాత రైస్ మిల్ సత్యనారాయణ శెట్టి రూ.10,016ప్రధానం చేశారు.వివిధ ప్రాంతాల నుంచి జతల ఎద్దులను పోటీకి రైతులు తీసుకొచ్చారు.నిర్ణయించిన దూరాన్ని తక్కువ సమయంలో చేరుకున్న ఎద్దులను విజేతగా ప్రకటించారు.ఈ క్రమంలో మొదటి బహుమతి గెలిచినా గద్వాల్ జిల్లా సంపత్ రెడ్డి కి రూ 50,016,మార్కెట్ యార్డు చైర్మన్ కురువ మల్లయ్య,సొసైటీ చైర్మన్ ధర్మపురం గోపాల్ లు అందజేశారు.రెండవ బహుమతి బయికాడి బోరెన్న 40,016,మూడవ బహుమతి నాగన్న కూతురు వరలక్ష్మి కి 30,016, నాలగవ బహుమతి ఎం గోపాలకృష్ణ 20,016, ఐదవ బహుమతి కంబలి బాషా లకు 10,016 లు అందజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షులు రాజేష్ రెడ్డి,నాయకులు శివారెడ్డి,రామకృష్ణారెడ్డి,వెంకటరామరెడ్డి,చిన్న రాముడు,బ్రహ్మనందం రెడ్డి,గజేంద్ర రెడ్డి,డాక్టర్ ఈరన్న,మిట్టసోమాపురం వీరేష్,హాలహర్వి ప్రభుదాసు,ముగతి కొండారెడ్డి,రాగప్ప,సురేష్,యోసేపు,ఏర్రం నాయుడు,ఆటో రవి,కడుబూరి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలకు జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు నాగర్ కర్నూల్ కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశాలు

నాగర్ కర్నూలు, ప్రతినిధి/ శ్రీనివాస్



**ఫిబ్రవరి 18 (పల్లె వెలుగు):**

జిల్లాలో ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు నిర్వహణప్రతిరోజూ ఉదయం 9.00 నుంచి మధ్యాహ్నం 12.00 వరకు పరీక్షల నిర్వహణ ప్రథమ సంవత్సరం 7,557 మంది, ద్వితీయ సంవత్సరం 7,616 మంది, మొత్తం 15,173 మంది విద్యార్థులు హాజరు పరీక్షల కోసం జిల్లాలో మొత్తం 34 కేంద్రాల ఏర్పాటు విద్యార్థులు సమయానికి ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచన ప్రశ్నాపత్రాలను పోలీసు ఎస్కార్ట్ మధ్య భద్రతతో తరలింపు. పరీక్షా కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు, కట్టుదిట్టమైన బందోబస్తు కేంద్రాల పరిసరాల్లో జిరాక్స్ సెంటర్లు మూసివేత. ప్రతి కేంద్రంలో తాగునీరు, పరిశుభ్రత, ప్రథమ చికిత్స సదుపాయాలు ఆశా వర్కర్లు, ఏఎన్ఎంల నియామకం. విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా చర్యలు పరీక్షా సమయాలకు అనుగుణంగా బస్సుల ఏర్పాటు. సెల్‌ఫోన్లను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించవద్దని స్పష్టం. క్షుణ్ణంగా తనిఖీల అనంతరం మాత్రమే ప్రవేశం పరీక్షల నిర్వహణలో నిర్లక్ష్యం సహించబోమని కలెక్టర్ హెచ్చరిక. అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన అంశమని అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశాలు. సమావేశంలో అదనపు కలెక్టర్ అమరేందర్, అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు, ఇంటర్ నోడల్ అధికారి వెంకటరమణ, డీఈఓ రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో అనుమానితులపై సమాచారం ఇవ్వాలి

మహిళల భద్రత ప్రభుత్వ లక్ష్యం -తాలూకా సిఐ నల్లప్ప



**ఆదోని (పల్లె వెలుగు):**

మహిళలలా రక్షణ మరియు భద్రత కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నారని తాలూకా సిఐ నల్లప్ప తెలిపారు. బుధవారం మండల పరిధిలోని డనాపురం గ్రామంలో మహిళల భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లప్ప మాట్లాడుతూ మహిళలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే ప్రతి ఒక్కరు కూడా డయల్ 112 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. మహిళల రక్షణ కోసం దిశ చట్టం యాప్ మరియు మిషన్ శక్తి వంటి కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతుందని తెలిపారు. అదేవిధంగా రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని రోడ్డు ప్రయాణాలు చేసేటప్పుడు జాగ్రత్తగా ప్రయాణించాలని ఆయన సూచించారు. గ్రామాలలో ఎవరైనా అనుమానితులను గుర్తిస్తే అలాంటి వారి సమాచారం వెంటనే పోలీసులకు అందించాలని ఆయన పేర్కొన్నారు. గ్రామాలలో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇస్వీ ఎస్ఐ మహేష్ కుమార్ డనపురం టిడిపి లీడర్ శేషన్న, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

# భారత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర జనరల్ కౌన్సిల్ గోడ పత్రికలు ఆవిష్కరణ



**కేసముద్రం, ఫిబ్రవరి 18:**

2026 మార్చి 1న కేసముద్రంలో జరుగు భారత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం కేసముద్రం వ్యవసాయ మార్కెట్ లో, బేరువాడ గ్రామాలలో జనరల్ కౌన్సిల్ గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇఫ్టు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ కే మదార్ మాట్లాడుతూ కేంద్రంలో వరుసగా మూడవ సారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కుల ఎడల ద్వంద్వ వైఖరి అవలంబిస్తుందన్నారు. ఎందరో కార్మికుల ప్రాణ త్యాగాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి 4లేబర్ కోడ్ గా సవరణ చేసిందన్నారు. బ్రాహ్మణీయ హిందూత్వ భావజాలంతో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం పూర్తిగా కార్పొరేట్ శక్తులకు, బడా వ్యాపారస్థులకు అనుకూలంగా కార్మిక చట్టాలను సవరణ చేసిందన్నారు. కార్మికులకు తీవ్రనష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గత ఆరు సంవత్సరాలుగా భారత కార్మిక సంఘాల సమాఖ్య రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని, దేశ కార్మికవర్గం మొత్తం గొంతెత్తి ఎన్ని పోరాటాలు చేసినా కేంద్ర ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదన్నారు. కార్మికులకు తీవ్రనష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కనీసవేతన చట్టం అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, గత ఉద్యమాలను సమీక్షించుకుని నూతన ఉద్యమ కార్యాచరణకై భారత కార్మిక సంఘాల సమాఖ్య తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను మహబూబాబాద్ జిల్లా కేసముద్రంలో మార్చి 1న నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ జనరల్ కౌన్సిల్ లో అన్ని రంగాల కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులతో పాటు అనుబంధ సంఘాల నాయకులు కన్మంతరెడ్డి భాస్కర్ రెడ్డి, యాకయ్య, షేక్ పెద్ద మౌలాన, బానోత్ మంగీలాల్, అశోక్ రెడ్డి, నాగేంద్ర బాబు, రాజు, రమేష్, బోడ వీరన్న, కోడెం వెంకన్న, సుధాకర్, దారం రవి, భరత్, జాటోత్ లింగ్య తదితరులు పాల్గొన్నారు.

# నగర పంచాయతీ పరిధిలో గల మున్సిపల్ షాపు బాడుగలు చెల్లించాలి

నగర పంచాయతీ కమిషనర్ హరిప్రసాద్.



**బేతంచెర్ల పల్లె వెలుగు ప్రతినిధి (ఫిబ్రవరి 18):--**

బేతంచెర్ల నగర పంచాయతీ పరిధిలోగల బకాయిపడిన మున్సిపల్ షాపురూముల అద్దెకు వుంటున్న షాప్ యాజమునులను రూముల బకాయిలు సకాలంలో కట్టవలెనని హెచ్చరిచారు ఈ సందర్భంలో బకాయి దారులు ఒక వారం రోజుల సమయాన్ని కోరి ఉన్నారు. అద్దెకు ఉంటున్న షాప్ యజమానులు కమిషనర్ ను మున్సిపల్ షాపులకు కొళాయి కనెక్షన్ అడుగగా కమిషనర్ హరిప్రసాద్ స్పందించి తక్షణమే కొల్లాయి కనెక్షన్ వేయించడం జరిగినది.బకాయిదారుల అభిప్రాయాల మేరకు గడువులోగా బకాయిలు చెల్లించవలెనని లేనియెడల మీయొక్క షాపు రూమును సీజ్ చేసి మీపై మునిసిపల్ చట్టం ప్రకారము చర్యలు తీసుకొని సదరు రూమును మరలా వేలం వేయగలవారమని కమిషనర్ హరిప్రసాద్ హెచ్చరించారు ఇందులో నగర పంచాయతీ మేనేజర్ సువర్ణ లక్ష్మి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మోహన్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# 24, 25, 26 తేదీల్లో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు క్రీడా పోటీలు

ట్రోఫీలు ఏర్పాట్లపై స్పీకర్ సమీక్ష.. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు ప్రత్యేక క్రీడా పోటీలను ఈ నెల 24, 25, 26 తేదీల్లో నిర్వహించనున్నట్లు శాసనసభ స్పీకరు చింతకాయల అయ్యన్నపాత్రుడు బుధవారం అసెంబ్లీ ప్రాంగణంలో ప్రకటించారు. ఇందుకు సంబంధించి ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.నిరంతరం రాజకీయ ఒత్తిళ్లలో ఉండే ప్రజా ప్రతినిధులకు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించేలా ఈ క్రీడోత్సవం ఉండాలని, అందుకు తగ్గ ఏర్పాట్లు పక్కాగా ఉండేలా చూడాలని డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్ రెడ్డితో కలిసి ఆయన చర్చించారు. క్రీడల ఎంపిక, విజేతలకు అందించే ట్రోఫీలు, ప్రత్యేక క్రీడా దుస్తుల (జెర్సీల)పైనా చర్చించారు.

## నల్గొండను సూపర్ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతాం

ప్రకాశం బజార్‌లో మంత్రి పర్యటన.చిన్న వ్యాపారులకు ప్రత్యామ్నాయ స్థలం హామీ..రహదారుల విస్తరణ, సుందరీకరణ పనులకు శ్రీకారం. ప్రజల సహకారంతో నల్గొండ పట్టణాన్ని సూపర్ స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. క్షేత్రస్థాయి పరిస్థితులను స్వయంగా పరిశీలించేందుకు ఈరోజు తెల్లవారుజామున నాలుగు గంటల నుంచే నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రకాశం బజార్, లతీఫ్ షాప్ గుట్ట తదితర ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. స్థానిక సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు. ప్రకాశం బజార్‌కు ప్రతిరోజూ సుమారు పది వేల మంది ప్రజలు వస్తున్నారని, పెరుగుతున్న జనాభా మరియు వ్యాపారాలకు అనుగుణంగా రహదారులు లేకపోవడంతో ట్రాఫిక్ రద్దీ పెరిగి ప్రమాదాలు సంభవిస్తున్నాయని మంత్రి పేర్కొన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు ప్రారంభించామని తెలిపారు. ఫుట్‌పాత్‌లపై వ్యాపారం చేస్తున్న పూలు, పండ్లు మరియు చిన్న వ్యాపారులను పాత కలెక్టరేట్ కార్యాలయ స్థలానికి తరలించాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. ఏ ఒక్క చిన్న వ్యాపారికి అన్యాయం జరగకుండా, వారి ఉపాధి దెబ్బతినకుండా ప్రత్యామ్నాయ స్థలం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రాంతంలో సుందరీకరణ పనులు చేపట్టేందుకు సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించినట్లు చెప్పారు. అంతర్జాతీయ ప్రమాణాలతో భూగర్భ విద్యుత్ వ్యవస్థ ఏర్పాటు, పటిష్టమైన సిమెంట్ కాంక్రీట్ రహదారుల నిర్మాణం చేపట్టనున్నట్లు వివరించారు. నల్గొండ నగరాన్ని పరిశుభ్రంగా, విశాలమైన రహదారులతో అభివృద్ధి చేసి ప్రజలందరికీ మేలు చేయడమే ఈ మార్పుల వెనుక ఉన్న అసలు ఉద్దేశమని మంత్రి స్పష్టం చేశారు. ప్రజల భాగస్వామ్యంతోనే నగర అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు.

## ఆర్ఎన్ఐ గుర్తింపు ఉన్న పత్రికలకూ అక్రెడిటేషన్లు ఇవ్వాలి

హైదరాబాద్, ఫిబ్రవరి 18 పల్లె వెలుగు



కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆర్ఎన్ఐ, పీఆర్ జీఐ రిజిస్ట్రేషన్ కలిగిన చిన్న,మధ్య తరహా పత్రికలకు అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి సోమయ్య రాష్ట్ర సమాచార, పౌరసంబధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరారు. మంగళవారం ఆయన పలువురు ఫెడరేషన్ నాయకులు సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. మామిడి సోమయ్య మంత్రితో మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత స్వరాష్ట్రంలో గత పదేండ్లు చిన్న, మధ్య తరహా పత్రికల అణచివేత కొనసాగిందని,ఇప్పటికైనా ప్రజా ప్రభుత్వంలో న్యాయం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం మీడియా సంస్థలకు ఈ సారి 44 వేలకు పైగా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు ప్రకటించినప్పటికీ, కేవలం ఎంపానల్మెంట్ అయిన కొన్ని పత్రికలకు,చానళ్ళకు మాత్రమే ఇస్తున్నారని, ఎంపానల్ కాని ఆర్ఎన్ఐ, పీఆర్జీఐ రిజిస్ట్రేషన్ తో నడుస్తున్న అమిగతా పత్రికలకు ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఎంపానల్మెంట్ తో సంబంధం లేకుండా ఆర్ఎన్ఐ గుర్తింపు ఉన్న అన్ని పత్రికలకు ఆయా పత్రికల సర్క్యులేషన్ ఆధారంగా జర్నలిస్టులందరికి అక్రెడిటేషన్ కార్డులిచ్చే వారని, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఇవ్వడం లేదని, ఎంపానల్మెంట్ అనేది కేవలం ప్రభుత్వ అడ్వర్టయిజ్మెంట్లకే అని ఆయన మంత్రికి వివరించారు. ఆర్ఎన్ఐ,పీఆర్జీఐ గుర్తింపు ఉన్న పత్రికలను ఎంప్యానల్ చేయాలని,అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని మామిడి సోమయ్య మంత్రికి విజ్ఞప్తి చేశారు. ప్రింటింగ్ ప్రెస్ కోసం ఒక ఎకరం భూమిని ప్రభుత్వ నామినల్ ధరకు ఇచ్చి ప్రింటింగ్ ప్రెస్ ఏర్పాటుకు రుణ సదుపాయం కల్పించాలని కోరారు. జర్నలిస్టులకు అక్రెడిటేషన్ ఉన్న జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీలో ప్రయాణించేందుకు ఉచిత బస్ పాస్ ఇవ్వాలని, హెల్త్‌కార్డులు,భీమా సౌకర్యం కల్పించాలన్నారు. మంత్రిని కలిసిన వారిలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కో-కన్వీనర్ తన్నీరు శ్రీనివాస్, నాయకులు హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి.రవికుమార్, కో- కన్వీనర్లు శ్రీనివాస్ గౌడ్, బ్రహ్మం, సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పాల్వాయి జానయ్య, కార్యదర్శి ముశం హరి ప్రసాద్ తదితరులున్నారు.

## వైద్య కళాశాలకు నాగేశ్వరరావు భౌతికకాయం అప్పగింత

ఫిబ్రవరి 18 (పల్లె వెలుగు):

నివాళులర్పించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, పలువురు ప్రముఖులు ప్రజాశక్తి విజయవాడ అర్బన్ : విజయవాడకు చెందిన సిపిఎం నాయకులు బోజెడ్ల నాగేశ్వరరావు భౌతికకాయాన్ని పిన్నమనేని సిద్ధార్థ వైద్య కళాశాలకు బుధవారం అప్పగించారు. ముందుగా విజయవాడ పటమటలంకలోని ఆయన స్వగృహం జికె టవర్స్ వద్ద ప్రజల సందర్శనార్థం భౌతికకాయాన్ని ఉంచారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబురావు, వై.వెంకటేశ్వరరావు, ఎన్‌టిఆర్, కృష్ణా జిల్లాల కార్యదర్శులు డి.వి.కృష్ణ, వై.నరసింహారావు, విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహనరావు, వైసిపి జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్, మాజీ ఎమ్మెల్యే యలమంచిలి రవి తదితరులు నివాళులర్పించారు.పి.కృష్ణ పార్టీ పతాకాన్ని కప్పి నివాళులర్పించారు.అనంతరం అంతిమయాత్ర నిర్వహించారు.

## వెల్దండ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు బుధవారం హైదరాబాద్ -శ్రీశైలం ప్రధాన జాతీయ రహదారి పై బైఠాయించి ఆందోళన చేశారు

నాగర్ కర్నూలు, ప్రతినిధి/ శ్రీనివాస్

ఫిబ్రవరి 18 (పల్లె వెలుగు):

ప్రిన్సిపాల్ డాం డాం... ప్రిన్సిపాల్ అసభ్యకరమైన మాటలతో మమ్ములను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, నాణ్యమైన భోజనం అందించకుండా పురుగుల అన్నం పెడుతున్నారని ప్రిన్సిపాల్ వైఖరిని ఖండిస్తూ వెల్దండ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు బుధవారం హైదరాబాద్ -శ్రీశైలం ప్రధాన జాతీయ రహదారి పై బైఠాయించి ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురుగుల అన్నం పెడుతూ, అడిగితే పురుగులను తీసేసి తినండి అంటున్నారని, సమస్య ఎవరికైన చెప్పిన మమ్మల్ని టార్గెట్ చేస్తున్నారన్నారు. ఫెస్టివల్ పార్టీ కానీ, ఫ్రెషర్ పార్టీ కానీ ప్రిన్సిపల్ స్వర్ణ రత్నం మైక్ లోనే అసభ్యకరంగా మాట్లాడుతూన్నారని, పాఠశాలలోని పార్టీలకు డబ్బులకు కలెక్ట్ చేస్తున్నారని ఆవేదన చెందుతున్నారు. పురుగుల అన్నం తిని అస్వస్థతకు గురవుతున్నామని, వారి ఆరోగ్యాలతో ప్రిన్సిపల్ చెలగాటం ఆడుతున్నారని ఆందోళన చెందుతున్నారు. ఈ ప్రిన్సిపల్ మాకొద్దని, వెంటనే ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. ప్రిన్సిపల్ ను సస్పెండ్ చేస్తేనే మేము పాఠశాల వెళ్తామన్నారు. ఎస్సై కురుమూర్తి, పోలీసు సిబ్బంది రహదారి పై ట్రాఫిక్ ను నియంత్రించారు. తమ నుంచి ఏమైనా తప్పు జరిగితే తనను క్షమించాలని పిన్సిపల్ స్వర్ణ రత్నం విద్యార్థులను కోరారు. ఉన్నతాధికారులు



దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తామని ఎమ్మార్వో కార్తీక్ కుమార్, గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, ఎస్సై కురుమూర్తి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ అలీ, పంచాయతీ కార్యదర్శి గిరి, ఆయా ప్రజా సంఘాల నాయకులు ఉన్నారు.

## అసెంబ్లీలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

ఫిబ్రవరి 18 పల్లె వెలుగు

రోడ్డు ప్రమాదంలో మా అమ్మ శోభ నాగిరెడ్డి మరణించారు. ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ.గడ్డ జాతీయ రహదారిపై ఉంది. ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ. ఆళ్లగడ్డకు వంద పడకల ఆసుపత్రి అవసరం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆళ్లగడ్డ ప్రతినిధి అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ఆళ్లగడ్డకు 100 పడకల ఆసుపత్రి గురించి ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ మాట్లాడారు బుధవారం ఆమె అసెంబ్లీలో మాట్లాడుతూ కర్నూలు చిత్తూరు జాతీయ రహదారిపై ఆళ్లగడ్డ నియోజకవర్గం సంబంధించి నాలుగు మండలాలు ఉన్నాయని జాతీయ రహదారి కావడంతో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని ఈ సందర్భంగా ప్రమాదం జరిగిన వెంటనే సరైన వైద్య సదుపాయాలు లేకపోవడంతో చాలామంది జీవితాలు కోల్పోతున్నారని ఉదాహరణకు మా తల్లి గారైన భూమా శోభనాగిరెడ్డి రోడ్డు ప్రమాదం జరిగిందని ఆ సందర్భంలో సరైన వైద్య సదుపాయాలు లేకపోవడంతో మా తల్లి ని కోల్పోవడం జరిగిందని అలాగే మా తండ్రి భూమా నాగిరెడ్డి మరణించారని మా కుటుంబంలో జరిగినట్లు ఏ కుటుంబంలో జరగకూడదని ఉద్దేశంతోనే ఆళ్లగడ్డకు వంద పడకల ఆసుపత్రి నిర్మించాలని కోరడం జరుగుతుందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.ఆళ్లగడ్డ ఏరియాలో 30 పడకల హాస్పిటల్ నుంచి 50 పడకల హాస్పిటల్ చేయడం జరిగిందని, ఆళ్లగడ్డకు వంద పడకల హాస్పిటల్ చాలా అవసరమని సంబంధిత మంత్రికి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. 100 పడకల హాస్పిటల్ నిర్మించడానికి సమయం పడుతుంది అనుకుంటే ఆళ్లగడ్డకు కనీసం ట్రామా సెంటర్ ఏర్పాటు చేయాలని, ఎందుకంటే ఇటీవల ప్రమాదాలు ఆళ్లగడ్డ ఏరియాలో జరిగాయని, వైద్య పరికరాలు లేకపోవడంతో చాలామంది చనిపోవడం జరిగిందని ఇలా ఎప్పటికీ జరగకుండా ఉండాలంటే కచ్చితంగా ట్రామా సెంటర్ ఏర్పాటు చేయాలని సంబంధిత మంత్రిని కోరిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ. సంబంధిత మంత్రి మాట్లాడుతూ ఆళ్లగడ్డలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మంత్రిగా ఉన్నప్పుడు 30 పడకల నుంచి 50 పడకల



హాస్పిటల్ ను సాంక్షన్ చేయడం జరిగింది, ప్రభుత్వం మారడంతో అదెలాగా ఆగిపోయి మళ్ళీ ఇప్పుడు మన ప్రభుత్వంలో 50 పడకల హాస్పిటల్ నిర్మించడం జరిగిందని, 50 పడకల నుంచి 100 పడకల హాస్పిటల్ గురించి కచ్చితంగా సీఎం చంద్రబాబు నాయుడు తో మాట్లాడి రాబోయే రోజుల్లో నిర్మిస్తామని అలాగే 100 కిలోమీటర్ల కు ఒక ట్రామా సెంటర్ ఉండాలని కచ్చితంగా ఆళ్లగడ్డకు ట్రామా సెంటర్ ను వచ్చేలాగా చూస్తామని సంబంధిత మంత్రి తెలిపారు.

## జనగామలో లక్కీడ్రాతో కాంగ్రెస్ విజయం

**ఇంద్రేశం బీఆర్ఎస్ ఖాతాలో పలు చోట్ల సమీకరణాలతో ఉత్కంఠ**

హైదరాబాద్, ఫిబ్రవరి 17 (శ్రీకర ఉదయం):

తెలంగాణలో వాయిదాపడిన పలు మున్సిపాలిటీల్లో ఈరోజు ఛైర్‌పర్సన్ ఎన్నిక ప్రక్రియ ప్రారంభమైంది. సంగారెడ్డి జిల్లా ఇంద్రేశం మున్సిపాలిటీని బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. మొత్తం పదెనిమిది వార్డుల్లో బీఆర్ఎస్ తొమ్మిది, కాంగ్రెస్ నాలుగు, భారతీయ జనతా పార్టీ రెండు, స్వతంత్ర అభ్యర్థి ఒక స్థానం గెలుచుకున్నారు. స్వతంత్ర అభ్యర్థి మద్దతుతో బీఆర్ఎస్ ఆధిక్యం సాధించింది. ఇంద్రేశం మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా ప్రమీల, వైస్ ఛైర్మన్‌గా హరీశ్ రెడ్డి ఎన్నికయ్యారు. పఠాన్‌చెరు పరిధిలోని గడ్డపోతారం, గుమ్మడిదల, జిన్నారం, ఇస్నాపూర్, ఇంద్రేశం మున్సిపాలిటీలను బీఆర్ఎస్ దక్కించుకుంది. స్థానిక స్థాయిలో బీఆర్ఎస్ బలాన్ని ఈ ఫలితాలు ప్రతిబింబిస్తున్నాయని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. జనగామ మున్సిపాలిటీలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు సమానంగా పదహారు ఓట్లు రావడంతో లక్కీ డ్రా నిర్వహించారు. అదృష్టం కాంగ్రెస్ పార్టీని వరించింది. ఛైర్‌పర్సన్‌గా కాంగ్రెస్ అభ్యర్థి బాలమణి ఎన్నికయ్యారు. జనగామలో ముప్పై వార్డులకు గాను బీఆర్ఎస్ పదమూడు, కాంగ్రెస్ పన్నెండు, ఇతరులు ఐదు స్థానాలు గెలుచుకున్నారు. ఎక్స్‌ఆఫీషియో సభ్యులతో కలిపి మెజారిటీ సంఖ్య పదిహేడు కాగా, రెండు పార్టీలకు పదహారు మంది సభ్యుల చొప్పున మద్దతు లభించడంతో ఉత్కంఠ నెలకొంది. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీని బీఆర్ఎస్ దక్కించుకోగా, టేకు సుదర్శన్ రెడ్డి ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు. ఇల్లెందు మున్సిపాలిటీని కాంగ్రెస్ కైవసం చేసుకుని దొడ్డ కిరణ్ మిత్రను ఛైర్మన్‌గా ఎన్నుకుంది. తొర్రూరు మున్సిపాలిటీలో పదహారు వార్డులకు గాను బీఆర్ఎస్ తొమ్మిది, కాంగ్రెస్ ఏడు గెలుచుకున్నప్పటికీ ఓటింగ్‌లో సమాన ఓట్లు రావడంతో లక్కీ డ్రాలో కాంగ్రెస్ విజయం సాధించింది. నిన్న కోరం లేకపోవడంతో జనగామ, తొర్రూరు, ఇల్లెందు, సుల్తానాబాద్, ఇబ్రహీంపట్నం, కాగజ్‌నగర్, క్యాతనపల్లి, ఖానాపూర్, జహీరాబాద్, ఇంద్రేశం, డోర్నకల్ మున్సిపాలిటీల్లో ఎన్నికలు వాయిదా



పడ్డాయి. ఎక్స్‌ఆఫీషియో సభ్యులతో కలిపి మెజారిటీ సంఖ్య పదిహేడు కాగా, రెండు పార్టీలకు పదహారు మంది సభ్యుల చొప్పున మద్దతు లభించడంతో ఉత్కంఠ నెలకొంది. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీని బీఆర్ఎస్ దక్కించుకోగా, టేకు సుదర్శన్ రెడ్డి ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు. ఇల్లెందు మున్సిపాలిటీని కాంగ్రెస్ కైవసం చేసుకుని దొడ్డ కిరణ్ మిత్రను ఛైర్మన్‌గా ఎన్నుకుంది. దీంతో ఈరోజు పలు చోట్ల ఛైర్‌పర్సన్ ఎన్నికలు ఉత్కంఠభరితంగా కొనసాగుతున్నాయి.

## ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

ఫిబ్రవరి 18 (పల్లె వెలుగు):



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఆర్టీసీ కార్మికుల ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని టీఎంయూ రాష్ట్ర చీఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ బుడిగ మల్లయ్య, టీఎంయూ రాష్ట్ర కార్యదర్శి సుంకర శ్రీనివాస్, గౌరోజు అంజయ్య అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రం ఆర్టీసీ డిపో ముందు చలో సెక్రటేరియట్ పోస్టర్ ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న ఇంతవరకు ఆర్టీసీ కార్మికులను పట్టించుకోవడం లేదని అన్నారు. గతంలో రాష్ట్ర జేఏసీ ఆధ్వర్యంలో సమ్మె చేద్దామని అనుకుంటే రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మీరు సమ్మె చేయడం వలన బస్సులు అగిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని మీ సమస్యలను మూడు నెలల్లో పరిష్కరిస్తామని సమ్మెను విరమింపచేయాలని అన్నారు. కానీ ఇంతవరకు ఆర్టీసీ కార్మికుల సమస్యలను పట్టించుకోలేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు ఫ్రీ బస్సు రావడం సంతోషకరమైన విషయమని అన్నారు. మీరు మేనిఫెస్టోలో పెట్టినవి ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని, ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులతో సమాన వేతనం ఇస్తామని, ఆర్టీసీలో కాంట్రాక్టు పద్ధతి ఉండదని, 2017 పే స్కేల్, 2021 పే స్కేల్ ఇస్తామని, ఆర్టీసీ కార్మికులు ఎవరైనా చనిపోతే వాళ్ల పిల్లలకు జాబులు ఇస్తామని ఇచ్చారు కానీ వారిని కూడా ప్రభుత్వ ఉద్యోగులు గుర్తించాలి కానీ ఇందులో ఏ హామీ కూడా అమలు చేయలేదని అన్నారు. ఈనెల 24 వ తారీఖున జేఏసీ ఆధ్వర్యంలో చలో సెక్రటేరియట్ కార్యక్రమానికి ఆర్టీసీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ రీసన్ కార్యదర్శి ఎస్ ఎస్ గౌడ్, సూర్యాపేట డిపో కార్యదర్శి మాచర్ల భాస్కర్, నాయకులు ఎండి గని, చెరుకు వెంకటయ్య, ఎం లక్ష్మయ్య, రమేష్, అలివేలు, సైదమ్మ, రాజేశ్వరి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌ను గ్రీన్ నెట్ జీరో సేవల హబ్‌గా అభివృద్ధి చేస్తాం: సీఎం

-క్యూర్ ప్రాంతాన్ని కాలుష్యరహిత కేంద్రంగా రూపుదిద్దడం
-తెలంగాణ రైజింగ్ దృష్టిలో ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యం
-గ్రీన్ ఎనర్జీ, మౌలిక సదుపాయాల సమన్వయంతో అభివృద్ధి
-సీఎం రేవంత్ రెడ్డి



ముంబై, 18 ఫిబ్రవరి
తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్‌ను గ్రీన్, నెట్ జీరో సేవల కేంద్రంగా అభివృద్ధి చేసి సుస్థిర పట్టణాభివృద్ధిలో హైదరాబాద్‌ను దేశానికి నమూనాగా నిలబెడతామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రకటించారు. ముంబై క్లైమెట్ వీక్ సదస్సులో పాల్గొన్న ఆయన, వాతావరణ మార్పు నుంచి వాతావరణ అత్యవసర పరిస్థితికి ప్రపంచం చేరుకుందని పేర్కొంటూ తక్షణ చర్యలు అవసరమని పిలుపునిచ్చారు. తెలంగాణ రైజింగ్ దృష్టిలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను రెండు వందల బిలియన్ డాలర్ల స్థాయి నుంచి రెండు వేల ముప్పై నాలుగుకు ఒక ట్రిలియన్ డాలర్లకు, రెండు వేల నలభై ఏడు నాటికి మూడు ట్రిలియన్ డాలర్లకు తీసుకెళ్లే లక్ష్యాన్ని వెల్లడించారు. నెట్ జీరో సాధన కోసం క్యూర్, ప్యూర్, రేర్ అనే మూడు జోన్ వ్యూహాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ చుట్టూ ఉన్న ఔటర్ రింగ్ రోడ్ పరిధిని క్యూర్‌గా ప్రకటించి, కాలుష్య కారక పరిశ్రమలు లేకుండా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. ప్రధాన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు గ్రీన్ ఎనర్జీతో అనుసంధానం అవుతాయని తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రైలు, ఎక్స్‌ప్రెస్ మార్గాలు, డ్రై పోర్టులు, కొత్త విమానాశ్రయ సదుపాయాలు, భరత్ ఫ్యూచర్ సిటీ, ముసి రివర్ ఫ్రంట్, సరస్సుల పునరుద్ధరణ, వరద నియంత్రణ వంటి ప్రాజెక్టులు సుస్థిరతకు ప్రాధాన్యం ఇస్తాయని వివరించారు. రాష్ట్రంలో గరిష్ట విద్యుత్ డిమాండ్ ముప్పై నాలుగు వేల మెగావాట్లకు చేరుతుందని అంచనా వేస్తున్నామని, ఇందులో దాదాపు పావు వంతు గ్రీన్ ఎనర్జీ నుంచే వస్తోందని తెలిపారు. ఆర్థిక వ్యవస్థ, పర్యావరణం, విద్య, నైపుణ్యాలు, శక్తి, ఉపాధి, వ్యవస్థాపకత మధ్య సమతుల్యత సాధిస్తూ తెలంగాణను సుస్థిర అభివృద్ధి నమూనాగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

# రంజాన్ మాస ప్రారంభ సందర్భంగా ముస్లింలకు కేసీఆర్ శుభాకాంక్షలు

-పవిత్ర ఉపవాస మాసానికి ఆధ్యాత్మిక శుభాకాంక్షలు
-గంగా జమున తహజీబ్‌కు హైదరాబాద్ ప్రతీక అన్న కేసీఆర్
-శాంతి, సామరస్యాలు మరింత పెరగాలని ఆకాంక్ష




హైదరాబాద్, 18 ఫిబ్రవరి-
పవిత్ర రంజాన్ మాసం ప్రారంభ దినం సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు బీఆర్ఎస్ అధినేత కే. చంద్రశేఖర్ రావు శు భాకాంక్షలు తెలిపారు. ఇస్లాం మతస్థులు అత్యంత పవిత్రంగా భావించే ఈ మాసం ఆధ్యాత్మికత, భక్తి, నియమ నిష్ఠలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. పవిత్ర ఉపవాస దీక్షలు, ప్రత్యేక ప్రార్థనలు, దైవభక్తితో సాగే రంజాన్ మాసంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంటుందని కేసీఆర్ అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం, ముఖ్యంగా హైదరాబాద్ నగరం గంగా జమున తహజీబ్‌కు ప్రతీకగా నిలుస్తుందని వ్యాఖ్యానించారు. రంజాన్ మాసం ప్రజల మధ్య శాంతి, సామరస్యాలు, సౌభ్రాతృత్వ భావనలు మరింత బలపడేలా చేయాలని ఆకాంక్షించారు. సమాజంలో ఐక్యత, పరస్పర గౌరవం పెంపొందాలని, దేవుని కృప ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు. రంజాన్ మాసం ఆత్మపరిశీలన, సేవా భావనకు దారితీసే పవిత్ర కాలమని పేర్కొంటూ, ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై ఉన్నతాధికారుల పరిశీలన

-నూకపెల్లి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల వద్ద మౌలిక సదుపాయాల సమీక్ష
-జగిత్యాల గాంధీనగర్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పరిశీలన
-గడువులోపు పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం

జగిత్యాల, 18 ఫిబ్రవరి
బుధవారం తొలుత నూకపెల్లి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణ ప్రాంతాన్ని తెలంగాణ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వి పి . గౌతమ్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్‌తో కలిసి పరిశీలించారు. లబ్ధిదారుల వివరాలు, అక్కడ ఏర్పాటు చేస్తున్న మౌలిక సదుపాయాలు, పాఠశాల స్థాపనపై తీసుకుంటున్న చర్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ నూకపెల్లి డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో లబ్ధిదారులకు అన్ని వసతులు సమకూరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదే ప్రాంతంలో పాఠశాల ఏర్పాటు కోసం తగిన స్థలం గుర్తించి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జగిత్యాల పట్టణం 15వ వార్డు గాంధీనగర్‌లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. మంజూరైన ఇళ్లను పూర్తిస్థాయిలో గ్రౌండింగ్ చేయాలని, నిర్మాణ పనులు ఎక్కడైనా వెనుకబడితే వేగవంతం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు అందజేస్తోందని, ఇటుక, కంకర తదితర నిర్మాణ సామాగ్రి ధరలు నియంత్రణలో ఉండేలా కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. ఇళ్ల నిర్మాణాలు ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని, దశల వారీగా బిల్లులు ఆధార్‌కు అనుసంధానించిన ఖాతాల్లో జమ



చేయబడతాయని తెలిపారు. లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసి గృహప్రవేశం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# శ్రీశైలంలో ఉగాది ఏర్పాట్లపై ఈవో శ్రీనివాసరావు సన్నాహక సమావేశం









శ్రీశైలం వచ్చెనెల మార్చి 16 నుంచి 20వ తేదీ వరకు ఉగాది మహోత్సవాలు

పల్లె వెలుగు శ్రీశైలం
5 రోజులపాటు జరగనున్న ఉగాది మహోత్సవాలు/ మార్చి 16 లోపు ఉగాది ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు ఈవో శ్రీనివాసరావు ఆదేశాలు. పాదయాత్రగా వచ్చే కన్నడ భక్తులకు అటవీ మార్గంలో, వైద్యం మంచినీటి పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఈవో శ్రీనివాసు రావు ఆదేశాలునంద్యాల జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలంలో వచ్చే నెల మార్చి 16 నుండి 20 తేది వరకు ఉగాది మహోత్సవాలు 5 రోజులు ఉగాది మహోత్సవాలను దేవస్థానం వైభవంగా జరపనుంది ఈ నేపథ్యంలో ఉగాది ఏర్పాట్లపై ఆలయ ఈవో శ్రీనివాసరావు పరిపాలన భవనంలో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు ఈ సమావేశంలో అన్ని విభాగాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు సమావేశంలో ఈవో శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉగాది మహోత్సవాలకు కన్నడ భక్తుల సౌకర్యార్థం చేపట్టిన ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తిచేయాలన్నారు కర్ణాటక, మహారాష్ట్రాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేస్తారని ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు భక్తుల సౌకర్యాల కల్పనలో అన్ని కోణాలలో జాగ్రత్తలు తీసుకోవాలని పాదయాత్ర మార్గంలో వెంకటాపురం నుండి కైలాసద్వారం వరకు త్రాగునీరు,వైద్యశిబిరాలు లోటు లేకుండా చూడాలన్నారు ఉత్సవాలకు వారంరోజుల ముందే క్షేత్రానికి అధిక సంఖ్యలో కన్నడ భక్తులు విచ్చేస్తారని శ్రీస్వామి,అమ్మవార్ల సౌకర్యవంతమైన దర్శనం కోసం క్యూలైన్లలో ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని, క్యూలైన్లలో భక్తులకు మంచినీరు,అల్పాహారం అందజేస్తుందలన్నారు క్షేత్రపరిధిలో పలు ప్రదేశాలలో పార్కింగ్ భక్తులు సేదతీరేందుకు జర్మన్ షెడ్లు, చలువ పందిళ్ళు ఏర్పాటు చేయాలన్నారు క్షేత్రపరిధిలో అన్నదాన శిబిరాలను నిర్వహించే స్వచ్ఛంద సేవా సంస్థలకు సహాయ సహాకారాలు అందించాలని ఆదేశించారు. క్షేత్రమంతటా విద్యుత్పాలంకరణ, పారిశుద్ధ్యం,వైద్యశిబిరాల ఏర్పాటు,మంచినీటి సరఫర, కన్నడ భాషలో సూచికబోర్డులు సమాచార కేంద్రాలు ముఖ్యంగా ఉత్సవాల సమయంలో పారశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధవహించాలని సంబంధిత అధికారులను ఈవో శ్రీనివాసరావు ఆదేశించారు.

# బాల్క సుమన్ అరెస్ట్‌పై కేటీఆర్ తీవ్ర విమర్శలు

-అక్రమ అరెస్ట్ అంటూ కాంగ్రెస్‌పై ధ్వజమెత్తిన కేటీఆర్
-క్యాతన్‌పల్లి మున్సిపాలిటీపై కుట్ర ఆరోపణ
-సుమన్‌ను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్



హైదరాబాద్, 18 ఫిబ్రవరి
బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను పోలీసులు అరెస్ట్ చేయడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి. రామారావు తీవ్రస్థాయిలో స్పందించారు. ఇది పూర్తిగా అక్రమ అరెస్ట్ అని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని మండిపడ్డారు. మంచిర్యాల జిల్లాలోని క్యాతన్‌పల్లి మున్సిపాలిటీని అడ్డదారుల్లో కైవసం చేసుకోవాలనే ఉద్దేశంతోనే ఈ కుట్రకు తెరలేపారని ఆరోపించారు. బీఆర్ఎస్‌కు స్పష్టమైన మెజారిటీ ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వివేక్ కలిసి దౌర్జన్యంగా దాన్ని చేజిక్కించుకోవాలని చూస్తున్నారని విమర్శించారు. ఈ కుట్రలో భాగంగానే సుమన్‌పై అక్రమ కేసులు బనాయించి అరెస్ట్ చేయించారని పేర్కొన్నారు. ప్రభుత్వ అప్రజాస్వామిక చర్యలకు వ్యతిరేకంగా క్యాతన్‌పల్లి ప్రజలు బంద్ పాటించినా ప్రభుత్వం స్పందించలేదని కేటీఆర్ అన్నారు. కొందరు పోలీసు అధికారులు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తమ వైఖరి మార్చుకోకపోతే భవిష్యత్తులో మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని, అప్పటికి కాంగ్రెస్ నేతలు చేసిన చర్యలకు సమాధానం చెప్పాల్సి వస్తుందని వ్యాఖ్యానించారు. అక్రమ కేసులో అరెస్ట్ చేసిన బాల్క సుమన్‌ను ప్రభుత్వం తక్షణమే బేషరతుగా విడుదల చేయాలని బీఆర్ఎస్ తరపున డిమాండ్ చేశారు.

# ఐబొమ్మ నిర్వాహకుడు ఇమంది రవి జైలు నుంచి విడుదల

-పైరసీ కేసులో షరతులతో కూడిన బెయిల్
-మూడు నెలల తర్వాత చంచల్‌గూడ జైలు నుంచి విడుదల
-కఠిన నిబంధనలు విధించిన హైకోర్టు

హైదరాబాద్, 18 ఫిబ్రవరి
తెలుగు సినిమా పైరసీకి కేంద్రంగా మారిన 'ఐబొమ్మ' వెబ్‌సైట్ నిర్వాహకుడు ఇమంది రవి చంచల్‌గూడ జైలు నుంచి విడుదలయ్యాడు. పైరసీ కేసులో అరెస్టయిన రవికి తెలంగాణ హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు




చేసిన నేపథ్యంలో ఆయన విడుదలయ్యారు. తెలుగు సినిమాలను అక్రమంగా వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తూ పైరసీకి పాల్పడినట్లు ఆరోపణలపై సైబర్ క్రైమ్ పోలీసులు గత నవంబరులో రవిని అరెస్టు చేశారు. విదేశాల నుంచి వెబ్‌సైట్ నిర్వహిస్తూ, బెట్టింగ్ యాప్‌ల ద్వారా భారీ మొత్తంలో ఆదాయం ఆర్జించినట్లు దర్యాప్తులో బయటపడింది. ఈ చర్యల వల్ల తెలుగు చిత్ర పరిశ్రమకు గణనీయమైన ఆర్థిక నష్టం వాటిల్లినట్లు ఫిర్యాదులు నమోదయ్యాయి. అరెస్టు అనంతరం రవి పలుమార్లు బెయిల్ కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ అనుకూల నిర్ణయం రాలేదు. అనంతరం హైకోర్టును ఆశ్రయించగా, జస్టిస్ కె. సుజాన నేతృత్వంలోని ధర్మాసనం పిటిషన్‌ను విచారించి బెయిల్ మంజూరు చేసింది. తొంభై రోజులకుపైగా జైలులో ఉన్నాడు, ఇంకా చార్జ్‌షీట్ దాఖలు కాలేదనే అంశాలను కోర్టు పరిగణనలోకి తీసుకుంది. అయితే, కోర్టు కఠిన షరతులు విధించింది. దేశం విడిచి వెళ్లరాదని, పాస్‌పోర్టును సమర్పించాలని ఆదేశించింది. ప్రతిరోజూ ఉదయం పదకొండు గంటలకు సీసీఎస్ పోలీసుల ఎదుట హాజరుకావాలని, సాక్షులను ప్రభావితం చేయవద్దని స్పష్టం చేసింది. షరతులు ఉల్లంఘిస్తే బెయిల్ రద్దు చేస్తామని హెచ్చరించింది. రవి విడుదలతో ఈ కేసు దర్యాప్తు తదుపరి దశ ఎలా ఉంటుందనేది ఆసక్తికరంగా మారింది.

# చరిత్ర సృష్టించిన జమ్ము-కాశ్మీర్

తొలిసారి రంజీ ట్రోఫీ ఫైనల్లోకి

జమ్మూ-కాశ్మీర్ క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది. దేశవాళీ రంజీట్రోఫీ ఫైనల్లోకి తొలిసారి ప్రవేశించింది. సెమీస్‌లో రెండుసార్లు చాంపియన్ బెంగాల్‌పై ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించింది. బెంగాల్ నిర్దేశించిన 126 పరుగుల లక్ష్యాన్ని జమ్మూ-కాశ్మీర్ సునాయాసంగా ఛేదించిన రంజీట్రోఫీ చరిత్రలో తొలిసారి ఫైనల్‌కు చేరింది.జమ్మూ-కాశ్మీర్ జట్టు విజయంలో అబ్దుల్ సమద్, అకీబ్ నబీ, వన్షాజ్ శర్మ కీలక పాత్ర పోషించారు. అబ్దుల్ సమ్ తొలి ఇన్నింగ్స్‌లో 82, రెండో ఇన్సింగ్‌లో 30 పరుగులు చేశాడు. ఇక నబీ మొత్తం 9 వికెట్లు తీసుకున్నాడు. రెండో ఇన్నింగ్స్‌లో వన్షాజ్ శర్మ అజేయంగా 43 పరుగులు చేశాడు.

# ఆదోనిలో వింత రాజకీయం -దొందు..దొందే

**ఆదోని (పల్లె వెలుగు):**
అధికారం ఉంటే ఎవరికి వారే యమునా తీరే దమ్ముంటే నిరూపించండి రాసిస్తా కలిస్తే కల్మషం ఉండదంట.. లేదంటే కబ్జా అని ఆరోపణ ఇదేం రాజకీయం గురు.. ఆదోనిలో వింత రాజకీయం నడుస్తుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వంలో అధికారాన్ని అడ్డుపెట్టుకొని అందిన కాటికి దోచి, వంకలు, పోరంబోకు స్థలాలు సైతం కబ్జా చేసి కోట్లు కొల్లగొట్టిన సంఘటనలు లేకపోలేదు. ఎవరు అధికారంలో ఉంటే వారు దొందు దొందే అన్న విధంగా ఉన్నప్పుడే ఇల్లు చక్కదిద్దుకోవాలి అనే కోణంలో రాజకీయ పార్టీల నాయకులు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నాయకులు కింద నుంచి పై స్థాయి వరకు వారికి తోచిన స్థాయిలో కబ్జాలు చేస్తూ పబ్బం గడుపుతూ కోట్లు గడిస్తూ వస్తున్నారు. అధికారం వారిదే ఉంటే ఇలాంటి కార్యక్రమాలకు ఎలాంటి డోకా ఉండదు. దేవుడు చిన్న చూపు చూసి పార్టీ అధికారం కోల్పోతే మాత్రం అప్పటి అధికారంలో ఉన్న నాయకులకు మాత్రం గడ్డుకాలం మొదలవుతుందని చెప్పవచ్చు. ఎందుకంటే అధికారంలో ఉన్నప్పుడు వీరి చేసిన అవినీతి అంతా ఇంత కాదు వీరి బాటలోనే మరల అధికారంలోకి వచ్చిన వారు కూడా మేం ఏమైనా తక్కువ మేము కూడా అధికారంలో ఉన్నాము కదా అని చాలా



సందర్భాల్లో ఈ విషయం కొనసాగుతూ వస్తుంది. గత వైసిపి ప్రభుత్వం లో కబ్జా చేసి ప్రభుత్వ భూములను కాజేశారని ప్రస్తుత కూటమి నాయకులు అయినా బిజెపి నాయకులు పట్టణ శివారంలోని ప్రభుత్వ భూమిలో అక్రమ లే అవుటును రద్దు చేయాలని నాయకులు అధికారులకు విన్నవించారు. సర్వే నెంబర్ 314 లో భూమి ప్రభుత్వ రికార్డల్ ప్రకారం రాస్తా పోరంబోకుగా నమోదయి ఉందని బిజెపి నాయకులు ఆరోపణలు చేశారు. కానీ అది ప్రభుత్వ భూమి కాదని, పోరంబోకు అసలే కాదని ఓ వైసీపీకి చెందిన నాయకుడు అక్కడే విలేకర్ల సమావేశంలో తెలపడం చర్చనీయాంశంగా మారిందని చెప్పవచ్చు. తాను అన్ని విధాలుగా సక్రమంగా ఉన్నందుకే కొనుగోలు చేశానని ఆ నాయకుడు పదేపదే చెప్తున్న కూడా అవేమీ పట్టించుకోని బిజెపి నాయకులు మమ్మల్ని కలిస్తే ఇవన్నీ ఏమి ఉండవు అని తనకు తెలిపినట్లు ఆ వైసిపి నాయకుడు ఆరోపించారు. ప్రభుత్వానికి సంబంధించిన భూములు కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుంది. కానీ స్వార్థం కోసం చేసే ఏ పనైనా కూడా ఎప్పటికైనా వ్యక్తమవుతుందన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాల్సిన అంశం ఎంతైనా ఉంది. నిజంగా ఇది ప్రభుత్వ భూమి లేదా పోరంబోకు స్థలం అయితే నిరూపిస్తే తాను ఇక్కడే ఎవరికి రాసి ఏమంటే వారికి రాసిస్తానని వైసిపి నాయకుడు బిజెపి నాయకులకు సవాల్ విసిరారు. తాము కోట్లు ఖర్చుపెట్టి భూములు కొనుగోలు చేసి ప్లాట్లు వేస్తే ఏమి తెలియకుండా వచ్చి ఈ విధంగా తమపై బురద చల్లడం మంచి పద్ధతి కాదని ఆ నాయకుడు హెచ్చరించారు. బిజెపి నాయకులు కూడా అదే స్థాయిలో ఇది పోరంబోకు స్థలంగా తాము నిరూపిస్తామని సవాల్ ను స్వీకరించారు. కేవలం బిజెపి నాయకులు ఎలాంటి ఆధారాలు లేకుండా ఆరోపణ చేయడం మంచి పద్ధతి కాదని ఏదైనా ఉంటే తమను రాజకీయంగా ఎదుర్కోలే తప్ప ఇలా వ్యాపారాలపై ఆరోపణ చేయడం మానుకోవాలని హితవు పలికారు. ఆదోని నియోజకవర్గం లో ఈ తంతంగం చూసి ప్రజలు ఇదేం రాజకీయం గురు అని చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా ఏ పార్టీ నాయకులైనా కూడా అభివృద్ధిపై దృష్టి ఉంచి ప్రజలకు సేవ చేయాల్సిన అవసరం ఎంతైనా లేకపోలేదు.

# బిల్ గేట్స్ పై వైసిపి విమర్శలు సిగ్గుచేటు

## పారిశ్రామికవేత్తలపై విమర్శలు వైసిపి దివిజారుడుతనానికి నిదర్శనం విజయలక్ష్మి

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 18**
ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జగనేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు టౌన్ కమిటీ సూచనల మేరకు పట్టణ కోశాధికారి విజయలక్ష్మి మాట్లాడుతూ బిల్ గేట్స్ పై విమర్శలు చేసిన వైసిపి పై తీవ్రంగా మండిపడ్డారు. ప్రపంచ ధనికుడు మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్ రాష్ట్రాన్ని సందర్శించడం ప్రపంచ పారిశ్రామికవేత్తలందరూ ఆయన కదలికలను గమనించి రాబోయేటువంటి రోజుల్లో విదేశీ పట్టుబడులు భారీగా రాష్ట్రానికి వచ్చే అవకాశం ఉందని ముందు చూపుతో చంద్రబాబు ఆయన్ని ఆహ్వానించటం జీర్ణించుకోలేక వైసీపీ నాయకులు విమర్శలు చేయటం తగదని విజయలక్ష్మి హెచ్చరించారు. ఎం ఓ యు లు కూడా తెలియని వారు టీ ఖర్చులు సమోసా ఖర్చులు ప్రజలకు తెలపాలని ప్రెస్మీట్లు పెట్టడం వైసిపి



దిగుజారుడుతనానికి నిదర్శనం అని రాష్ట్ర ప్రజలు నవ్వుకుంటున్నారని విజయలక్ష్మి ఎద్దేవా చేశారు. రాష్ట్ర అభివృద్ధి కోసం సంక్షేమం కోసం పరిశ్రమలు పెట్టుబడుల కోసం ఏడు పదుల వయసులో కూడా అహర్నిశలు చంద్రబాబు కృషి చేస్తుంటే లోకేష్ బాబు విదేశీ పర్యటనల ద్వారా తెచ్చిన పరిశ్రమలను అడ్డుకొని కోర్టుల ద్వారా పిటిషన్లు వేయించి పారిశ్రామికవేత్తలను భయభ్రాంతులకు గురి చేస్తూ వైసిపి నాయకులు పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారని విజయలక్ష్మి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద ప్రాజెక్టులను విశాఖపట్నం ప్రాంతంలో తీసుకొనివచ్చి ఇరవై లక్షల ఉద్యోగాల కల్పనతో ప్రభుత్వం ముందుకు పోతుంటే వైసిపి నాయకులు అలజడలు సృష్టించి నిరుద్యోగుల నోట్లో మట్టి కొట్టడానికి ప్రయత్నం చేస్తున్నారని విజయలక్ష్మి తీవ్రంగా మండిపడ్డారు. వైసిపి వారి పార్టీ నాయకులకు పార్టీ భవిష్యత్తు అర్థం అయ్యిందని ఇక భవిష్యత్తులో కనుమరుగవుతుందని తెలిసే ఇలాంటి విమర్శలు చేస్తున్నారని విజయలక్ష్మి తెలిపారు. పారిశ్రామిక రంగం అంటే అప్పడాలు పచ్చళ్ళు రొయ్యలు పీతలు కాదని ఎద్దేవా చేశారు. ఐటి రంగంలో నాటి సైబరాబాద్ అభివృద్ధి ప్రదాత నేటి అమరావతిని కృషివలుడు చంద్రబాబు చేస్తున్న అభివృద్ధిని చూసి వైసిపి నాయకులు ఆనందించి అభినందించాలని విజయలక్ష్మి కొనియాడారు.

# ప్రభుత్వ భూముల అక్రమ ఫ్రీహోల్డ్‌ల రద్దుకు డిమాండ్

**ఆదోని (పల్లె వెలుగు):**
పట్టణ శివారులోని ప్రభుత్వ భూములను నిబంధనలకు విరుద్ధంగా ఫ్రీహోల్డ్ చేయడాన్ని వెంటనే రద్దు చేయాలని భారతీయ జనతా పార్టీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆదోని మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ విజయకృష్ణ, బీజేపీ ఆదోని నార్త్ మండల అధ్యక్షులు మహదేవ్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రామకృష్ణలు సంయుక్తంగా ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ శివారులోని శుక్రవారం పేట పర్వతపురం గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 314 భూమి ప్రభుత్వ రికార్డుల ప్రకారం 'రస్తా పోరంబోకు'గా నమోదై ఉందని తెలిపారు. అయితే గత పాలన కాలంలో అధికార పార్టీకి చెందిన ఓ వ్యక్తి, కొంతమంది అధికారుల



సహకారంతో తన బంధువుల పేర్లపై ఈ భూమిని అక్రమంగా ఫ్రీహోల్డ్ చేయించుకుని, రికార్డులు సృష్టించుకున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన అనంతరం, గతంలో అక్రమంగా ఫ్రీహోల్డ్ చేసిన ప్రభుత్వ భూములను తక్షణమే 'హోల్డ్'లో ఉంచాలని నారా చంద్రబాబు నాయుడు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని వారు గుర్తు చేశారు. అయితే ఆదేశాలను బేఖాతరు చేస్తూ, అనుమతులు లేకుండానే వెంచర్లు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు ఆందోళన కలిగిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం మారినా అక్రమ చర్యలు కొనసాగుతుండటంపై, వాటిని అడ్డుకోవాల్సిన రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవడం లేదని వారు విమర్శించారు. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని, అవసరమైతే ప్రజా ఉద్యమాలకు దిగుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ సురేష్‌తో పాటు మధుసూదన్ శర్మ, వీరేష్, శివరాజ్, తాయన్న, నాగార్జున, చంద్ర, కిరణ్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# కౌలు రైతుల కోసం కొత్త చట్టం చేయాలి

**(పల్లె వెలుగు):**
కౌలు రైతులను ఆదుకోవడానికి నూతన చట్టం చేయాలని కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.రాజశేఖర్, వల్లు రాబాబు డిమాండ్ చేశారు. ఈ నెల 23, 24 తేదీల్లో కలెక్టరేట్ వద్ద జరిగే దీక్షలకు సంబంధించిన కరపత్రాలు, పోస్టర్‌ను సంఘం నాయకత్వం బుధవారం స్థానిక సుందరయ్య భవన్‌లో ఆవిష్కరించింది. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ డబ్బులు రూ.20 వేలు రెండు దఫాలుగా వేస్తామని చెప్పి నేటికీ పైసా కూడా వేయలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం వేస్తున్న పిఎం ఫసల్ బీమా గత 10 సంవత్సరాల నుంచి రూ.6 వేలు మించి ఇవ్వడం లేదని, సాగు ఖర్చులు పెరిగిపోతున్న పైసా పెంచలేదని అన్నారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి అప్పారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో కౌలు వ్యవసాయం 80 శాతం పైబడి సాగవుతుందని, వారికి జిల్లా వ్యవసాయ రుణ ప్రణాళికలో ఇస్తున్న అప్పు రూ.4 వేలు కోట్లలో కేవలం రూ.150 కోట్లు మాత్రమే కౌలు రైతులకు ఇచ్చారన్నారు. ఎన్నికల్లో కూటమి అధికారంలోకి వస్తే కౌలు రైతును ఆదుకుంటామని రుణాలు ఇస్తామని, ఇన్ పుట్ ఇస్తామని హామీలు గుప్పించి రెండు సంవత్సరాల తరువాత పట్టించుకో కుండా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు వి.చంద్రరావు, ఎడ్ల కృష్ణార్జున, నులుకర్తి వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.



# దేశానికి సత్యాన్వేషకులు కావాలి



"సత్యం ఎప్పటికైనా సత్యమే. మెజార్టీ ప్రజలు నమ్మటం లేదు కదా అని సత్యం తన స్వభావాన్ని మార్చుకోదుడనన్ను చంపితే నాకంటే మీరే ఎక్కువ బాధపడతారు..ఎందుకంటే భవిష్యత్తులో నేను చెప్పిన విషయం వాస్తవమని తెలుసుకుంటారు". అని చెప్పిన బ్రూనోని 1600 సంవత్సరం ఫిబ్రవరి 17న సజీవ దహనం చేశారు. రెండవ శతాబ్దంలో టాలమి చెప్పిన భూకేంద్ర సిద్ధాంతం సరికాదని, 16వ శతాబ్దంలో కోపర్నికస్ సూర్య కేంద్ర సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. దీనిని ప్రచారం చేసినందుకు ఆ రోజున పాలకులుడభూకేంద్ర సిద్ధాంతమే వాస్తవమని, సూర్య కేంద్ర సిద్ధాంతం తప్పు అని చెప్పాలనిడఅత్యంత కఠిన కారాగార శిక్ష విధించినా వాస్తవం ఎప్పుడు వాస్తవంగానే ఉంటుంది. సూర్యుడు చుట్టూ భూ గ్రహం తోపాటు మిగిలిన గ్రహాలు తిరుగు తున్నాయని, పగలు, రాత్రి, కాలాలు దీనివల్లే ఏర్పడతాయని నిరూపించాడు బ్రూనో. అయినా ఆ నాటి పాలకులు సూర్యకేంద్ర సిద్ధాంతాన్ని ప్రచారం చేసిన వారిని బహిరంగంగా సజీవ దహనం చేశారు. 39 సంవత్సరాల తర్వాత చేసింది తప్పు అని భావించిన ఇటలీ ప్రభుత్వంఎక్కడైతే బ్రూనోని సజీవ దహనం చేశారో అక్కడే స్మారక చిహ్నం ఏర్పాటు చేసింది. తమకు తెలియని కాలంలో మానవ సమాజంలో కొన్ని నమ్మకాలను విశ్వాసాలను ఏర్పరుచుకుని ఉండొచ్చు. కాలక్రమంలో పరిశీలన, ప్రయోగాల వల్ల ఆ నమ్మకాలు, విశ్వాసాలు తప్పని నిరూపితం అవుతాయి. రుజువైన సత్యాలను, ధర్మాలను సాంప్రదాయాల పేరుతో తిరస్కరించే శక్తులు అప్పుడు ఇప్పుడు ఉంటాయి. వాటిని ఎదుర్కొని నిరూపణ అయిన అంశాలు ముందుకు తీసుకు వెళ్ళగలిగితేనే సమాజం పురోగమిస్తుంది. లేకుంటే మధ్యాయుగాల అజ్ఞాన భావజాలంలోకి వెళ్లి పెత్తందారులే రాజ్యమేలే పరిస్థితులు ఉంటాయి. ఏ కాలంలోనైనా యువతకు ప్రశ్నించడం నేర్పుతున్నాడని సోక్రటీస్‌కి విషమిచ్చి చంపారు. గణిత పరిశోధనలు ఆపలేదని ఆర్కిమెడిస్‌ను చంపారు. సూర్యకేంద్ర సిద్ధాంతాన్ని అంగీకరించినందుకు గెలీలియోని జైల్లోనే చనిపోయేట్లు చేశారు. పరిణామక్రమ సిద్ధాంతాన్ని ప్రతిపాదించి దానిని వాస్తవం అని చెప్పినందుకు డార్విన్‌ని జైలు పాలు చేసి అవమానానికి గురి చేశారు. భౌతిక శక్తులు తప్ప మరే అతీత శక్తులు లేవని చెప్పిన భారతీయ మొట్టమొదటి భౌతిక వాదులు చార్వాకులను భౌతికంగా సంహరించారు. సతీసహగమన ఆచారాన్ని వ్యతిరేకించిన రాజా రామ్మోహన్‌రాయ్‌కి అవమానాలు తప్పలేదు. మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా ఉద్యమించిన కందుకూరి, గురజాడ లకు ఎదురు దాడి తప్పలేదు. స్త్రీ విద్య కోసం మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా మొట్టమొదటిగా ఘర్షణపడిన జ్యోతిబా పూలే, సావిత్రీబాయి పూలేకి అవమానాలు తప్పలేదు. కుల వివక్షతను ప్రశ్నించిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పెరియార్ రామస్వామి, నారాయణగురు లను ఎన్నో ఇబ్బందులకు, అవమానాలకు గురిజేశారు. పేరులో కులాన్ని తొలగించుకుని సమ సమాజం కోసం జీవితాంతం పని చేసిన పుచ్చలపల్లి సుందరయ్య లాంటి వారు అవరోధాలను ఎదుర్కొన్నారు. స్వాతంత్ర్యోద్యమంలో ప్రాణ త్యాగం చేసిన భగత్ సింగ్ నుంచి తెలంగాణ సాయుధ పోరాటంలో బందూకు పట్టిన చాకలి ఐలమ్మ వరకు, అహింసా సిద్ధాంతం అమలుచేసిన మహాత్మా గాంధీ నుండి అడవి పుత్రుల హక్కుల కోసం పని చేసిన అల్లూరి వరకు హింసించారు. భౌతికంగా చంపారు. వేమన, గుర్రం జాషువా లాంటి వారిని ఇబ్బందులకు గురిచేశారు. ఏ సమాజంలోనైనా, ఏ కాలంలోనైనా అభ్యుదయ భావజాలం సమాజ పురోగమనానికి దోహదపడే భావాలను అణగదొక్కటం కోసం పాలక వర్గాలు నిరంతరం ప్రయత్నం చేస్తూనే ఉన్నాయి. అభ్యుదయ భావజాలం వాస్తవమని తర్వాత కాలంలో ఆ అంశాలను వ్యతిరేకించిన వాళ్ళు సైతం అమలు చేయాల్సిన పరిస్థితులు, ఆచరించాల్సిన సందర్భాలే ఉన్నాయనేది మనం గమనించాలి. సత్యాలు చెప్పారని, ప్రచారం చేశారని ప్రస్తుత కాలంలో కూడా నరేంద్ర దబోల్కర్, గోవింద పన్సారే, కల్బుర్గి లాంటి వారిని దారుణంగా చంపారు. కాలం ఏదైనా అశాస్త్రీయ భావజాలం తప్పని చెప్పిన వారిని హింసించటమేగాక, ప్రాణాలు తీయడానికి కూడా తెగబడుతున్నారు. అయితే మనుషుల్ని భౌతికంగా చంపొచ్చుగాని, వారి అభ్యుదయ భావజాలాన్ని లేకుండా చేయడం ఎవరి తరం కాదు. నిర్భయంగా సత్యం చెప్పే వారి సంఖ్య పెరగాలి. నిజాన్ని నిర్భయంగా చెప్పే తరం తయారు కావాలి. ప్రశ్నించే గొంతుకుల సంఖ్య పెరగాలి. తప్పును తప్పని చెప్పి అశాస్త్రీయతను తూలనాడి శాస్త్రీయత వైపు ప్రజలను, అభ్యుదయం వైపు సమాజాన్ని తీసుకువెళ్లే మానవత్వం వున్న నాయకత్వం కావాలి. కోపర్నికస్, బ్రూనో, మార్క్స్, బుద్ధుడు, ఆర్యభట్ట, స్వామి వివేకానంద, జ్యోతిరావు, సావిత్రి పూలే, అంబేద్కర్ లాంటి సత్య శోధకులు, చార్వాకులు లాంటి ప్రశ్నించే ఆచరణాత్మక అభ్యుదయ వాదులు కావాలి. భారత రాజ్యాంగ ధర్మం అమలుచేసే పాలకులు కావాలి. పాఠశాలలోనే సత్యాన్వేషకులు తయారయ్యే బాధ్యతను ఉపాధ్యాయులు తీసుకోవాలి. వేమన శతకాలు, గుర్రం జాషువా పద్యాలు, సుమతీ శతకాలు, కందుకూరి, గురజాడ వెలుగు బాటలు కావాలి. సోక్రటీస్ చెప్పినట్లు "ప్రపంచాన్ని ప్రశ్నించడం ద్వారానే నేర్చుకుంటారు. వేమన, గుర్రం జాషువా లాంటి వారిని ఇబ్బందులకు గురిచేశారు. ఏ సమాజంలోనైనా, ఏ కాలంలోనైనా అభ్యుదయ భావజాలం సమాజ పురోగమనానికి దోహదపడే భావాలను అణగదొక్కటం కోసం పాలక వర్గాలు నిరంతరం ప్రయత్నం చేస్తూనే ఉన్నాయి. పరిశోధనల పట్ల జిజ్ఞాస నూతన ఆవిష్కరణలకు దోహదపడుతుంది". రక్త ప్రసరణకు ఆక్సిజన్ ఎంత అవసరమోడజీవ మనుగడకు, సామాజిక మార్పు కోసం సత్యాన్వేషకులు అంత అవసరం.స్వాతంత్ర్యోద్యమంలో ప్రాణ త్యాగం చేసిన భగత్ సింగ్ నుంచి తెలంగాణ సాయుధ పోరాటంలో బందూకు పట్టిన చాకలి ఐలమ్మ వరకు, అహింసా సిద్ధాంతం అమలుచేసిన మహాత్మా గాంధీ నుండి అడవి పుత్రుల హక్కుల కోసం పని చేసిన అల్లూరి వరకు హింసించారు. భౌతికంగా చంపారు.

# సూపర్-8 షెడ్యూల్ ఇదే

**-21 నుంచి సూపర్-8 మ్యాచ్‌లు**

(పల్లె వెలుగు):



ఐసిసి టి20 ప్రపంచకప్ లీగ్ మ్యాచ్‌లు ముగిసేందుకు మరో రెండ్రోజులు సమయం ఉన్నా.. సూపర్-8కు చేరే జట్లేవో తేలిపోయాయి. గ్రూప్ దశలో మూడు మ్యాచ్‌లు ముగిసేసరికే దాదాపుగా అన్ని సూపర్-8 బెర్త్‌లు ఖరారు కాగా.. బుధవారం జరిగిన లీగ్ మ్యాచ్‌లో పాకిస్తాన్ జట్టు నమీబియాను ఓడించి సూపర్-8కు చేరిన చివరి జట్టుగా నిలిచింది. 20 జట్లతో ప్రారంభమైన ఈ మెగా టోర్నమెంట్ దాదాపు 12జట్లు లీగ్ దశలోనే నిష్క్రమించగా.. సూపర్ 8 దశకు 8జట్లు చేరాయి. ఈ ఎనిమిది జట్లను గ్రూప్-1, గ్రూప్-2గా విభజించగా.. ప్రతి గ్రూప్‌లో టాప్-2లో నిలిచిన జట్లు సెమీఫైనల్స్‌లో తలపడతాయి. ఈ ఎనిమిది జట్లను నాలుగు చొప్పున రెండు గ్రూపులుగా విభజించారు. గ్రూప్-1లో భారత్, వెస్టిండీస్, జింబాబ్వే, దక్షిణాఫ్రికా, గ్రూప్-2లో పాకిస్తాన్, ఇంగ్లండ్, శ్రీలంక, న్యూజిలాండ్ జట్లు ఉన్నాయి. 21 నుంచి మార్చి 1 వరకు భారత్, శ్రీలంక వేదికలుగా ఈ కీలక మ్యాచ్‌లు జరగనున్నాయి. డిఫెండింగ్ ఛాంపియన్‌గా భారత్ ఈ దశలోకి అడుగుపెడుతుండగాడ వెస్టిండీస్, ఇంగ్లండ్, పాకిస్థాన్, శ్రీలంక జట్లకు కూడా టైటిల్ గెలిచిన అనుభవం ఉంది. దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్ జట్లు నిలకడగా రాణిస్తూ ఎప్పటిలాగే బలమైన పోటీదారులుగా ఉన్నాయి. ఈ టోర్నీలో అనూహ్య ప్రదర్శనతో అందరి దృష్టిని ఆకర్షించిన జింబాబ్వే కూడా ఈసారి సూపర్-8లో అదృష్టాన్ని పరీక్షించుకోనుంది.

## సహకార సంఘ ఉద్యోగులు రిలే దీక్షలు



(పల్లె వెలుగు):ఫిబ్రవరి 17

జగ్గంపేట తమ డిమాండ్ల పరిష్కరించాలని కోరుతూ కోసం సహకార సంఘ ఉద్యోగులు స్థానిక సొసైటీ వద్ద బుధవారం రిలే నిరహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024 వేతన సవరణను వెంటనే అమలు చేయాలని, జిఒ 36 ను అమలులోకి తీసుకురావాలని, రిటైర్మెంట్ వయసును 62 సంవత్సరాలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజపూడి, జగ్గంపేట, పి.నాయకం పల్లి, జడ్.రాగంపేట ఉద్యోగులు పాల్గొన్నారు. యు.కొత్తపల్లి మండలంలోని పలు సహకార సంఘాల ఉద్యోగులు కొత్తపల్లి సొసైటీ బ్యాంకు ఎదురుగా నిరసన దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సహకార సొసైటీ యూనియన్ అధ్యక్షులు గుండ్ర కామేశ్వరరావు మాట్లాడుతూ తమ సహకార సంఘాల ఉద్యోగస్తులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ సిఇఒలు అబ్బిరెడ్డి గోవిందరాయుడు, యాతం వీరవెంకటసత్యనారాయణ, అరవ రామమోహన రావు, కొర్ర రాజు, సాదరబోయిన నరసరాజు, తదితరులు పాల్గొన్నారు. పిఠాపురం: స్థానిక డిసిసిబి బ్రాంచ్ కార్యాలయం వద్ద పిఎసిఎస్ ఉద్యోగులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అంబటి సూర్యనారాయణరెడ్డి మాట్లాడారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం బ్రాంచ్ మేనేజర్ మహేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఇఒలు కెవి.రాఘవ, రాంబాబు, సత్యనారాయణ, వీరభద్రరావు, ఈశ్వరుడు, కామేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## భారత ఎఐ ప్రయాణంలో గూగుల్ భాగస్వామ్యం

**సుందర్ పిచాయ్ వెల్లడి**

(పల్లె వెలుగు):




కృత్రిమ మేధ (ఎఐ) వినియోగంతో రాబోయే కొన్నేళ్లలో భారత్ మెరుగైన ప్రగతి సాధిస్తుందని.. ఈ ప్రయాణంలో గూగుల్ ఒక కీలక భాగస్వామిగా ఉండాలనుకుంటోందని ఆల్ఫాబెట్ సిఇఒ సుందర్ పిచాయ్ పేర్కొన్నారు. ఢిల్లీలో జరుగుతున్న అంతర్జాతీయ ఎఐ సదస్సులో పాల్గొనేందుకు పిచాయ్ భారత్ చేరుకున్నారు. దేశంలో ఎఐ మౌలిక సదుపాయాల కల్పన కోసం భారీ పెట్టుబడులు పెట్టనున్నట్లు వెల్లడించారు. ఇందులో భాగంగా రిలయన్స్ జియోతో కలిసి క్లౌడ్ రీజియన్‌ను స్థాపించడంతో పాటు, రాజస్థాన్‌లో 150 మెగావాట్ల పునరుత్పాదక శక్తి ప్రాజెక్టులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే డేటా సెంటర్ల విస్తరణ కోసం అదానీ, క్లీన్‌మాక్స్ వంటి సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నామన్నారు.

# పత్తి రైతులు, పరిశ్రమకు ముప్పు మోడీ-ట్రంప్ ఒప్పందం

(పల్లె వెలుగు):

అమెరికా మన దేశంతో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం మన ఎగుమతులపై 18శాతం దిగుమతి పన్ను విధిస్తారు. అదే బంగ్లాదేశ్‌తో చేసుకున్న అవగాహన ప్రకారం దిగుమతి చేసుకొనే దుస్తులపై అమెరికా ఎలాంటి పన్ను విధించదు. ఈ అంశం మన దేశ వస్త్రపరిశ్రమ,వాణిజ్యవేత్తలలో ఆందోళనకు గురిచేసింది. దాంతో కేంద్ర మంత్రి రంగంలోకి దిగారు.మనకూ అలాంటి సౌకర్యం ఉందన్నారు. ఉంటే అమెరికా జారీ చేసిన ప్రకటనలో ఆ వివరం ఎందుకు లేదు! అదంతే, మనకా రాయితీ ఎలా వస్తుందంటే మనం కూడా అమెరికా పత్తి దిగుమతి చేసుకుంటే ఎలాంటి పన్నులూ ఉండవని, ఈ అంశాన్ని సంతకాల సమయానికి ఒప్పందంలో భాగంగా చేర్చుతామని చెప్పారు. ఖాళీ చెక్కు మీద సంతకం చేసినపుడు ఎంతమొత్తమైనా రాసుకోవచ్చు. అమెరికాతో అలాంటి అవగాహనకు వచ్చినందున ఇంకా ఇలాంటి వాటిని మరెన్నింటిని చేర్చుతారో! ఆ నిబంధన రైతాంగానికి నష్టం కదా అంటే కాదని సెలవిచ్చారు. ఎందుకటా, అమెరికాలో పత్తి పరిమితంగానే పండుతుంది గనుక అన్నారు. ఎప్పటికెయ్యది అప్పటికా మాటలాడి తప్పించుకు తిరిగేందుకు చూస్తున్నారు గనుకనే అడుగడుగునా అనుమానించాల్సిందే. ప్రపంచ పత్తి ఉత్పత్తి వివరాలను చూస్తే చైనాలో 7.5, భారత్‌లో 5.1, బ్రెజిల్ 4.1, అమెరికాలో 3, పాకిస్తాన్‌లో 1.1 మిలియన్ టన్నుల పత్తి పండిందని 2025 అంచనా. బ్రెజిల్‌లో ప్రతి మనిషికి 0.19మి.ట, అమెరికాలో 0.088, చైనాలో 0.052, మన దేశంలో 0.032 మి.టన్నులు ఉంది. ఈ వివరాలన్నీ తెలియకుండానే గోయల్ అమాత్యగిరీ వెలగ బెడుతున్నారని అనుకోవాలా? 2024 వివరాల ప్రకారం ప్రపంచంలో 90 లక్షల టన్నుల ఎగుమతి జరగ్గా బ్రెజిల్ 27.74, అమెరికా 24.91, మన దేశం 4.65 లక్షల టన్నులు ఎగుమతి చేసింది. రెండవ స్థానంలో ఉన్న మనం అంత తక్కువ, నాలుగవదిగా ఉన్న అమెరికా అంత ఎక్కువ ఎందుకు ఎగుమతి చేస్తున్నట్లు! మనకంటే ఎక్కువగా పండిస్తున్నప్పటికీ చైనా ఎందుకు దిగుమతి చేసుకొంటోందంటే అక్కడ వస్త్ర పరిశ్రమకు అవసరం, తద్వారా విదేశాలకు ఎగుమతి చేసి లబ్ధి పొందుతోంది. మన దేశంలో ఐదు కోట్లకు పైగా కదుళ్ళ (స్పిండిళ్లు) ఉండగా చైనా పది కోట్లు కలిగి ఉంది, వాటితో అక్కడి జనాభాకు పని కల్పిస్తోంది. అమెరికాతో వాణిజ్య ఒప్పందంతో నిమిత్తం లేకుండానే పిలుపులు ఇచ్చిన మన మేకిన్, మేడిన్ ఇండియా, ఆత్మనిర్భర భారత్ సంగతేమిటి? ఒక మౌలిక ప్రశ్న ఏమంటే వస్త్ర ఎగుమతులకు నిజంగా అంత అవకాశం ఉంటే మోడీ సర్కార్ 12 సంవత్సరాలపాటు అలాంటి ఒప్పందాలను ఎందుకు చేసుకోలేదు? లక్షలాది మందికి ఉపాధి ఎందుకు కల్పించలేదు ? మన రైతాంగం, పరిశ్రమ బంగ్లాదేశ్ గురించి ఎందుకు భయపడాలి? బంగ్లాదేశ్ ప్రధాన ఉత్పత్తి వస్త్రాలు, రెడీమేడ్ దుస్తులు. అక్కడ పత్తి పెద్దగా పండదు, దిగుమతి చేసుకోవాల్సిందే. ప్రస్తుతం ప్రపంచంలో అదే ఎక్కువగా ఇతర దేశాల నుంచి తెచ్చుకుంటున్నది. వస్త్ర ఉత్పత్తులతో చైనా, భారత్, వియత్నాం వంటి దేశాలను సవాలు చేస్తున్నది.

తాజా ఒప్పందం ప్రకారం అమెరికా నుంచి నూలు, పత్తి దిగుమతి చేసుకొని దుస్తులను తమకు ఎగుమతి చేస్తే ఎలాంటి పన్నులు ఉండవు అన్న వెసులుబాటు అమెరికా కల్పించింది. నిజానికి అది తమ పత్తి కొనుగోలు చేయాలనే షరతును రుద్దింది. ఒక దశలో షేక్ హసీనా పదవీచ్యుతురాలు గాకముందు మన పత్తి, నూలు ఎగుమతుల్లో 70 శాతం బంగ్లాదేశ్‌కే జరిగాయి. పైకి ఎన్ని చెప్పినప్పటికీ ఇప్పుడు అక్కడ మనకు వ్యతిరేకమైన బిఎన్‌పి అధికారానికి వచ్చింది. అక్కడి నుంచి అమెరికాకు ఎగుమతి చేసే రెడీమేడ్ దుస్తులలో 70 శాతం అమెరికా ముడి సరకులే+ ఉంటే ఎలాంటి దిగుమతి పన్ను ఉండదు. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం పత్తి సంవత్సరం 2025-26 (అక్టోబరు నుంచి సెప్టెంబరు వరకు) బంగ్లాదేశ్ 84 లక్షల బేళ్ల పత్తి దిగుమతి చేసుకోవాలని నిర్ణయించింది. బ్రెజిల్ నుంచి 19 (22 శాతం) భారత్ 14 (15 శాతం) బెనిన్ 10.6, కామెరూన్ 6.2, అమెరికా, ఆస్ట్రేలియాల నుంచి 5.95 లక్షల బేళ్ల వంతున దిగుమతి చేసుకోవాలని తలపెట్టింది. ఇప్పుడు తాజా ఒప్పందంతో అమెరికా నుంచి దిగుమతులు భారీగా పెరుగుతాయని భావిస్తున్నారు. మన పత్తి కంటే అమెరికా సరకు రేట్లు తక్కువ, ఎందుకని? 2026లో ఒక పౌను (453 గ్రాములు) దూదికి ప్రభుత్వ సాయంగా 55 సెంట్లు, మన నగదులో రూ.50 ఇస్తుంది. అంత మొత్తం సబ్సిడీ పొందుతున్న తరువాత ప్రపంచానికి చౌకధరలకు పత్తి ఎగుమతులు చేయకుండా ఎలా ఉంటుంది. పైసా పైసా లాభాన్ని లెక్క వేసుకొనేవారు అమెరికా పత్తికి ఎగబడరా? బంగ్లాదేశీయులు దూరంగా ఉంటారా? ట్రంప్ విధించిన పన్నులతో మన ఎగుమతిదారులు అమెరికన్లకు చౌకగా దుస్తులు అందించలేకపోతున్నారని, అచ్చే దిన్‌కు దూరం చేస్తున్నారనే 'జాలి గుండె'తో నరేంద్ర మోడీ సర్కార్ అక్కడి నుంచి దిగుమతి చేసుకొనే పత్తిపై 11 శాతం పన్ను తగ్గించింది. పొడవు పింజ పత్తిని మాత్రమే దిగుమతికి అనుమతించామంటారు. రెండు తెలుగు రాష్ట్రాలు, దక్షిణాదిన పండేది అదే గనుక మన రైతులకు క్వింటాకు వెయ్యి నుంచి రెండు వేల వరకు నష్టం వచ్చింది. అయితేనేం అమెరికన్లకు తక్కువ ధరలకు దుస్తులను అందించినందుకు మన బిజెపి నేతలు తమ భుజాలను తామే చరుచుకున్నారు. ఇప్పుడు కూడా అమెరికా నుంచి దిగుమతులు చేసుకోవాలని పియూష్ గోయల్ చెబుతున్నారు. అంటే ఈ ఏడాది కూడా పత్తి రైతుల నోట్లో మట్టి కొట్టేందుకు పూనుకున్నారు. ముందే చెప్పుకున్నట్లు పైకి చెబుతున్నది ఒకటి. లోపల జరుగుతున్నది మరొకటి. అమెరికా నుంచి పప్పుధాన్యాలను కూడా దిగుమతి చేసుంటారని ట్రంప్ యంత్రాంగం "వాస్తవాల పత్రం"లో చెప్పింది. మన రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం కావటంతో మాట మార్చింది. ఫిబ్రవరి పన్నెండు కార్మికుల సార్వత్రిక సమ్మె సందర్భంగా రైతులు మద్దతు ప్రకటించి నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అలాగే ఐదేళ్ల పాటు ప్రతి ఏటా వంద బిలియన్ డాలర్ల అమెరికన్ వస్తువులు, ఇంధనాన్ని కొనుగోలు చేసేందుకు భారత్ అంగీకరించినట్లు తొలుత చెప్పారు. తరువాత మాట మార్చి అంగీకారం కాదు వాంఛిస్తున్నదని సవరించారు. డిజిటల్ సేవలపై పన్నులు




ఎత్తివేసేందుకు మోడీ సర్కార్ అంగీకరించిందని తొలుత ప్రకటించారు. తరువాత దానికి సంబంధించిన పేరాను తొలగించారు. దాని బదులు డిజిటల్ వాణిజ్య సేవల గురించి సంప్రదింపులు జరిపేందుకు అంగీకరించిదని మార్చారు. ఇలా అమెరికా రోజుకొక మాట చెబుతున్నా మోడీ నోరు విప్పటం లేదు. ఇదేమని అడిగిన వారిని అభివృద్ధి నిరోధకులు, దేశ వ్యతిరేకులని ముద్ర వేస్తున్నారు. మార్చి నెలలో సంతకాలు జరుగుతాయని చెబుతున్న ఒప్పందంలో ఇంకెన్ని చేరుస్తారో, ఆ బంగ్లాదేశీయులు దూరంగా ఉంటారా? ట్రంప్ విధించిన పన్నులతో మన ఎగుమతిదారులు అమెరికన్లకు చౌకగా దుస్తులు అందించలేకపోతున్నారని, అచ్చే దిన్‌కు దూరం చేస్తున్నారనే 'జాలి గుండె'తో నరేంద్ర మోడీ సర్కార్ అక్కడి నుంచి దిగుమతి చేసుకొనే పత్తిపై 11 శాతం పన్ను తగ్గించింది. పొడవు పింజ పత్తిని మాత్రమే దిగుమతికి అనుమతించామంటారు. రెండు తెలుగు రాష్ట్రాలు, దక్షిణాదిన పండేది అదే గనుక మన రైతులకు క్వింటాకు వెయ్యి నుంచి రెండు వేల వరకు నష్టం వచ్చింది. అయితేనేం అమెరికన్లకు తక్కువ ధరలకు దుస్తులను అందించినందుకు మన బిజెపి నేతలు తమ భుజాలను తామే చరుచుకున్నారు. ఇప్పుడు కూడా అమెరికా నుంచి దిగుమతులు చేసుకోవాలని పియూష్ గోయల్ చెబుతున్నారు. అంటే ఈ ఏడాది కూడా పత్తి రైతుల నోట్లో మట్టి కొట్టేందుకు పూనుకున్నారు. ముందే చెప్పుకున్నట్లు పైకి చెబుతున్నది ఒకటి. లోపల జరుగుతున్నది మరొకటి. అమెరికా నుంచి పప్పుధాన్యాలను కూడా దిగుమతి చేసుంటారని ట్రంప్ యంత్రాంగం "వాస్తవాల పత్రం"లో చెప్పింది. మన రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం కావటంతో మాట మార్చింది. ఫిబ్రవరి పన్నెండు కార్మికుల సార్వత్రిక సమ్మె సందర్భంగా రైతులు మద్దతు ప్రకటించి నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అలాగే ఐదేళ్ల పాటు ప్రతి ఏటా వంద బిలియన్ డాలర్ల అమెరికన్ వస్తువులు, ఇంథనాన్ని కొనుగోలు చేసేందుకు భారత్ అంగీకరించినట్లు తొలుత చెప్పారు. తరువాత మాట మార్చి అంగీకారం కాదు వాంఛిస్తున్నదని సవరించారు. డిజిటల్ సేవలపై పన్నులు ఎత్తివేసేందుకు మోడీ సర్కార్ అంగీకరించిందని తొలుత ప్రకటించారు. తరువాత దానికి సంబంధించిన పేరాను తొలగించారు. దాని బదులు డిజిటల్ వాణిజ్య సేవల గురించి సంప్రదింపులు జరిపేందుకు అంగీకరించిదని మార్చారు.తరువాత చేర్చటానికి మరెన్ని షరతులకు అంగీకరిస్తారో, రైతాంగాన్ని ఎలా నట్టేట ముంచేందుకు చూస్తున్నారో తలచుకొంటే ఆందోళన కలుగుతోంది, జనం ఎలా

# వలస పాలనను తలపించే అసమాన ఒప్పందం

(పల్లె వెలుగు):

కొన్ని ప్రత్యేక అంశాలను వదిలేసినా, అమెరికా-భారత్ వాణిజ్య ఒప్పందంలో రెండు అసాధారణ లక్షణాలు ఉన్నాయి. వాటిని బట్టి అది అసమాన ఒప్పందం అని చెప్పగలం. గతంలో వలస పాలన రోజుల్లో తమ ప్రత్యక్ష పరిపాలనలో లేకుండా ఉండే మూడవ ప్రపంచ దేశాల మీద సామ్రాజ్యవాదులు బలవంతంగా రుద్దిన ఒప్పందాలను ఇది గుర్తుకు తెస్తోంది. అసలు ఒప్పందం పరిధిలోకి రాని సరుకులను మినహాయించితే, ఈ ఒప్పందం ప్రకారం భారతీయ సరుకుల మీద అమెరికా 18 శాతం సుంకాన్ని విధిస్తుంది. అదే అమెరికన్ సరుకుల మీద భారతదేశం సున్నా శాతం సుంకాన్ని విధిస్తుంది. ట్రంప్ చెప్పినది ఇదే. ఇంత తేడా ఉండే విధంగా ఒప్పందాన్ని కుదుర్చుకోవడం అంటేనే చాలా వికారం కలుగుతోంది. 'పొరుగు వాడిని అడుక్కు తినేలా చేసే విధానం' అమెరికా మన విషయంలో అనుసరిస్తున్నట్టు ఇప్పుడు మనం భావించాలి. ఈ విధానం ప్రకారం పొరుగుదేశంగా ఉన్న మనం 'అడుక్కు తినే' హోదాను అంగీకరిస్తున్నట్టు ఒప్పందం మీద సంతకం చేయాలన్నమాట! ఇక రెండవ అంశం: ఇప్పటి నుంచీ ఐదేళ్ళపాటు ప్రతీ ఏడూ 100 బిలియన్ల డాలర్ల (దాదాపు రూ.90,000 కోట్లు)కు తగ్గకుండా అమెరికన్ సరుకులను మన దేశం కొనుగోలు చేయాలి. బూర్జువా వర్గం అమితంగా ప్రేమించే 'స్వేచ్ఛా వాణిజ్య సిద్ధాంతం' ఇప్పుడేమైనట్టు? కొనుగోలు చేసేవారి అభీష్టాన్ని బట్టి




ఒక దేశపు కొనుగోలుదారులు మరొక దేశం నుండి కొనుగోలు చేసేందుకు స్వేచ్ఛ ఉంది అని ఆ సిద్ధాంతం చెప్తుంది. కాని దాన్ని పూర్తిగా ఉల్లంఘించి తన వద్ద నుండి తప్పనిసరిగా కొనుగోలు చేసి తీరాలంటూ ఒక దేశం మరొక దేశాన్ని నిర్బంధిస్తోంది. పైగా అటువంటి షరతు ఏదీ తనకు మాత్రం వర్తించకుండా వ్యవహరిస్తోంది. ఇప్పుడు అమెరికా భారతదేశం నుండి తప్పనిసరిగా కొనుగోలు చేయాలన్న షరతు ఏదీ ఈ ఒప్పందంలో లేదు. అంటే ఇది పూర్తిగా ఏకపక్షంగా ఉంది. అందుకే ఇది అసమాన ఒప్పందం అయింది. ఇంత అసమానతలున్నాయి గనుక ఈ ఒప్పందం ఖచ్చితంగా మనమీద రుద్దబడిన ఒప్పందమే. బిజెని నేతృత్వంలోని ప్రభుత్వం ఎన్ని డ్రామాలైనా ఆడవచ్చు గాని, ఈ ఒప్పందం మీద మన ప్రభుత్వం సంతకం పెట్టేలా దాని మెడలు వంచారన్నది మాత్రం స్పష్టం. ఇంత హీనంగా, ఒక అసమాన ఒప్పందం మీద మన ప్రభుత్వం సంతకం పెట్టడం అనేది స్వాతంత్ర్యం అనంతర కాలంలో ఇదే మొదటిసారి.

గత ప్రభుత్వాలేవీ ఇంతగా దిగజారిపోలేదు. ఇది మళ్ళీ వలసపాలనను గుర్తు చేస్తోంది. ఈ ఒప్పందం పర్యవసానాలు కొట్టవచ్చినట్టు కనిపిస్తున్న రెండు ముఖ్యమైన పర్యవసానాలు ఇలా ఉన్నాయి: మొదటిది: రష్యా నుండి చమురు తరలించుకుపోయే మరొక ఒప్పందం ఇది. అయితే ఈ సంపద మన దేశీయ చమురు కంపెనీల నుంచి తరలిపోయేది మాత్రం కాదు. ఇక వ్యవసాయ రంగానికి వస్తే, ఒప్పందం పరిధిలోకి బియ్యం, భారతదేశం నుండి తప్పనిసరిగా కొనుగోలు చేయాలన్న షరతు ఏదీ ఈ ఒప్పందంలో లేదు. అంటే ఇది పూర్తిగా ఏకపక్షంగా ఉంది. గోధుమ వంటి పంటలు రావు గనుక మన వ్యవసాయం దెబ్బ తినదని ప్రభుత్వం చెప్పుకుంటోంది. కాని ఈ రంగంలోని కొన్ని ప్రాధాన్యత గలిగిన పంటలు, ఉప ఉత్పత్తులు దెబ్బ తింటాయి. బహిరంగంగా చెప్పకపోయినా, వాణిజ్య మంత్రి ఈ విషయాన్ని అంగీకరించారు. యాపిల్, పత్తి, జీడి, బాదం వంటి పప్పులు, తాజా పండ్లు, ప్రాసెస్డ్ పండ్లు, సోయాబీన్ తైలం, వైన్ తదితర మద్యాలు, కోళ్ళకు, పశువులకు ఉపయోగించే మేత (మొక్కజొన్నలతో తయారు చేసేది), ఎర్రజొన్నలు వంటివి దిగుమతి చేసుకోడానికి ఒప్పందం కుదుర్చుకున్నారు. అందు వలన అమెరికన్ ఉత్పత్తులు స్వల్ప కాలంలోనే భారతీయ మార్కెట్‌లో గుత్తాధిపత్యం సాధించ గలుగుతాయి. జమ్ము, కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలు ప్రత్యేకించి బాగా నష్టపోతాయి.

# సర్దుకుపోవటమే మనకు శాపమా

**పల్లె వెలుగు**

మనం మోయలేని రీతిలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన వాణిజ్య సుంకాలు ఇటీవల ఎన్నడూ చూడని కష్టకాలాన్ని సృష్టించాయి. ఎక్కువ సంఖ్యలో శ్రామికులకు ఉపాధినిచ్చే అనేక రంగాలు అధిక సుంకాలతో సతమతమైపోయాయి. సుంకాల వ్యవహారాల్లో ఏర్పడిన విపత్కర పరిస్థితి ఎటు దారితీస్తోందోనన్న ఆందోళన అధికమైపోయింది. ప్రత్యక్ష విదేశీ పెట్టుబడులు, డిజిటల్ టెక్నాలజీలు, ఫార్మా, ఐటీరంగాలు, సైనికసహకారాలు, ఎగుమతులు మాత్రమేగాక ఇంకా అనేక విషయాల్లో అమెరికాపై ఆధారపడటం మూడున్నర దశాబ్దాల్లో మనకు విపరీతంగా పెరిగిపోయింది. మన దేశం అమెరికాకు డిజిటల్ కాలనీగా మారిపోతోందన్న వ్యాఖ్యలు ఈ మధ్య ఎక్కువవుతున్నాయి. ట్రంప్ యంత్రాంగం సృష్టించిన అనిశ్చితి, భారత్‌ను ఉద్దేశించి పలికిన చిన్నబుచ్చే మాటలు మనం అనుసరిస్తున్న విధానాలపై ఎన్నో ప్రశ్నలను లేవనెత్తాయి. ఈలోగా భారత్అమెరికా వాణిజ్య ఒప్పందం తెరమీదకు వచ్చింది. పాత ప్రశ్నలు చల్లారకముందే కొత్త ప్రశ్నలు తలెత్తాయి. వీటికి జవాబులివ్వలేక ప్రభుత్వం ఉక్కిరిబిక్కిరి అవుతోంది. ఎవరి దగ్గర నుంచి ఏది కొనాలి? దిగుమతులపై పన్నులెంత ఉండాలి? ఏ వస్తువులను దేశంలోకి అనుమతించాలి? అన్నవి ఒక దేశానికుండే స్వయంనిర్ణయాత్మక అధికారాలుగా, సార్వభౌమిక హక్కులుగా భావిస్తాం. వీటికి భంగం కలిగించే రీతిలో అమెరికాభారత్ వాణిజ్య ఒప్పందం ఉండబోతోందన్న విమర్శలను ఒకపట్టాన కొట్టేయలేని పరిస్థితే కనపడుతోంది. వాణిజ్య ఒప్పందానికి సంబంధించి భారత్ అంగీకరించిన షరతులు ఇవేనంటూ ట్రంప్ తన సోషల్ మీడియా 'ట్రూత్'లో ప్రకటించిన తర్వాత ఉపశమనంలేని ఉక్కపోత వాతావరణం నెలకొంది. ఒప్పందంలోని ఇబ్బందికర షరతుల నుంచే ఈ ఉక్కపోత వస్తోందని స్పష్టమవుతున్నా అది తాత్కాలికమేననీ, త్వరలో అంతా సర్దుకుపోతుందనీ, జరిగిందంతా మంచేననీ సమాధానపడటానికే ఎక్కువ ఆస్కారం ఉంది. దీనికి మూలం పాలకపార్టీ ఎప్పటి నుంచో నమ్మే భావాల్లో కూడా ఉంది. అన్ని కీలక నిర్ణయాలనూ ప్రభావితం చేస్తోన్న 10శాతం పైస్థాయి తరగతి ప్రజల మనస్తత్వం కూడా దానికి కారణమవుతోంది. మనకు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత అమెరికా అనుకూలతను ప్రదర్శించే రాజకీయపార్టీలు చాలా తక్కువగా ఉండేవి. వాటిల్లో ప్రధానమైంది జనసంఘ్ పార్టీ. ఈనాటి బీజేపీకి మాతృసంస్థ అయిన జనసంఘ్ అమెరికా అనుకూలతనే ఎక్కువగా ప్రదర్శించేది. ఆ దేశం అనుసరించే స్వేచ్ఛావాణిజ్య విధానాల్లాంటివే దేశంలో అమలుచేయాలని డిమాండు చేసేది. సామ్యవాద ఆదర్శాలనూ, విధానాలనూ విదేశీ సిద్ధాంతాలుగానూ, వాటితో దేశ సాంస్కృతిక జీవితానికి ప్రమాదం వస్తుందనీ ప్రకటించేది. రాజకీయ అవసరాల కోసం అమెరికా అనుకూలతను కొన్ని సందర్భాల్లో కొంత తగ్గించుకోటానికీ ప్రయత్నాలను చేసింది. సోషలిజానికీ, క్యాపిటలిజానికీ మధ్యేమార్గంగా ఉండే విధానాలనూ జనసంఘ్ నేతలు ప్రకటించారు. అవన్నీ పెద్ద ప్రభావాన్ని చూపలేదు. మందిర్‌మండల్ రాజకీయాలతో వాటి ప్రభావాలు పూర్తిగా తగ్గిపోయాయి. సరిగ్గా అప్పుడే దేశంలో సరళీకృత ఆర్థిక విధానాలు మొదలయ్యాయి. జనసంఘ్, బీజేపీలు ఎప్పటి నుంచో కోరుకున్న విధానాలను పీవీ నరసింహారావు నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చింది.

యుగయుగాలుగా భారతీయ సమాజాన్ని వేధిస్తున్న జాడ్యాన్ని కొంతైనా పరిష్కరించడం కోసం, ఉన్నత విద్యా రంగంలో దాని ప్రభావాన్ని తగ్గించేందుకోసం తీసుకొచ్చిన ఒక పాక్షిక చర్య–అందుకోసం సరికొత్త నిబంధనలు–వాటిపై భీకరమైన కుట్రపూరిత ప్రతికూలత–ఆ పైన ఒక ఆర్భాటానికి మీడియా ఇచ్చిన ఊపు! ఒక హంగామా. దాంతో ఆ చర్యలకు విఘాతం. అసలు ఆ ఆలోచనే వెనక్కు వెళ్లిపోవడం. ఉన్నత విద్యాసంస్థల్లో కుల వివక్షను ఎదుర్కొనేందుకు తీసుకొచ్చిన నూతన యుజిసి నిబంధనల వారం రోజుల కథను ఇలా వర్ణించవచ్చు. సుప్రీంకోర్టు ఈ నిబంధనలను జనవరి 29న నిలిపేసింది. మరో తేదీన వినాలని వాయిదా వేసింది. అప్పటి వరకూ 2012 నాటి నిబంధనలే కొనసాగించాలని ఆదేశించింది. ఈ నూతన నిబంధనలకు అనేక పరిమితులున్నాయి. అయినా ఉన్నత కులాల విద్యార్థులు, బిజెపి లోని కొన్ని శక్తులతో సహా పార్టీలు గగ్గోలు పెట్టిన తర్వాతనే అత్యున్నత న్యాయస్థానం రంగ ప్రవేశం చేసింది. మీడియా అయితే దీనిపై ఉన్మాద పూరితమైన ప్రచారం నడిపించింది. ఇంత వేగంగా ప్రతిస్పందన రావడం, వరుసగా ఘటనలు జరగడంబట్టి చూస్తే ఇదంతా ఒక పథకం ప్రకారం జరిగిన నాటకమేనని చాలా మంది భావించవలసి వచ్చింది. బిజెపి నుంచి బిఎస్‌పి వరకూ రాజకీయ పార్టీలు మల్లగుల్లాలు పడ్డాయి. మొదట నూతన నిబంధనలను అన్యమనస్కంగానే ఆహ్వానించాయి. తర్వాత కోర్టు ఇచ్చిన స్టేనూ ఇవి హర్షించాయి. ఆ స్టేతో కులీన వర్గాల ఆందోళన సద్దుమణిగింది. అన్నీ యథాతథంగా మామూలు స్థితికి చేరాయి. వివక్ష వికృతాలు. యుజిసి 2026 జనవరి 11న కొత్త నిబంధనలను ప్రకటించింది. అంతకు ముందు సుదీర్ఘమైన సంప్రదింపుల ప్రక్రియ కొంతవరకూ సుప్రీంకోర్టు అజమాయిషీలో కూడా జరిగింది. ఉన్నత విద్యాసంస్థల్లో సాగే తీవ్రమైన కుల వివక్షను అరికట్టడంలో అదివరకున్న 2012 నిబంధనలు విఫలమైనాయి గనక వాటి స్థానంలో ఈ నూతన నిబంధనలు తేవాలన్నది ఉద్దేశం. రోజువారీ వేధింపులు దుర్భాషలతో పాటు శారీరకంగా హింసించడం కూడా ఆ దారుణ వివక్షలో భాగంగా వుంటుందని గుర్తు చేయవలసి వుంటుంది. 2016లో రోహిత్ వేముల, 2019లో పాయల్ తాడ్వి ఆత్మహత్యలు వేళ్లానుకుపోయిన ఈ దారుణ జాడ్యానికి సాక్ష్యాలుగా నిలిచాయి. కేంద్ర ప్రభుత్వం నిర్వహించే ఉన్నత విద్యాసంస్థలలో 2014–21 మధ్య 24 మంది ఎస్‌సి, ముగ్గురు ఎస్‌టి, 41 మంది ఒబిసి వర్గాల విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని కేంద్ర విద్యాశాఖామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ 2021లో పార్లమెంటులో చెప్పారు. ఐఐటిలు, ఐఐఎంలు, నిట్‌లు వివిధ వైద్య కళాశాలలు ఈ జాబితాలో వున్నాయి. రాష్ట్రాలు నడిపే విశ్వవిద్యాలయాలు, ఇంకా ఇతర ప్రభుత్వ సంస్థలకు సంబంధించిన వివరాలు అందుబాటులో లేవు. బహుశా ఆ సంఖ్య కూడా దిగ్భ్రాంతికరంగానే వుండొచ్చు. గత అయిదేళ్లలో విశ్వవిద్యాలయాల్లో వివక్షా ఘటనలు 118.4 శాతం పెరిగాయని యుజిసినే సుప్రీంకోర్టు ముందు ఇచ్చిన నివేదికలో అంగీకరించింది కనుక 2012 నాటి నిబంధనలు ఏ మేరకు గట్టిగా పని చేశాయన్నది దీన్నిబట్టే తెలుస్తుంది. సంవత్సరానికి 200 కంటే తక్కువ నుంచి దాదాపు 400కు పెరిగాయి. ఉన్నత విద్యాసంస్థల్లో పాతుకుపోయిన దురభిప్రాయాలు ముఖ్యంగా ఐఐటి, ఐఐఎం వంటి ఉన్నత స్థాయి సంస్థల్లో మరింత పెరుగుతాయని విశ్లేషకులు అనేకమంది చెప్పారు. 2020 డిసెంబర్‌లో విద్యా మంత్రిత్వశాఖ పాటు ముస్లింల వంటి ఉపేక్షిత వర్గాలకు చెందిన విద్యార్థులపై రోజువారీగా సాగే నిర్విరామ వివక్షతకు గురయ్యేవారి సంఖ్య పెరుగుతున్నది. దాంతో విద్యాసంస్థలలో స్వేచ్ఛాయుత అనుభవంగా వుండవలసింది పోయి మనుగడ దుర్భరంగా తయారవుతున్నది. ఆ పరిస్థితిని చక్కదిద్దే పాలనా చర్యల కోసమే యుజిసి నూతన నిబంధనలు అవసరమైనాయి. ప్రధాన తేడా అదే..మరీ ముఖ్యంగా షెడ్యూల్డు కులాలు, తెగలు, విద్యాపరంగా ఆర్థికంగా వెనకబడిన తరగతులకు చెందిన వారు, అంగవైకల్యం వున్నవారు వీటిలో ఏదైనా ఒక తరగతికి చెందిన వారిపై కేవలం మతం, కులం, జాతి, లింగం, జన్మస్థలం, శారీరక లోపం వంటి వాటిని బట్టి సాగే వివక్షను అంతమొందించడం యుజిసి నూతన నిబంధనల లక్ష్యంగా పేర్కొనబడింది. 2012 నాటి నిబంధనల స్థానంలో ఈ కొత్తవీ తీసుకురావడం అందుకే. యుజిసి పరిధిలోకి వచ్చే అన్ని విద్యాసంస్థలకూ ఈ కొత్త ఉత్తర్వులు వర్తిస్తాయి. ఐఐటిలు, ఐఐఎంల వంటి వాటిని వదిలేయడం అందుకోసమే. ఈ నిబంధనల ప్రకారం ప్రతి సంస్థలోనూ సమాన అవకాశాల కేంద్రాలు, సమతా కేంద్రాలు, సమతా దళాలు స్థాపించాల్సి వుంది. 2012–2026 నిబంధనల మధ్య అతి పెద్ద తేడా ఏమంటే ఈ దఫా ఓబిసిలను కూడా చేర్చడమే. ఉన్నత కులాలలో నిరసనకు ఇదే కారణమైంది. అంతేగాక 2012 నిబంధనలు సలహా పూర్వకమైనవి తప్ప వాటిని పాటించని సంస్థలపై ఎలాంటి చర్యలు సిఫార్సు చేసే అధికారం కల్పించలేదు. కాని 2026లో వచ్చిన ఈ నిబంధనల ప్రకారం అలాంటి వాటిపై తీవ్ర జరిమానాలు, అసలు నిధుల మంజూరులో యుజిసి పరిధి నుంచి తొలగించడం వంటి శిక్షా చర్యలకు అవకాశం కల్పించబడింది. 2012 నిబంధనల ప్రకారం వివక్ష నిరోధ అధికారి నియామకంతో పాటు ఆ అధికారి నిర్ణయాన్ని సంస్థ అధిపతికి నివేదించే అవకాశం కల్పించబడింది. కొత్త నిబంధనల్లో ఆ ప్రక్రియను మరింత విస్తరించడమేగాక వాటిని పరిష్కరించే పద్ధతులు కూడా రూపొందించబడ్డాయి. అయితే తప్పుడు ఫిర్యాదుల విషయంలో ఏం చేయాలనేది మాత్రం పాత దాంట్లో వున్నది కాస్త కొత్త దాంట్లో తొలగించారు. తలకిందులు వాదనలు. కొత్త నిబంధనలకు వ్యతిరేకంగా సాగుతున్న ఆందోళనలో తప్పుడు ఫిర్యాదులను అరికట్టడంతో పాటు తలకిందులు (రివర్స్) వివక్షతో సహా ఉన్నత కులాల విద్యార్థులకు వచ్చే ప్రమాదాలనే వాటిపై అనేక ఊహాత్మక అంశాలను తీసుకొచ్చారు. కుల విభజనను ప్రోత్సహించడం, దారుణమైన జరిమానాల వంటి వాటినీ పేర్కొంటున్నారు. ఏడాది క్రితం వరకూ ఈ నిబంధనల ముసాయిదాకు మార్గదర్శకం వహించిందీ పర్యవేక్షించిందీ సుప్రీంకోర్టే. నిబంధనలకు తుది రూపం ఇచ్చేందుకు యుజిసికి పచ్చ జెండా ఊపిందీ అదే. అయితే ఉన్నత కులాల విద్యార్థుల ఆందోళనలతో అది ఏకీభవించి స్టే ఇచ్చినట్టు కనిపిస్తుంది. తలకిందులు (రివర్స్) వివక్ష గురించీ, కుల విభజనల ప్రజ్వలన గురించి ఉన్నత కులాల విద్యార్థులు వెలిబుచ్చుతున్న ఆందోళనలు చాలా ఊహాజనితమైనవి. కుల వివక్ష ఇప్పటికే సమాజంలోనూ, ఉన్నత విద్యాసంస్థలలోనూ చొచ్చుకుపోయి వుంది. ఈ అమానుష పద్ధతులను అరికట్టేందుకు తీసుకునే చర్యల వల్ల విభజన మరింత తీవ్రం కావడం జరగదు. ఇది చాతుర్వర్ణ వ్యవస్థను కాపాడాలనే ఆరెస్సెస్, బిజెపి వాటి వత్తాసుదార్లు దశాబ్దాలుగా వినిపిస్తున్న వికృత తర్కం మాత్రమే. హిందూ సమాజంలో వివిధ తరగతుల మధ్య సమరసత (కచ్చితంగా చెప్పాలంటే నిరావేశం, సౌహార్ద్రత) అంతకంతకూ ఎక్కువగా ఆరెస్సెస్ చెబుతూ వస్తున్నది. వివక్షకు పాల్పడిన వారిపై ఎలాంటి శిక్షలు విధించే చర్యలు వుండరాదని ఆరెస్సెస్ గట్టిగా వాదిస్తున్నది. శిక్షల విధింపుగాక నచ్చజెప్పే పద్ధతులతోనే ఈ విషయంలో హృదయ పరివర్తన తీసుకురావాలని వారి వాదన. అసలు వ్యూహం.. ఇవన్నీ కుల వివక్షను, దొంతరలను కప్పిపుచ్చే పచ్చి తప్పుడు వాదనలు మాత్రమే. వారు ఇలాంటి మాటలు వందల ఏళ్లుగా చెబుతూనే వున్నారు కాని కుల వ్యవస్థలో కాస్త కూడా మార్పు తేలేకపోయారు. కుల వ్యవస్థ అనేది సంప్రదాయంలో లోలోతుగా పాతుకుపోయి వుంది. మతగ్రంథాలు కూడా చాతుర్వర్ణ వ్యవస్థనే బోధిస్తున్నాయి. కనుక కుల విభజనను కప్పిపుచ్చాలనుకోవడం, హృదయ పరివర్తన కోసం ప్రార్థనలు చేయడం వృథా ప్రయాసే. అది అనుక్షణం కుటుంబాలు విద్యాలయాలలో మొత్తం సమాజ జీవితంలో అనుక్షణం కొనసాగించబడుతున్నది. అయితే ఆరెస్సెస్, బిజెపిలకు ఎన్నికల కత్తికి కూడా పదును పెట్టుకోవాల్సిన అవసరం వుంది. దళితులు ఆదివాసులు విస్తారమైన ఓబిసి వర్గాల మద్దతు లేకుండా తాము ఎన్నికలలో విజయం సాధించే అవకాశం చాలా తక్కువని వారికి తెలుసు. ఏవో పైపై చర్యలతో ఈ విస్తార వర్గాలను ఆకట్టుకోవడం కోసం బిజెపి ఆర్భాటం చేస్తుంటుంది. యుజిసి నిబంధనలు ఈ కోవలోకే వస్తాయి. విశ్వవిద్యాలయాలు, కళాశాలలో కుల వివక్షకు వ్యతిరేకంగా ఒక వైఖరి తీసుకున్నట్టు కనిపించాలి. దానికోసం షరామామూలుగా ఒక పాలనా పరమైన కమిటీలు జరిమానాల పద్ధతి ప్రవేశపెట్టాలి. పాత ప్రయత్నాలు విఫలమైనాయి గనక మరింత తీవ్రమైన కొత్త పద్ధతులు తీసుకొస్తే బిజెపి కిరీటంలో మరో కలికితురాయి చేరుతుంది–అదే వారి ఆలోచన. సమరసత, కుల వివక్షపై పాలనాపరమైన పోరాటం–పరస్పర విరుద్ధమైన ఈ రెండు లక్ష్యాలను నెరవేర్చుకోవడం జరగాలంటే మొదట యుజిసి కొత్త ఉత్తర్వులను ప్రకటించాలి. తర్వాత దానికి వ్యతిరేకంగా నిరసనలు సృష్టించడం–చివరకు అస్పష్టమైన రీతిలో కోర్టు స్టే వచ్చే పరిస్థితి కల్పించడం ఒక వ్యూహంలో+ భాగమే. ఎవరో కొందరు సీనియర్ నాయకులు లేదా బృందం ముందే పథకం ప్రకారం చేశారని కాదు. ఈ ఘటనా క్రమం మాత్రం అందరినీ సంతోషపెడుతూనే హిందూ సమాజంలో కులాల అణచివేతను కప్పిపుచ్చేందుకే దారితీస్తుంది.నాటి నిబంధనల స్థానంలో ఈ కొత్తవీ తీసుకురావడం అందుకే. యుజిసి పరిధిలోకి వచ్చే అన్ని విద్యాసంస్థలకూ ఈ కొత్త ఉత్తర్వులు వర్తిస్తాయి. ఐఐటిలు, ఐఐఎంల వంటి వాటిని వదిలేయడం అందుకోసమే.






## 7 బిల్లులకు శాసనసభ ఆమోదం




**పల్లె వెలుగు** ఫిబ్రవరి 17

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏడు బిల్లులకు శాసనసభ ఆమోదం తెలిపింది. బుధవారం టీ విరామం అనంతరం ప్రభుత్వ బిల్లులు ప్రవేశపెట్టేందుకు స్పీకరు స్థానంలో ఉన్న డిప్యూటీ స్పీకరు రఘురామ కృష్ణరాజు అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా పురపాలకశాఖ మంత్రి పి నారాయణ ప్రవేశపెట్టిన ఎపి మున్సిపల్ చట్టాలు (సవరణ) బిల్లుకు, మున్సిపల్ చట్టాలు (రెండవ సవరణ) బిల్లుకు ఆమోదం లభించింది. విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రవేశపెట్టిన విద్యుత్ సుంకం (సవరణ) బిల్లుకు సభ్యులు ఆమోదం తెలిపారు. ఉప ముఖ్యమంత్రి కె పవన్‌కల్యాణ్ తరపున మంత్రి కందుల దుర్గేష్ ప్రవేశపెట్టిన ఎపి పంచాయతీ రాజ్ (సవరణ) బిల్లు, వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ ప్రవేశపెట్టిన ఎపి అలోపతిక్ ప్రైవేట్ మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్మెంట్స్ రిజిస్ట్రేషన్ అండ్ రెగ్యులేషన్ (సవరణ) బిల్లులను సభ ఆమోదించింది. అదే విధంగా దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రవేశపెట్టిన ఎపి చారిటబుల్ అండ్ హిందు రిలిజియస్ ఇన్‌స్టిట్యూషన్స్ అండ్ ఎండోమెంట్స్ (సవరణ) బిల్లు, శ్రీ వెంకటేశ్వరా వేదిక్ యూనివర్సిటీ (సవరణ) బిల్లులకు శాసనసభ ఆమోదం తెలిపింది. పట్టణాల్లో వేకెంట్ ల్యాండ్ ట్యాక్స్ (విఎల్‌టి)లో 50 శాతం రాయితీ కల్పిస్తూ చట్టసవరణ చేస్తున్నట్లు మంత్రి పి నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన చర్చలో విఎల్‌టి రాయితీతో స్తిరాస్థి రంగం పుంజుకుంటుందని రాజమహేంద్రవరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. విఎల్‌టి రాయితీ దుర్వినియోగం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని తణుకు ఎమ్మెల్యే అరుమిల్లి రాధాకృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. అక్రమ లే అవుట్లపై దృష్టి పెట్టాలని యలమంచిలి ఎమ్మెల్యే ఎస్ విజయకుమార్ కోరారు. స్థానిక సంస్థల్లో ఓటర్ల జాబితాను ప్రతి మూడు నెలలకోసారి నమోదు ప్రక్రియ చేపట్టేందుకు పంచాయతీరాజ్ సవరణ చట్టం అవకాశం కల్పిస్తుందని సంబంధిత బిల్లును ప్రవేశపెట్టిన మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ఇప్పటికే ఈ ప్రక్రియ ఆర్డినెన్స్ ద్వారా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జరిగిన చర్చలో ఎమ్మెల్యే లోకం నాగమాధవి మాట్లాడుతూ.. యువతకు ఓటు హక్కు కల్పించడం ప్రజాస్వామ్యాన్ని బలపరుస్తుందని తెలిపారు. ఎమ్మెల్యే నడికుదిటి ఈశ్వరరావు మాట్లాడుతూ.. మరణించిన వారి ఓట్లు, రెండు అంత కంటే ఎక్కువ ఓట్లను కలిగిన వారి జాబితా నుంచి తొలగించాలన్నారు.

## మహిళా కార్మికులపై వేధింపులు అరికట్టాలి

**పల్లె వెలుగు** ఫిబ్రవరి 17



మున్సిపల్ ఫెడరేషన్ శ్రామిక మహిళ రాష్ట్ర సదస్సు డిమాండ్.రాష్ట్ర కన్వీనర్‌గా విజయలక్ష్మి. మున్సిపల్ శ్రామిక మహిళలపై లైంగిక వేధింపులను కట్టడి చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని, శ్రామిక మహిళలు కార్మికోద్యమంలో భాగస్వాములై రాజీలేని పోరాటాలు నిర్వహించాలని మున్సిపల్ ఫెడరేషన్ శ్రామిక మహిళ రాష్ట్ర సదస్సు డిమాండ్ చేసింది. ఈ సదస్సులో రాష్ట్ర కన్వీనర్‌గా విజయవాడకు చెందిన జె.విజయలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మస్టర్ పాయింట్లలో మహిళా కార్మికులకు ప్రత్యేకంగా మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని, కార్మికులకు వినాశకరంగా పరిణమించిన లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ పలు తీర్మానాలకు ఏకగ్రీవంగా ఆమోదించారు. అంతకుముందు నెల్లూరులోని జెట్టి శేషారెడ్డి మినీ విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన రాష్ట్ర సదస్సులో శ్రామిక మహిళా సమన్వయ కమిటీ (సిఐటియు) రాష్ట్ర కన్వీనర్ కె.ధనలక్ష్మి మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం లభించి 78 ఏళు గడుస్తున్న నేటికీ మహిళలు తీవ్ర వివక్షకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మనువాద సంస్కృతిని దేశంలో అమలు చేసేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. మతోన్మాద, మనువాద సంస్కృతికి వ్యతిరేకంగా లౌకిక భావాల పరిరక్షణ కోసం జరుగుతున్న ఉద్యమాలలో శ్రామిక మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## జీతాల పెంపు కోసం విఆర్‌ఎల ధర్నా

**పల్లె వెలుగు** ఫిబ్రవరి 17

తమకు జీతాలు పెంచాలని, ప్రమోషన్లు ఇవ్వాలనే ప్రధాన డిమాండ్లతో విఆర్‌ఎ సంఘం ఆధ్వర్యంలో పలు జిల్లాల్లో కలెక్టరేట్ ఎదుట విఆర్‌ఎలు ధర్నాలు చేశారు. పలుచోట్ల నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపి, అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ వ్యవస్థలో 19,359 మంది ఉన్నామని, సుదీర్ఘకాలంగా తక్కువ వేతనంతో పనిచేస్తున్నామని ఆ సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు వేతనం పెంచకపోగా డిఎను రికవరీ చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. నెల్లూరు విఆర్‌ఎ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విఆర్‌సి క్రీడా మైదానం నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, అనంతరం ధర్నా నిర్వహించారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com